

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 4 ఫిబ్రవరి 2019 | విజయవాడ

సంపుటి 12 | సంచిక 96

| పేజీలు 12+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



అనుగ్రహం

శ్రీ విళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, హేమంత రుతువు, పుష్యమాసం, బహుళ పక్ష తిథి : అమావాస్య రా.1.18, నక్షత్రం. శ్రవణం తె.5.10, వర్జ్యం ఉ.7.04 నుంచి 8.50 వరకు

రాహుకాలం: ఉ.7.30 నుంచి 9.00 వరకు, దుర్ముహూర్తం: మ.12.24 నుంచి 1.12 వరకు, తిరిగి మ.2.46 నుంచి 3.34 వరకు, సూర్యోదయం : ఉ.6.35 గం; సూర్యాస్తమయం: సా.5.58

విషపు ఇంజెక్షన్‌తో జయరాం హత్య



హత్య వెనుక మేనకోడలు శిఖా చౌదరి హస్తం ఉందని అనుమానం ఇంకా పోలీసుల విచారణలోనే శిఖా ఆమె ప్రియుడు రాకేష్ కూడా విచారణలో సంచలన నిజాలు చెప్పిన రాకేష్ కుక్కలను చంపే ఇంజెక్షన్ చేశామని వెల్లడి

వివరాలు 6లో

అత్యంత ఆధునికం



నవ్యాంధ్ర హైకోర్టుపై చీఫ్ జస్టిస్ రంజన్ గొగొయ్



- అమరావతి చరిత్రలో మరో చారిత్రక ఘట్టం
- శాశ్వత హైకోర్టుకు భూమిపూజ
- 42 ఎకరాల్లో నిర్మితం కానున్న శాశ్వత హైకోర్టు భవనాల ప్రాంగణం రూ. 732 కోట్ల అంచనా వ్యయం
- ముఖ్య అతిథిగా హాజరైన చీఫ్ జస్టిస్ రంజన్ గొగొయ్
- హైకోర్టు ఉద్యోగులకు ఉచిత వసతి, రవాణా సౌకర్యం
- సాధ్యమైనంత త్వరలోనే నిర్మాణం పూర్తవుతుంది
- వెల్లడించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు
- తాత్కాలిక కోర్టును పరిశీలించిన న్యాయమూర్తులు

నవ్యాంధ్ర రాజధానిలో మరో చారిత్రాత్మక ఘట్టానికి తెర లేచింది. రాష్ట్రంలో న్యాయ పాలన నిమిత్తం ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలిక హైకోర్టును సిద్ధం చేసింది. దీంతో పాటు 42 ఎకరాల్లో రూ.732 కోట్లతో నిర్మించనున్న శాశ్వత ఐకానిక్ హైకోర్టు భవనానికి ఆదివారం శంకుస్థాపన చేసింది. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పలువురు సుప్రీం కోర్టు న్యాయమూర్తులు, హైకోర్టు శాశ్వత భవన సముదాయాలకు వేద పండితుల మంత్రోచ్ఛారణాల నడుమ భూమి పూజ చేశారు. అనంతరం శిలాఫలాకాన్ని సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ రంజన్ గొగోయ్ ఆవిష్కరించారు.



(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : శాశ్వత హైకోర్టు భవన సముదాయాలు రెండేళ్లలో నిర్మించేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. రాజధాని ప్రాంతంలో నిర్మితమవుతున్న జస్టిస్ సిటీ, అసెంబ్లీ, సెక్రటేరియట్‌తో పాటు చేపడుతున్న పలు అభివద్ధి పనులను వివరాలు తెలుపుతూ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పరిశీలించారు. సీఆర్డీయే కమిషనర్ సీహెచ్.శ్రీధర్ వీడియో ప్రదర్శన ద్వారా అమరావతిలో చేపట్టిన పనుల వివరాలను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి వివరించారు. హైకోర్టు ఉద్యోగులకు ఉచిత వసతి, రవాణా సౌకర్యం : అభివద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని, హైకోర్టు

మిగతా 6లో

బీహార్‌లో ఘోర రైలు ప్రమాదం



- ఆరుగురి మృతి
- కొనసాగుతున్న సహాయక చర్యలు
- పట్టాలు తప్పిన సీమాంచల్ ఎక్స్‌ప్రెస్
- 14 మందికి తీవ్ర గాయాలు
- బీహార్‌లోని వైశాలిలో ఘటన
- బాధితులను ఆదుకుంటాం
- రైల్వే మంత్రి పీయుష్ గోయల్

వివరాలు 6లో

సమరానికి మమత సై

సీబీఐ అధికారులను అరెస్ట్ చేయించిన పశ్చిమ బెంగాల్ సర్కార్



- కోల్‌కతా సిపి నిర్బంధం కోసం వచ్చిన సిబిఐ అధికారులు
- అడ్డుకున్న స్థానిక పోలీసులు
- అజ్ఞాత ప్రాంతానికి సిపి రాజీవ్ కుమార్
- శారదా చిట్ ఫండ్ స్కామ్ కేసులో రాజీవ్‌కు ప్రమేయంపై ఆరోపణలు
- బెంగాల్‌లో తిరుగుబాటుకు కుట్ర
- మోడీ, షాలపై సిఎం నిశిత విమర్శలు
- బిజెపి ఎదురు దాడి

కోల్‌కతా : పశ్చిమ బెంగాల్ పోలీసులు ఆదివారం సాయంత్రం కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) అధికారులను అదుపులోకి తీసుకున్నారు. శారదా చిట్ ఫండ్ కుంభకోణం కేసులో ప్రమేయం ఉందన్న ఆరోపణలపై కోల్‌కతా పోలీస్ కమిషనర్ రాజీవ్ కుమార్‌ను అదుపులోకి తీసుకునేందుకు సిబిఐ అధికారులు వచ్చారు. తమకు వారంట్ చూపించాలని వారిని పోలీసులు నిలదీశారు. అయితే, రాజీవ్ కుమార్ కోసం ఆయన నివాసంలో సిబిఐ అధికారుల చూశారు, కానీ వారికి ఆయన కనిపించలేదు. ఆయన గుర్తు తెలియని ప్రాంతానికి తరలిపోయినట్లు తెలుస్తోంది. సిబిఐ అధికారులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీనితో సిబిఐ విధి

మిగతా 6లో

న్యూజిలాండ్‌పై సీరీస్ విజయం



12లో

- 4-1తో సీరీస్ కైవసం
- 35 పరుగుల తేడాతో ఆఖరి వన్డేలో విజయం సాధించిన భారత్
- టీమిండియాపై మాజీల ప్రశంసలు

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

రాష్ట్ర వ్యాప్తంగా పండగలా

పసుపు - కుంకుమ



6లో



- చరిత్రలో ఎన్నడూలేని విధంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు
- ఆడపడుచులకు రూ.405.30 కోట్లు పసుపు- కుంకుమ కానుక
- సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందే ఎన్టీఆర్: సోమిరెడ్డి
- ప్రకాశం జిల్లాలో మహిళలకు చెక్కులు పంపిణీ చేసిన మంత్రి శిద్ధా రాఘవరావు
- ఆడ బిడ్డలకు అండగా చంద్రన్న
- మహిళా సాధికారత చంద్రన్నతోనే సాధ్యం : శిద్ధా

అంతే ఇంతే!



మీరే విద్యార్థి అయితే మన పార్టీ హెడ్‌మాస్టర్ ఎవరు సార్

బ్యాలట్ తప్పదా?



2లో

- బీజేపీ మినహా అన్ని పార్టీలు డిమాండ్
- బ్యాలట్ పేపర్ కావాల్సిందేనంటున్న విపక్షాలు
- ఈవీఎంలే ముద్దంటున్న సిఇసి
- ట్యాంపరింగ్‌కు అవకాశం లేదని చెబుతున్న ఎలక్షన్ కమిషన్

భారత్ నూతన టెక్నాలజీతో కొత్త పుంత లు తొక్కుతున్నదని, దేశంలో సాంకేతిక విప్లవం వచ్చిందంటూ ప్రచారం బల్లగుద్ది మరీ ప్రచారం కొనసాగిస్తున్నారు. అయితే టెక్నాలజీ అభివృద్ధి గురించి చెబుతున్న రాజకీయపార్టీల నేతలు ఈవీఎంల సరికి వచ్చే సరికి వద్దంటున్నారు. ఈవీఎంలు అధికారంలో ఉన్న పార్టీలు తమకు అనుకూలంగా మార్చుకునే అవకాశం ఉందని అన్నారు.



6లో

మళ్లీ నేనే ప్రధాని

- కాశ్మీరీ పండిట్లకు గట్టి మద్దతు
- కాంగ్రెస్ పాలనలో జమ్ము కాశ్మీర్ నిరాదరణకు గురైంది
- బీజేపీ పాలనలో అభివృద్ధి ఇలాగే కొనసాగుతుంది
- విభజన రాజకీయాలను పారదోలాం
- ప్రధాని నరేంద్ర మోడీ

త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధిస్తుందని, ప్రధానిగా మరోసారి తానే బాధ్యతలను చేపట్టబోతున్నానని నరేంద్ర మోడీ ధీమా వ్యక్తం చేశారు.

మళ్లీ బ్యాలట్ తప్పదా ?

- బీజేపీ మినహా అన్ని పార్టీలు డిమాండ్
- ఈవీఎంలే ముద్దంటున్న సీఈసీ

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః భారత్ నూతన టెక్నాలజీతో కొత్త పుంత లు తొక్కుతున్నదని, దేశంలో సాంకేతిక విప్లవం వచ్చిందంటూ ప్రచారం బల్లగుద్ది మరీ ప్రచారం కొనసాగిస్తున్నారు. అయితే టెక్నాలజీ అభివృద్ధి గురించి చెబుతున్న రాజకీయపార్టీల నేతలు ఈవీఎంల సరికి వచ్చే సరికి వద్దంటున్నారు. ఈవీఎంలు అధికారంలో ఉన్న పార్టీలు తమకు అనుకూలంగా మార్చుకునే అవకాశం ఉందని, దీంతో ప్రజల తీర్పుకు వ్యతిరేకంగా ఫలితాలు వస్తున్నాయన్న ప్రచారం తీవ్రంగా కొనసాగుతున్నది. తెలంగాణ ఎన్నికల ఫలితాలు ప్రజల తీర్పునకు భిన్నంగా వచ్చాయని ప్రధాన పార్టీలు ఆరోపిస్తున్నాయి. దీంతో పురాతన - సంప్రదాయ బ్యాలెట్ పద్ధతినే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ విషయంలో అధికార బీజేపీ మినహా - మిగతా అన్ని జాతీయ - ప్రాంతీయ పార్టీలది ఒకటే మాట. చివరికి బీజేపీలో కూడా కొందరు నేతలు బ్యాలెట్ విధానమే బెస్ట్ అనడంతో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లపై మరోసారి నీలిమేఘాలు కమ్ముకున్నాయి.

సుదీర్ఘ సంప్రదింపులు - చర్చలు - వాదోపవాదాల అనంతరం భారతీయ ఎన్నికల ప్రక్రియలోకి ఈవీఎంలను తీసుకురాగలిగింది ఎన్నికల కమిషన్. తద్వారా ఖర్చు - సమయాన్ని ఆదా చేయగలిగింది. తక్కువ రోజుల్లోనే ఎన్నికల ప్రక్రియను పూర్తిచేయగలిగింది. ఒకవేళ రాజకీయ పార్టీలన్నీ మరోసారి ఏకమై బ్యాలెట్ విధానానికే మొగ్గుచూపితే కేంద్ర ఎన్నికల సంఘం చేసేదేం ఉండదిక. మరీ ముఖ్యంగా ఈసారి ఎన్నికల్లో ఈవీఎంలను టాంపరింగ్ చేశారంటూ విమర్శలు ఎక్కువ రావడంతో మరోసారి బ్యాలెట్ అనే అంశంపై చర్చ దేశ వ్యాప్తంగా కొనసాగుతున్నది.

బ్యాలెట్ విధానమే మరోసారి అమల్లోకి వస్తే పెరిగిన టెక్నాలజీ కారణంగా ఎన్నికల ప్రక్రియ మరింత రంజుగా మారడం ఖాయం. బ్యాలెట్‌తో ఎన్నికలకు వెళ్లాలని పార్టీలు డిమాండ్ చేస్తున్నా..అదేం జరగదని ఈవీఎంలతోనే ఎన్నికలు నిర్వహిస్తామంటూ కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన విషయం విధితమే!. అయితే దేశంలోని జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు బ్యాలెట్‌తోనే ఎన్నికలు నిర్వహించాల్సిందిగా పట్టుబడితే కేంద్ర ఎన్నికల సంఘం చేసేదేమీలేక బ్యాలెట్‌తోనే ఎన్నికలు నిర్వహించాల్సి వస్తుంది.

హైదరాబాద్‌కు మరో మణిహారం.!

- రీజినల్ రింగు రోడ్డు
- రూ.11 వేల కోట్ల అంచనా వ్యయం
- రింగు రోడ్డు పరిధిలో వేగంగా అభివృద్ధి
- రియల్ రంగానికి ఊపు
- భూముల ధరలకు రెక్కలు
- ఆరు జిల్లాల గుండా 334 కిలో మీటర్లు
- భూముల సేకరణకు సిద్ధం
- త్వరలోనే టెండర్లు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరానికి రెండో వడ్డానంగా రీజినల్ రింగు రోడ్డు మారనుంది. ఇప్పటికే నగరానికి మొదటి వడ్డానంగా రింగురోడ్డు ఉన్న విషయం విధితమే!. అయితే నగర రహదారులపై ట్రాఫిక్ ఇబ్బందులు తట్టుకోవడంతో పాటు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ చుట్టూర ఉన్న ఆరు జిల్లాలు శరవేగంగా అభివృద్ధికి రీజినల్ రింగురోడ్డు దోహదపడనుంది. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ ఆరు జిల్లాలైన రంగారెడ్డి, మెడ్చెల్, సంగారెడ్డి, భువనగిరి, నల్గొండ, వికారాబాద్ జిల్లాల పరిధిగుండా వెళ్లే ఈ రీజినల్ రింగురోడ్డు వల్ల రియల్‌ఎస్టేట్ రంగంతో పాటు పారిశ్రామిక రంగం ఘననీయంగా అభివృద్ధి చెందనుంది. హైదరాబాద్ నగరానికి సగటున 50-60 కిలోమీటర్ల దూరం నుంచి 334 కి.మీ పొడవు మేర నిర్మించనున్న రీజినల్ రింగ్‌రోడ్డు ఆరు జిల్లాల గుండా వెళ్లనుంది. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లా పరిధిలో సుమారు 150 కి.మీ మేర కొత్తగా ఈ హైవే నిర్మాణం కానుంది. సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి చౌరస్తా నుంచి నల్గొండ జిల్లా చౌటుప్పల్ వరకు వెళ్లే ఈ అలైన్‌మెంట్‌లో (180 కి.మీ) 30 కి.మీలు మినహా మిగతా అంతారంగారెడ్డి భూ భాగంలో నిర్మించాలని రోడ్లు, భవనాల శాఖ నిర్ణయించింది. ఇప్పటికే ఆర్ఆర్ఆర్‌లో భాగంగా ఆరులైన్ల రహదారికి కేంద్ర రహదారుల మంత్రిత్వ శాఖ సూత్రప్రాయంగా అంగీకారం కూడా తెలిపింది.

కిలోమీటరుకు రూ.33 కోట్లు...

కేంద్ర ప్రభుత్వం నిధులతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.11వేల కోట్లు. దీంట్లో రూ.3,032 కోట్లు భూసేకరణకు అవసరమవుతుందని అంచనా వేసింది. ఈ మేరకు రోడ్డు వేయడానికి సుమారు 4,922 హెక్టార్లను సేకరించాలని ఆర్‌అండ్‌బీ ప్రాథమికంగా గుర్తించింది.

స్థిరాస్తి వ్యాపారానికి రెక్కలు : అవుటర్ రింగ్ రోడ్డుతో రంగారెడ్డి జిల్లా ముఖచిత్రమే మారిపోయింది.రంగారెడ్డి జిల్లా నుంచే అధికశాతం వెళ్తున్న ఈ రిండురోడ్డు వల్ల జిల్లాలో మూడు వైపుల శరవేగంగా అభివృద్ధి చెందింది. ఈ రహదారి రాకతో సంపన్నులు శివారుబాట పట్టారు. ట్రాఫిక్ నుంచి ఊరట లభించడంతో అవుటర్ చేరువలో నివాసించేందుకు ఆసక్తి చూపుతున్నారు. అదేసమయంలో బహుళ జాతి సంస్థల తాకిడితో పట్టణీకరణ జరిగింది. దీంతో ప్రస్తుతం ఔటర్‌రింగ్‌రోడ్డు నిత్యం వాహనాల రద్దీతో కిక్కిరిసిపోతోంది. దీనికితోడు అంతరాష్ట్ర వాహనాలు, సరుకు రవాణ లారీలు నగరంలోకి రాకుండా ఈ రోడ్డుగుండానే రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ క్రమంలోనే భవిష్యత్తు అవసరాల దృష్ట్యా రీజినల్ రింగురోడ్డును ప్రభుత్వం ప్రతిపాదించింది. మొదట కందుకూరు మీదుగానే ఈ రహదారిని నిర్మించాలని భావించినా.. ఫార్మాసిటీ వెలుపలి నుంచి వేయాలని పర్యావరణ మంత్రిత్వ శాఖ సూచించడంతో అలైన్‌మెంట్‌ను మార్చి రీఅలైన్‌మెంట్ చేసింది.




ప్రతిపాదిత ఫార్మాసిటీకి దూరంగా కొత్త ప్రతిపాదనలు తయారు చేసింది. ఇదిలావుండగా, రీజినల్ రింగ్‌రోడ్డు అలైన్‌మెంట్‌పై ఇప్పటివరకు స్పష్టత లేకున్నా రియల్టర్లు మాత్రం రోజుకో ప్రచారం సాగిస్తూ స్థిరాస్తి వ్యాపారం పుంజుకునేందుకు వాడుకుంటున్నారు. మరోవైపు ఈ మార్గం వేసేందుకు వేలాది ఎకరాలను సేకరిస్తారనే ప్రచారం రైతాంగంలో గుబులు రేకెత్తిస్తోంది. బహిరంగ మార్కెట్‌లో భూముల ధరలు రూ.లక్షలు పలుకుతుండగా.. కారుచౌకగా ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

మోడీ పర్యటనను అడ్డుకుంటాం



ప్రకాశం, మేజర్‌న్యూస్: ఏపీలో మోదీ పర్యటనను అడ్డుకుని తీరుతామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ స్పష్టం చేశారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ విభజన చట్టం అమలులో మోదీ సర్కారు విఫలమైందని విమర్శించారు. అవినీతి డబ్బుతో ఎన్నికల్లో గెలవాలని టీడీపీ ప్రయత్నింస్తోందని మండిపడ్డారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావుది రాజకీయ వ్యభిచారమని దుయ్యబట్టారు. ఈవీఎంలపై అనుమానాలకు తెలంగాణ ఎన్నికలే కారణమని రామకృష్ణ అన్నారు.

ఫెడరల్ ఫ్రంట్‌తోనే సామాజిక న్యాయం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: దేశంలో సామాజిక న్యాయం జరగాలంటే కేంద్రంలో ఫెడరల్ ఫ్రంట్ ఆధ్వర్యంలోని ప్రభుత్వం ఉండాలని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ రాములు అన్నారు. నగరంలోని సెంట్రల్ కోర్ట్ హోటల్‌లో ఫెడరల్ ఫ్రంట్ ఆవశ్యకతపై జరిగిన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఎస్సీ జేఏసీ, బీసీ జనసభ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సుకు బీసీ కమిషన్ చైర్మన్ రాములు, ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, పిడమర్తి రవి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటులోనే ఫెడరల్ స్ఫూర్తి ఉందన్నారు. దేశంలో ఫెడరల్ ఫ్రంట్ ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. పరిపాలనలో మార్పులు రావాలంటే కేంద్రంలో ఫెడరల్ ఫ్రంట్ రావాలన్నారు. అధికార వికేంద్రీకరణతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కేంద్రంలో కచ్చితంగా ఫెడరల్ ఫ్రంట్ అధికారంలోకి రావాలని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి అభిప్రాయపడ్డారు. రాష్ట్రాల హక్కుల కోసం ఫెడరల్ ఫ్రంట్‌ను వేదికవుతుందని చెప్పారు. ఫెడరల్ ఫ్రంట్ గురించి దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ బీసీ, ఎస్సీ సామాజికవర్గ నేతలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణలో 'సహకారం' వాయిదా ?

- లోక్‌సభ ఎన్నికలపైనే టీఆర్ఎస్ ప్రధానదృష్టి
- గత ఏడాది ఫిబ్రవరిలోనే ముగిసిన పదవీ కాలం
- ఇప్పటికే రెండు సార్లు పదవీకాలాన్ని పొడిగించిన ప్రభుత్వం
- మరోసారి వాయిదా పడటం ఖాయమంటున్న నేతలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః తెలంగాణలో సహకార సంఘాల ఎన్నికలు వాయిదా పడటం దాదాపుగా ఖాయమైంది. పంచాయతీ ఎన్నికలు ముగిసిన వెంటనే ఈ ఎన్నికలు జరుగుతాయని తొలుత భావించారు. కాగా - లోక్ సభ ఎన్నికలు ముంచుకొస్తున్న ప్రస్తుత తరుణంలో సహకార సంఘాలకు ఎన్నికలు జరపడం కష్టమని భావిస్తున్న ప్రభుత్వం వాటిని వాయిదే వేసేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. తెలంగాణలో సహకార సంఘాల పాలక వర్గాల పదవీకాలం గతేడాది ఫిబ్రవరిలోనే ముగిసింది. అయితే - ప్రభుత్వం వెంటనే తిరిగి ఎన్నికలు నిర్వహించలేదు. దీంతో పాత పాలక వర్గాల పదవీ కాలాన్ని రెండు సార్లు ఆర్నెళ్ల చొప్పున పొడిగించింది. ఇలా పొడిగించిన పదవీ కాలం ఈ నెలతో ముగియనుంది. ప్రభుత్వం కూడా ఇప్పటికిప్పుడు వాటికి ఎన్నికలు జరిపేందుకు సిద్ధంగా లేనట్లు తెలుస్తోంది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు ముందస్తుగా జరిగిన సంగతి తెలిసిందే. ఆపై ఇటీవలే పంచాయతీ ఎన్నికలు కూడా ముగిశాయి. ఇక లోక్ సభ ఎన్నికలు తరుముకొస్తున్నాయి. వాటికి మరో మూడు నెలలు కూడా గడువు లేదు. ఈ పరిస్థితుల్లో సహకార ఎన్నికలతో బిజీ అవ్వడం అంత మంచిది కాదని.. ముఖ్యంగా పార్లమెంటు ఎన్నికలపైనే దృష్టిపెట్టాలని అధికార టీఆర్ఎస్ నేతలు భావిస్తున్నట్లు సమాచారం. ఇదే విషయాన్ని పార్టీ అగ్ర నాయకత్వానికి నివేదించినట్లు తెలిసింది. దీంతో పార్లమెంటు ఎన్నికల తర్వాతే సహకార ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు మరో ఆరు నెలలపాటు పాత పాలక వర్గాలనే పర్సన్ ఇన్ ఛార్జి కమిటీలుగా నియమిస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. అదే సమయంలో సహకార సంఘాల ఎన్నికలనిర్వహణ-విధివిధానాలపై మార్గదర్శకాలు కూడా విడుదల చేసింది. రాష్ట్రంలోని మొత్తం 905 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించింది. మరోవైపు - ప్రభుత్వం ఎప్పుడు ఆదేశించినా ఎన్నికలు జరిపేందుకు తాము సిద్ధమని అధికారులు చెబుతున్నారు.

షర్మిల కేసులో దర్యాప్తు ముమ్మరం



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోదరి షర్మిలపై సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర, అభ్యంతకరమైన పోస్టుల కేసులో హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. యూట్యూబ్‌తో పాటు పలు వెబ్‌సైట్లలో అప్‌లోడ్ చేసి దాదాపు 60 పోస్టులపై తీవ్ర అసభ్యకర కామెంట్లు చేసిన ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం వేముల గ్రామానికి చెందిన పెద్దిశెట్టి వెంకటేశ్వరరావును గుంటూరులో అరెస్టు చేశారు. నిందితుడిపై ఐపీసీ సెక్షన్ 509, 67(ఎ) ఐటీ యాక్టుతో సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. మరికాసెట్లో నిందితుడిని మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచనున్నారు. అసలు సూత్రదారుల పాత్రపై విచారించేందుకు నిందితుడిని కస్టడీ కోరే అవకాశాలు ఉన్నాయి. నిందితుడు గుంటూరులోని ఆర్‌వీఆర్ కాలేజీలో ఎంసీఏ చదువుతున్నాడు. సొంతూరైన వేములలో తమ కుటుంబానికి రెండెకరాల భూమిని ఏపీ ప్రభుత్వం ఇచ్చిందని పోలీసుల విచారణలో వెల్లడించినట్లు సమాచారం.

మంచిర్యాలలో.. వెంకటేశ్వరరావు మాదిరిగానే షర్మిలపై సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర కామెంట్లు చేసిన మరొకరిని మంచిర్యాలలో సీసీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని ఆదివారంనాడు హైదరాబాద్‌కు తీసుకొచ్చారు. అలాగే షర్మిలపై అసభ్యకర కామెంట్లు చేసిన మరో ఐదుగురి కోసం కూడా పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

ఇక చట్టాలు తెలుగులో

- తెలుగులో చట్టాల రూపకల్పనకు చర్యలు
- ఎమ్మెల్యేలకు తెలుగులోనే శాసనసభ ప్రవర్తనా నియమావళి అందజేత
- సీఎం ఆదేశంతో కదలిక

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః ప్రజలు మాట్లాడే బాషలో పాలన కొనసాగాలె. మాతృభాషలో ప్రభుత్వ పాలన కొనసాగించాలె. అధికారులు తెలుగులోనే మాట్లాడాలంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ అదేశించిన విషయం విధితమే!. అయితే ప్రభుత్వ చట్టాలు, ప్రభుత్వ ఉత్తర్వులు ఇంకా ఇంగ్లీషులో వస్తుండడంపై ఇటీవల సీఎం అధికారులతీరుపట్ల ఒకింత అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. తెలుగులో పాలన కొనసాగించాలని, తెలుగులోనే ఉత్తర ప్రత్యుత్తరాలతో పాటు ప్రభుత్వ ఉత్తర్వులు సైతం ఉండాలని చెబినా ఎందుకు అలా జరగటడం లేదని సీఎం అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ప్రభుత్వ పాలనతో పాటు కొత్తగా చేసే చట్టాలు కేవలం ఇంగ్లీషులోనే ఉంటాయా ? ఏం తెలుగులో ఉండకూడదా ? ఇదే ఆలోచన తెలంగాణ ప్రభుత్వానికివచ్చింది. చట్టాలు తెలుగులో ఉంటే ప్రజలకు చక్కగా అర్థమౌతుందని.. అందుకు తెలుగులో చట్టాలు మార్చాలనే ఆలోచన సీఎం కేసీఆర్‌కు వచ్చింది. ఈ ఆలోచన మాత్రం ప్రపంచ తెలుగు మహాసభల్లోనే వచ్చింది. అయితే ఇటీవల కొత్తగా కొలువుదీరిన అసెంబ్లీ సమావేశాల్లో అసెంబ్లీ నియమ నిబంధనలు, ప్రవర్తన తదితర అంశాలన్నింటిని ఎమ్మెల్యేలకు తెలుగులోనే అందించారు. అంతకు ముందు సీఎం తెలుగులో ముద్రించి ప్రతి ఒక్క ఎమ్మెల్యేకు అందజేయాలని ఆదేశించడంతో అసెంబ్లీ సచివాలయ సిబ్బంది తెలుగులో ముద్రించి ఓ బ్యాగ్‌లో ఎమ్మెల్యేలకు అందజేసిన విషయం విధితమే!. తెలుగులో చట్టాలను మార్చాలని..ఈ బాధ్యతలను దేశపతి శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఆయాచితం శ్రీధర్‌కు అప్పగించారు. ప్రభుత్వ పరిపాలనా నిబంధనావళి, సచివాలయ నిబంధనలను తెలుగులోకి అనువదించింది. వీటిని సీఎం కేసీఆర్‌కు పంపించారు. వీటికి ఆమోదం తెలుపగానే ప్రజలకు అందుబాటులోకి తెస్తారు. ఆయా శాఖల వెబ్ సైట్లలోనూ పొందుపరిచేందుకు ఏర్పాట్లు చేశారు. టి.సర్కార్ తీసుకొచ్చిన కొత్త పంచాయతీ రాజ్ చట్టాన్ని కూడా తెలుగులోకి అనువదించేందుకు ప్రక్రియ కూడా స్టార్ట్ చేసినట్లు సమాచారం. చట్టాలన్నింటినీ తెలుగులోకి అనువాదం చేసే ప్రక్రియ నిరంతరం కొనసాగుతూనే ఉంటుందని తెలుస్తోంది.



దేశంలో తొలిసారిగా

ప్రజా రవాణాలో ఎలక్ట్రిక్ బస్సులు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: దేశంలో తొలిసారిగా ప్రజా రవాణాలో ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెట్టిన ఘనత హైదరాబాద్ మహా నగరానికి దక్కనుంది. ఈ నెల 5 నుంచి ఇవి రోడ్డెక్కనున్నాయి. ఇందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మొదటి విడతలో నగరానికి చేరిన 40 బస్సుల్లో మియాపూర్-2 డిపోకు 20, కంటోన్మెంట్ డిపోకు 20 బస్సులు కేటాయించారు. ఇప్పటికే నగర దారులపై ప్రయోగాత్మకంగా నడిపి పరిశీలించారు. మియాపూర్, కంటోన్మెంట్ డిపోల్లో హైటెన్షన్ విద్యుత్తు లైన్లు ఏర్పాటు చేసి 12 చొప్పున ఛార్జింగ్ పాయింట్లను ఏర్పాటు చేశారు. ఈ నెల 5న తొలుత మియాపూర్-2 డిపోలో ప్రారంభించి వివిధ ప్రాంతాల నుంచి విమానాశ్రయానికి పరుగులు పెట్టిస్తారు. తర్వాత కంటోన్మెంట్ డిపో నుంచి ప్రారంభిస్తారు. అన్ని అందుబాటులోకి వస్తే ప్రతి 20 నుంచి 30 నిమిషాలకు విమానాశ్రయానికి వేర్వేరు ప్రాంతాల నుంచి బస్సులు అందుబాటులో ఉంటాయని అధికారులు చెబుతున్నారు. కాలుష్యం తగ్గుతుంది. వైఫై, రేడియో, ఆటోమేటిక్ ఎమర్జెన్సీ బ్రేకింగ్, ఎల్ఈడీ దీపాలు, ఏసీ సౌకర్యాలుంటాయి. డ్రైవర్ సహా 40 మంది ప్రయాణించొచ్చు. దాదాపు 4-5 గంటలు రీఛార్జి చేయాలి. లిథియం ఐయాన్ బ్యాటరీని బస్సులో అమర్చడంతో ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే 300 కిలోమీటర్లు నడుస్తుంది. షార్ట్ సర్క్యూట్, ఉష్ణోగ్రతలు పెరిగినప్పుడు అగ్ని ప్రమాదం జరగకుండా ప్రత్యేక రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఆర్టీసీకి రూ.2.5 కోట్ల వ్యయం అవుతున్న ఈ బస్సులకు ఒక్కోదానికి ఫేమ్(ఫాస్టర్ అడాప్షన్ అండ్ మ్యాన్యుఫ్యాక్చర్ ఆఫ్ హైబ్రిడ్ అండ్ ఎలక్ట్రిక్ వెహికల్స్) పథకం కింద కేంద్రం రూ.కోటి సబ్సిడీ భరిస్తోంది. ఈ బస్సుల రాకతో గ్రేటర్ హైదరాబాద్ జోన్‌కు ఏడాదికి రూ.40 కోట్ల వరకు ఆదా అవుతుంది. మొత్తం 100 బస్సులు నగరానికి కేంద్రం కేటాయించింది. వీటిని బీవైడీ, ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ ఉత్పత్తి చేస్తోంది. ప్రస్తుతం శంషాబాద్ విమానాశ్రయానికి మెట్రో లగ్జరీ బస్సులు నడుపుతున్నారు. వీటిని నగరంలోని వేర్వేరు మార్గాలకు మళ్లించి కొత్తగా ఎలక్ట్రిక్ బస్సులు నడపనున్నారు.

ఆర్నెల్ల తరువాత కొలువుతీరిన కొత్త పంచాయతీ పాలకవర్గాలు

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః స్థానిక సమరం ముగిసింది. గ్రామ పంచాయతీలకు ఆర్నెళ్ల తరువాత కొత్త పాలకవర్గాలు కొలువుదీరాయి. ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు, వార్డు సభ్యులు పదవీ బాధ్యతలు చేపట్టి పాలన కొనసాగించనున్నారు. శనివారం ప్రభుత్వం కూడా అపాయింటెడ్ డేను ప్రకటించి, నూతనంగా ఎన్నికైన పంచాయతీ పాలకవర్గాల సభ్యుల చేత ప్రమాణస్వీకారం చేయించింది. గతేడాది ఆగస్టులో పంచాయతీలకు నియమించబడిన ప్రత్యేక అధికారులు కొత్త సర్పంచులకు బాధ్యతలు అప్పగించనున్నారు. స్పెషలాఫీసర్లు లేని జీపీల్లో కార్యదర్శులు బాధ్యతలు అప్పగిస్తారని సంబంధిత అధికారులు తెలిపారు. అయితే కొత్త పాలకవర్గం కొలువుదీరన రోజే పంచాయతీ తొలి సమావేశం నిర్వహించారు.

గ్రామ పంచాయతీలకు గత నెలలో మూడు విడతలుగా ఎన్నికలు జరిగాయి. పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు, వార్డు సభ్యులు ఉత్సాహంతో ఉన్నారు. వీరికి పంచాయతీ బాధ్యతలు అప్పగించేందుకు ప్రభుత్వం శనివారం అపాయింటెడ్ డేగా నిర్ణయించడంతో , పంచాయతీల్లో కొత్త పాలకవర్గాలు కొలువుదీరాయి.నేటి నుంచి సర్పంచ్, వార్డుసభ్యుల పదవీ కాలం ఐదేళ్ల పాటు కొనసాగనుంది. కాగా, కాల పరిమితి ముగియని, ఎన్నికలు జరగని పంచాయతీలకు విడిగా ప్రభుత్వం అపాయింటెడ్ డేను ప్రకటిస్తుందని పంచాయతీరాజ్ శాఖ నుంచి వెలువడిన నోటిఫికేషన్‌లో స్పష్టంగా పేర్కొన్నారు. కాగా, ఆరు నెలలుగా పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగడంతో అభివృద్ధి కుంటుపడింది. ప్రస్తుతం పంచాయతీ పాలక వర్గాలు కొలువుదీరనున్నందున ఇక నుంచి అభివృద్ధి పథంలో నడిచే అవకాశం ఉంది. గత సర్పంచుల పదవీ కాలం ముగిసిన తర్వాత 2018 ఆగస్టు 2న పంచాయతీ బాధ్యతలను ప్రభుత్వం ప్రత్యేక అధికారులకు అప్పగించారు. స్పెషలాఫీసర్లతో ప్రారంభమైన కొత్త పంచాయతీలు ఇప్పుడు పాలక వర్గాలతో కళకళలాడనున్నాయి. అయితే పాత జీపీల పరిధిలోని తండాలు, గూడేలను గుర్తించి ప్రభుత్వం పంచాయతీలుగా ఏర్పాటు చేసింది. దీంతో కొత్తగా ఏర్పాటైన పంచాయతీల్లోను పాలకవర్గాలు విధులు నిర్వహించనున్నాయి.


ఈబీసీ రిజర్వేషన్లను వెంటనే ఉపసంహరించుకోవాలి

- జనాభాలో 10 శాతం లేని అగ్రకులాలకు పది శాతం రిజర్వేషన్లా ?
- దేశ జనాభాలో 56 శాతం గల బీసీలకు 27శాతం రిజర్వేషన్లా
- ఇదెక్కడి సామాజిక న్యాయం..ఇదేమి ప్రజాస్వామ్యం
- బీసీల జనాభా ప్రకారం అన్ని రంగాలలో రిజర్వేషన్లు కల్పించాలి
- ఎస్వీకేలో జరిగిన తెలంగాణ బహుజన సేన రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః అగ్రకుల పేదలకు విద్యా, ఉద్యోగ రంగాలలో పదిశాతం రిజర్వేషన్లను పెట్టడాన్ని పలువురు వక్తలు తీవ్రంగా తప్పుబట్టారు. దేశ జనాభాలో 56శాతం గల బీసీలకు 27శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్న కేంద్రప్రభుత్వం జనాభాలో పట్టుమని పదిశాతం లేని అగ్రకులాల పేదలకు 10 శాతం రిజర్వేషన్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం రిజర్వేషన్ల సిద్ధాంతానికి వ్యతిరేకం అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ బహుజన సేన ఆధ్వర్యంలో అగ్రకుల పేదలకు 10శాతం రిజర్వేషన్లు అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జూపూడి ప్రభాకర్, ప్రొఫెసర్ సింహాద్రి, పిజీఆర్ నారగోని, చంద్రన్న, ప్రొఫెసర్ మల్లేష్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ అనుకున్న వెంటనే ఒక రోజు లోక్ సభలో, మరుసటి రోజు రాజ్యసభలో బిల్లు పాస్ చేశారు. ఇంత తొందరగా చక, చకా పాసైన బిల్లు మరికటి భారతదేశ చరిత్రలో లేకపోవచ్చు. రిజర్వేషన్లు పెట్టడానికి ప్రాతిపదిక సామాజిక వెనుకబాటుతనమే తప్ప ఆర్థిక ప్రతిపాదిక కాదు. రిజర్వేషన్లు పేదరిక నిర్మూలనం పథకం కాదు. అగ్రకులాలకు రిజర్వేషన్లు పెట్టడం అనేది రాజ్యాంగ మౌలిక విలువలకు సూత్రాలకు విరుద్ధమైన అంశం. సామాజిక వివక్షతకు చిన్నచూపుకు గురవుతున్న కులాలకు అధికారం ద్వారా సామాజిక హోదా పెంచాలనే లక్ష్యంతో పెట్టిన రిజర్వేషన్లు నేడు రాజకీయ నాయకుల చేతిలో గురితప్పింది. పవిత్ర ఆశయం దారి తప్పింది. రాజకీయ నాయకులకు ఓట్ల వర్షం కోసం వాడుకునే సాధనంగా దిగజారింది. పైగా ఇది సిద్ధాంత భూమికతో పోరాడే బిజెపి పార్టీ తన మౌలిక విలువలకు తిలోదకాలు ఇచ్చి ఇచ్చి కాదేదీ ఓట్ల కనర్హం అంటూ రాజకీయ చతురత ప్రదర్శిస్తుంది. ఈ సున్నితమైన రిజర్వేషన్ల అంశాన్ని బిజెపి రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటుంది అనేది నిర్వివాదమైన అంశం. ఎందుకంటే అసలు ఉద్యోగాల రికట్ మెంట్ లేదు. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ రంగాలలో 14 లక్షల ఉద్యోగాల ఖాళీలు ఉన్నవి. ఈ ఉద్యోగాలు భర్తీ చేయకుండా 10 శాతం రిజర్వేషన్లు కల్పించడం లో ఉన్న హేతుబద్ధత ఏమిటి? ఇది పచ్చి మోసం. ఇంకోవైపు కోణం నుంచి చూస్తే ఇది రిజర్వేషన్లు మౌలిక సిద్ధాంతం విరుద్ధమైన అంశం అగ్రకులాలకు రిజర్వేషన్లు పెట్టడం వలన రిజర్వేషన్ల మౌలిక లక్ష్యాన్ని దెబ్బ తీయడమే కాక రిజర్వేషన్ల పరిధి విస్తరిస్తుంది. దీనివల్ల బలహీనవర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతుంది. రిజర్వేషన్ల సిద్ధాంతానికి ఒక ప్రతిపాదిక అంటూ లేకుండా పోయింది. సమాజంలో అసంతృప్తి గురవుతున్న వర్గాలకు ఏదో ఒక ఎర వేయడం ప్రభుత్వానికి ఉండవలసిన లక్షణం కాదు. సిద్ధాంతాల, వాస్తవాల ప్రతిపాదిక కార్యక్రమాలు ఉండాలని కృష్ణయ్య తెలిపారు. జూపూడి ప్రభాకర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు పెట్టడానికి సిద్ధాంతపరమైన పునాది ఉంది. కుల వ్యవస్థతో ముడిపడి ఉన్న మన భారతీయ సమాజం లో మొదట కులాన్ని నిర్మూలించడానికి ఎలాంటి నిర్మాణాత్మకమైన ప్రయత్నాలు జరగలేదు. కనీసం కులాల మధ్య ఉన్న అంతరాలు నిర్మూలించడానికి చర్యలు తీసుకోలేదు. మొదట కులం నిర్మూలించి ఆ తర్వాత కుల వ్యవస్థతో వచ్చిన అసమానతలను రూపు మాపి అందరికీ ప్రతిభ, అభివృద్ధితో కూడిన సమాన అవకాశాలు కల్పించి అవసరమైన ఆర్థిక సామాజిక మార్పును తీసుకు రావడంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 71 సంవత్సరాల కాలంలో ఘోరంగా విఫలమయ్యాయని అన్నారు. ప్రొఫెసర్ సింహాద్రి మాట్లాడుతూ గత 71 సంవత్సరాలుగా 15 శాతం జనాభా ఉన్న అగ్రకులాలవారు 80 శాతం ఉన్నత పదవులు పొందారు దేశంలో ఇంతవరకు అయిన ప్రధానమంత్రులు ఒక నరేంద్రమోడీ మినహా, మిగతా 28 మంది ప్రధానమంత్రులు, రాష్ట్రపతులు, ముఖ్యమంత్రులు, గవర్నర్లు, చైర్మన్ లు అన్ని పదవులు అగ్రకులాల వారే పొందారు. ఆస్తులు, సంపద కూడా అగ్రకులాల ఆధీనంలో ఉన్నాయి. అధికారం చట్రంలో 80% ఉన్నత పదవులు అగ్రకులాల వారే పొందారు. 15 శాతం జనాబా ఉండి 80 శాతం పదవులు పొందుతున్న అగ్ర కులాల వారికి ఇంకా రిజర్వేషన్లు ఇవ్వడం ఏమిటి. ఇది చరిత్రను వక్రీకరించడమే అవుతుందని అన్నారు. కేంద్రప్రభుత్వం ఈబీసీ రిజర్వేషన్లను వెంటనే ఉపసంహరించుకోవాలని సమావేశంలోని వక్తలందరూ ముక్త ఖంఠంతో డిమాండ్ చేశారు.



నేడు శ్రీకాకుళం పలాసకు అమిత్‌షా



అమరావతి,సూర్యబ్యూరో: లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా సోమవారం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించనున్నారు. ఢిల్లీ నుంచి బయలుదేరి ఉదయం 10.30 గంటలకు విశాఖపట్నం ఎయిర్‌పోర్టుకు చేరుకోనున్నారు. అనంతరం అక్కడి నుంచి విజయనగరంలో జరిగే శక్తి కేంద్ర ప్రముక్ కార్యక్రమంలోఅమిత్ షా పాల్గొననున్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు శ్రీకాకుళం జిల్లా పలాస చేరుకుని అక్కడ జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఏపీ బీజేపీ నేతలు నిర్వహించనున్న బస్సు యాత్రను అమిత్‌షా ప్రారంభించనున్నారు. షా పర్యటన నేపథ్యంలో ఏపీ బీజేపీ శాఖ ఏర్పాట్లును ముమ్మరం చేసింది.

'బాబు వల్లే వారు చనిపోయారు'



పశ్చిమ గోదావరి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వార్థం వల్ల శనివారం జిల్లాలో ముగ్గురు వృద్ధులు మృతి చెందారని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ కన్వీనర్ కొట్టు సత్యనారాయణ వ్యాఖ్యానించారు. దానికి పూర్తి బాధ్యత చంద్రబాబుదేనన్నారు. ఆదివారం పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం వైసీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ తాడేపల్లిగూడెం 3వ వార్డులో మృతి చెందిన గొర్రె కొండయ్య అనే వృద్ధుడికి సకాలంలో వైద్యం అందించి ఉంటే బ్రతికి ఉండేవాడని, కళ్ళు తిరిగి పడిపోతే కనీసం అక్కడ ఉన్న తెలుగు తమ్ముళ్లు పట్టించుకోలేదని మండిపడ్డారు. మృతుని కుటుంబ సభ్యులు వచ్చి ఆసుపత్రికి తీసుకెళ్లారని తెలిపారు. చంద్రబాబు డ్వాక్రా మహిళలతో పసుపు, కుంకుమ పేరు మీద పది వేలు ఇస్తామంటూ దారుణంగా మోసం చేస్తున్నాడని అన్నారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే నగదు రూపంలోనో, వెంటనే చెక్కు క్లియర్ అయ్యేలాగానో డబ్బు ఇవ్వవొచ్చుగా అని ప్రశ్నించారు. ఫిబ్రవరి మూడవ వారంలో ఎన్నికల కోడ్ వస్తుందని ముందే ఊహించి ఓట్ల కోసం, ప్రజల్ని మోసం చేసి గెలవాలని ఏప్రిల్ చివరకు చెక్కుల డేట్లు వేశారని చెప్పారు. ప్రజలు ఇదంతా నమ్మే స్థితిలో లేరన్నారు. చంద్రబాబు ఓట్ల కోసం చిల్లర రాజకీయాలు చేస్తున్నాడని విమర్శించారు. తాడేపల్లిగూడెంలో ఒక ప్రాంతాన్ని స్పోర్ట్స్ జోన్‌గా మాస్టర్ ప్లాన్‌లో డిక్లేర్ చేశారని, ఆ ప్రాంతాన్ని మున్సిపల్ ఛైర్మన్, కొంతమంది కౌన్సిలర్లు కలిసి, డీ ఫారాలు ఇచ్చిన స్థలాలను కబ్జా చేసి, పట్టా కల్పించి అమ్మేసి 2కోట్లు కొట్టేశారని ఆరోపించారు. కొన్నింటిని వాళ్ల బినామీ పేర్ల మీద రిజిస్టర్ చేయించారన్నారు. తాడేపల్లిగూడెం మున్సిపాలిటీలో నాన్ లేఅవుట్, అన్ ఆథరైజ్డ్ భూములను లేఅవుట్లుగా మార్చేసి సుమారు 100 కోట్లు కాజేశారన్నారు.

ఆడ బిడ్డలకు అండగా చంద్రన్న

మహిళలు స్వయం శక్తిగా ఎదగాలన్నదే టిడిపి ధ్యేయం

- మహిళా సాధికారత...చంద్రన్నతోనే సాధ్యం
- 'పసుపు-కుంకుమ'తో డ్వాక్రా సంఘాల్లో ఆర్థిక భరోసా
- రాష్ట్రవ్యాప్తంగా 95 లక్షల మంది స్వయం సహాయక మహిళలకు రూ 10 వేలు అందజేత
- 56 లక్షల మంది పింఛనుదారులకు రెట్టింపు పెన్షన్
- సమర్ధవంత పాలనతోనే ప్రగతి పథంలో నవ్యాంధ్రప్రదేశ్
- మళ్లీ చంద్రబాబు పాలనను కోరుకుంటున్న రాష్ట్ర ప్రజలు
- వైఎస్ హయాంలోనే పక్కదారి పట్టిన పేదలకు కేటాయించిన నిధులు
- ప్రజా వేదిక అసెంబ్లీని బహిష్కరించిన ప్రతిపక్ష వైసిపికి.... ప్రజల్లో తిరిగే అర్హత లేదు
- తాళ్లూరు మండలంలో 971 డ్వాక్రా సంఘాలకు రూ 9,24,51,000 చెక్కులు పంపిణీ
- తూర్పు గంగవరం, ముండ్లమూరులో పెన్షన్, డ్వాక్రా సంఘాల సభ్యులకు చెక్కులు పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి శిద్ధా రాఘవరావు







తాళ్లూరు,ముండ్లమూరు, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో ఆడపడుచులకు పసువు- కుంకుమ అందజేసి ప్రతి ఇంటికి పెద్దన్న వలే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిలిచారని రాష్ట్రఅటవీశాఖ మంత్రి శిద్దా రాఘవరావు అన్నారు. ఆదివారం తాళ్ళూరు మండలం తూర్పు గంగవరం గ్రామంలో డ్వాక్రా మహిళలకు పసువు కుంకుమ, పెరిగిన పెన్షన్లు పంపిణీ కార్యక్రమ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అటవీశాఖ మంత్రి శిద్దా రాఘవరావు మాట్లాడుతూ రాష్ట్రంలో పేద రికము లేని సమాజాన్ని నిర్మించడానికి ముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నామన్నారు. భారతదేశం లో ఏ రాష్ట్ర ప్రభుత్వాలు చేయలేని విధంగా 95 లక్షల మందికి పసువు కుంకుమ క్రింది ప్రతి మహిళ కు ఉచితంగా 10 వేల రూపాయలు, అందించదము జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 56 లక్షల మందికి పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఆంధ్రప్రదేశ్ చర్రితలో ఇది చారితాత్మక అంశం అన్నారు. గత ప్రభుత్వాలు 75 రూపాయల పెన్షన్లు 200 రూపాయలకు పెంచి గొప్పగా చెవుకున్నారన్నారు. తమ ప్రభుత్వం వద్దులువెయ్యి రూపాయల పెన్షన్లు 2వేల రూపాయలకు, వికలాంగులకు 1500 రూపాయల పెన్షన్లు 3వేల రూపాయలకు, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు 3500 రూపాయలకు, డప్పు కళాకారులకు 3 వేల రూపాయలు, చర్మకారులకు 2వేల రూపాయలు పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికీ పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక లోటులో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి అభివద్ధి కార్యక్రమాలు వేగవంతంగా చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకరించనప్పటికి రైతులకు రుణమాఫీ, డ్వాక్రా మహిళలకు రుణమాఫీ అమలు చేయడం జరిగిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో అమరావతి రాజధాని నిర్మాణం అద్భుతముగా చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజలకు సాగునీటికి, త్రాగునీటికి ఇబ్బందులు రాకుండా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి చర్యలు చేపట్టారన్నారు. రాష్ట్రంలో అభివద్ధి కార్యక్రమాలు జరగాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును తిరిగి అధికారంలోకి తీసుకురావాలన్నారు. రాష్ట్రాన్ని సమర్థవంతంగా నడపగ నాయుడు ఒక్క చంద్రబాబు నాయుడు మ్రామే నన్నారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడును గెలిపించాలని ఆయన కోరారు. ప్రకాశము జిల్లాలో రామాయపట్నంలో 3500 కోట్ల రూపాయలతో ఓడరేవు ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రామాయపట్నం వద్ద 24 వేల 509 కోట్ల రూపాయలతో పేపర్ మిల్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం శంఖుస్థాపన కార్యక్రమం చేయడం జరిగిందని ఆయన చెప్పార. జిందాల్ ఉక్కు పరిశ్రమ 2 బెర్తులను 3400 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయాడానికి అంగీకారాన్ని తెలిపిందని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో నదులు అనుసంధానం చేపట్టి పట్టిసీమ ద్వారా గోదావరిని కష్ణాకు అనుసంధానం చేశారన్నారు. క ష్ణానదీని పెన్నానదికి అనుసంధానం చేయడానికి నకిరేకల్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంఖుస్థాపన చేశారన్నారు. అక్కడ నుండి నాగార్జున సాగర్ కుడి కాలువ ద్వారా దర్శి ప్రాంతానికి కరువు లేకుండా శాశ్వతంగా సాగు, త్రాగునీరు సరఫరాల అవుతుందని మంత్రి స్పష్టం చేశారు. దర్శి నియోజకవర్గ పరిధిలో 3వేల కోట్ల రూపాయలతో అభివద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. దర్శిలో గతంలో ఎన్నడూ లేని విధంగా రాబోయే 40 సంవత్సరాలకు సరిపడా అభివద్ధి పనులు చేశామన్నారు. తాళ్ళూరు మండల ప్రజల చిరకాల కోరిక మోగిలిగుండాల జలాశయం నిర్మాణం అన్నారు. తాళ్లూరు మండలం మోగిలిగుండా జలాశయం నిర్మాణం పనులు ఎన్నికల సమయంలో లోగా శంఖుస్థాపన కార్యక్రమం స్తామన్నారు. ఈ జలాశయం పూర్తి చేసి 6 వేల ఎకరాలకు సాగునీరు, చుట్టుప్రక్కల 12 గ్రామాలకు త్రాగునీరు అందిస్తామన మంత్రిహామీ ఇచ్చారు. తూర్పు గంగవరం గ్రామంలో చెరువు పూడిక పనులు తమ సొంత నిధుల తో పూర్తి చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా తాళ్లూరు మండల మహిళా సంఘాలకు971 గ్రూవులకు9 కోట్ల 24 లక్షల 51 వేల రూపాయల చెక్కును మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం మహిళలకు పసువు కుంకుమ పంపిణీ చేసినందుకు మంత్రిని మహిళలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దర్శి ప్రత్యేక అధికారి బి.రవి, తాళ్లూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు రమేష్, శాగం కొండారెడ్డి, షేక్. బడే,మారం ఇంద్రసేనా రెడ్డి, వల్లభనేని సుబ్బయ్య, గుజ్జల సుబ్బారెడ్డి, గోపిరెడ్డి వెంకట రెడ్డి, గుజ్జుల రామి రెడ్డి,సౌయిన అంజినేయులు, భీమిని శ్రీనివాసరావు, ఎంపీడీఓ సత్యం, తహసిల్దార్ సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

'సర్వేలను వ్యక్తిగత కోణంలో చూడలేం'



అమరావతి,సూర్యబ్యూరో: తెలంగాణ ఎన్నికల్లో కూకట్‌పల్లి నుంచి ప్రజా కూటమి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన నందమూరి సుహాసిని పరాజయంపై మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ స్పందించారు. సర్వేలను వ్యక్తిగత కోణంలో చూడలేమని, ఒక్కో నియోజకవర్గం విషయంలో ఒకరు గెలవచ్చు, ఒకరు ఓడిపోవచ్చని ఆయన తెలిపారు. కొన్ని సార్లు ఎన్నికల ప్రచారంలో జరిగే కొన్ని పరిణామాల వల్ల కూడా సర్వే ఫలితాల్లో గెలుస్తామని చెప్పిన స్థానాల్లో అభ్యర్థులు ఓడిపోవచ్చని, ఓడిపోతారని చెప్పిన స్థానాల్లో గెలిచిన సందర్భాలు కూడా ఉన్నాయని తెలిపారు. ఆమె ఓటమికి కూడా ఇలాంటి కారణాలే ఉండి ఉండొచ్చని లగడపాటి వ్యాఖ్యానించారు.

'కేసుల్లో నంబరు వన్‌గా ఉన్న జగన్ మీకు ఎలా దోస్త్ అయ్యారు'



విజయవాడ,సూర్యబ్యూరో: బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షాకు మంత్రి కళా వెంకట్రావ్ బహిరంగ లేఖ రాశారు. 12 కేసుల్లో ఏ-1గా ఉన్న ప్రతిపక్ష నేత జగన్ మీకు ఎలా దోస్త్ అయ్యారని ప్రశ్నించారు. బడ్జెట్‌లో విభజన చట్టం, హామీల ప్రస్తావన లేదని, బడ్జెట్‌లో ఏపీకి కేటాయింపులు లేకపోవడం నమ్మకద్రోహమేనని లేఖలో దుయ్యబట్టారు. రాజధానిలో 38వేల కోట్ల పనులు జరుగుతుంటే కేవలం రూ. 1500 కోట్లే ఇచ్చారని విమర్శించారు. యూసీలు ఇవ్వలేదని అబద్ధాలు చెబుతున్నారని ఆరోపించారు. హోదా కోసం ప్రజలు ఆందోళనలు చేస్తుంటే మీకు చీమ కుట్టినట్టుకూడా లేదని కళా ధ్వజమెత్తారు. ఏపీ బీజేపీ నాయకులు ప్రాంతీయతత్వాన్ని రెచ్చగొడుతున్నారని, బీజేపీ వ్యతిరేక ఓట్లను చీల్చడానికే సీఎం కేసీఆర్ ఫెడరల్ ఫ్రంట్ డ్రామా ఆడుతున్నారని కళా వెంకట్రావు విమర్శించారు.

అక్రమంగా ఓట్ల తిలగింపు,డీజీపీ పై సీఈసీకి ఫిర్యాదు చేయనున్న జగన్



న్యూఢిల్లీ,సూర్యబ్యూరో: వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఢిల్లీ చేరుకున్నారు. రాష్ట్రంలో ఓటర్ల జాబితా నుంచి అక్రమంగా ఓట్ల తొలగింపు, ఇతర అవకతవకలపై కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారికి ఫిర్యాదు చేసేందుకు ఆయన ఢిల్లీకి వెళ్లారు. ఆయన వెంట పార్టీ రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీ మిథున్ రెడ్డిలు ఉన్నారు. ఏపీలో టీడీపీ ప్రభుత్వం అధికార దుర్వినియోగం, పోలీస్ వ్యవస్థను చంద్రబాబు తన సొంత ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడంపై సీఈసీకి సోమవారం వైఎస్ జగన్ వినతిపత్రం సమర్పించనున్నారు. అక్రమంగా ఓట్లు తొలగింపు అంశాలతోపాటు రాష్ట్ర డీజీపీ వ్యవహారశైలిపైనా సీఈసీకి ఫిర్యాదు చేసే అవకాశం ఉంది.

బాబు హయాంలో ఆలయాల ప్రతిష్ఠ దిగజారుతోంది



తిరుపతి,సూర్యబ్యూరో: టీటీడీ దేవస్థానంలో నగలు మాయమవుతున్నాయని అనేక ఫిర్యాదులు వచ్చినా ఏపీ సర్కారు విచారణ జరిపించకపోవడంపై వైసీపీ సీనియర్ నేత భూమన కరుణాకర్ రెడ్డి మండిపడ్డారు. తిరుపతిలోని గోవిందరాజు స్వామి ఆలయంలో ఉత్సవమూర్తులకు అలంకరించే మూడు బంగారు కిరీటాలు మాయం కావడం సంస్కృతి, సాంప్రదాయాలకు తీవ్ర విఘాతం కలగడమేన న్నారు. గతంలో విజయవాడ కనకదుర్గమ్మ కిరీటాన్ని కూడా మాయం చేశారని ఈ సందర్భంగా భూమన పేర్కొన్నారు. ఆదివారం ప్రెస్‌కాన్ఫ రెన్స్‌లో భూమన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు హయాంలో ఆలయాల ప్రతిష్ట దిగజారుతుందని విమర్శించారు. చంద్రబాబు పాలనలో భగవంతుని పట్ల తీరని అపచారం జరుగుతోంది. భక్తులు సమర్పించిన నగలన్నీ ఎత్తుకెళ్లారని ప్రధాన అర్చకుడే ఆరోపణలు చేశారు. పింక్ డైమండ్‌ను చోరీ చేశారని ఇతర దేశాల్లో విక్రయించారని ఆరోపణలు వచ్చాయి. ఇక్కడ ఆరోపణలు చేసిన వారిపై చర్యలు తీసుకున్నారే కానీ న్యాయ విచారణకు ఎందుకు ఆదేశించలేదు. చంద్రబాబుపై ఆరోపణలు చేస్తే వారిని సంఘ ద్రోహులుగా చిత్రీకరించారు. విజయవాడ పరిసరాల్లోనే దేవాలయాలు నేలమట్టం అయ్యాయి. చంద్రబాబు హయాంలో 40 దేవాలయాలు నేలమట్టం చేశారు. కాళహస్తి ఆలయం, బెజవాడ దుర్గమ్మ ఆలయాల్లో క్షుద్ర పూజలు జరుగుతున్నా చర్యలు ఎందుకు లేవు. అమరావతిలోని అమరేశ్వర ఆలయ భూములను తన తాబేదార్లకు తక్కువ ధరకే చంద్రబాబు కట్టబెట్టారు. చంద్రబాబు తీరు ఇలానే ఉంటే హైందవ ధర్మాన్ని ఎవరు రక్షిస్తారు. తిరుపతిలో గోవిందరాజు స్వామి ఆలయంలో దోపిడీ జరిగింది. అంటే ఎంత దోపిడీ వ్యవస్థ నడుస్తుందో అర్థం చేసుకోవాలి అని భూమన ఘాటుగా ప్రశ్నించారు.

ఏపీలో కాంగ్రెస్ పార్టీకి షాక్

- కేంద్ర మాజీ మంత్రి కిశోర్ చంద్రదేవ్ రాజీనామా
- టీడీపీలోకి వెళ్లే అవకాశం?



విజయనగరం, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. కేంద్ర మాజీ మంత్రి వైరిచర్ల కిషోర్ చంద్రదేవ్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఢిల్లీలో మిత్రులతో చర్చించిన అనంతరం ఏ పార్టీలో చేరేది త్వరలోనే వెల్లడిస్తానని అన్నారు. రాజీనామా పత్రాన్ని శనివారమే పార్టీ అధిష్టానానికి పంపానని చెప్పారు. ఏపీలో కాంగ్రెస్‌కు భవిష్యత్ లేదని అన్నారు. కాంగ్రెస్ రూపొందించిన ఏపీ విభజన చట్టంలో లోపాలున్నాయని విమర్శించారు. పార్టీలో తనలాంటి సీనియర్లకు గౌరవం లేదని వాపోయారు. ఏళ్ల నుంచి పనిచేస్తున్నా గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వ పాలనతో దేశం ప్రమాదంలో పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేసే పరిస్థితి తలెత్తిందని ధ్వజమెత్తారు. బీజేపీతో కలిసి ఉండే పార్టీలోకి వెళ్లనని చెప్పారు.

ఇదిలావుంటే ఆయన టీడీపీలో చేరుతున్నారన్న సమాచారం జిల్లావ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. తొలుత నెల్లిమర్ల నియోజకవర్గానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు టీడీపీలో చేరుతారని ప్రచారం జరిగినా ప్రస్తుతానికి స్తబ్దుగా ఉన్నారు. తాజాగా కిశోర్ చంద్రదేవ్ పేరు వెలుగులోకి వచ్చింది. జిల్లాలో 1977 నుంచి కాంగ్రెస్ కీలక నేతగా కిశోర్ ఎదిగారు. ఇందిరా గాంధీతో విభేదించి కాంగ్రెస్(ఎస్)లో కొన్నాళ్లు కొనసాగారు. తరువాత మళ్లీ కాంగ్రెస్‌లో చేరి చట్టసభలకు ఎన్నికయ్యారు. ఎంపీగా, కేంద్ర మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. కాంగ్రెస్ అధిష్ఠానం వద్ద పట్టు సాధించారు. అందుకే కేంద్ర రాజకీయాలపైనే ఎక్కువగా ఆసక్తి కనబరిచేవారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఒకే పార్టీలో ఉన్నా కిశోర్‌చంద్రదేవ్, శత్రుచర్ల మధ్య వైరం కొనసాగేది. ముఖ్యంగా పార్వతీపురం డివిజన్‌లో ఇద్దరూ పట్టు సాధించారు. కానీ రాష్ట్ర విభజన పుణ్యమా అని కాంగ్రెస్ పార్టీ ప్రజాగ్రహానికి గురైంది. ఫలితంగా 2014 ఎన్నికల ముందే శత్రుచర్ల టీడీపీలో చేరి శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలో బరిలోకి దిగి ఓటమి పాలయ్యారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ నుంచి అరకు పార్లమెంట్ స్థానానికి పోటీచేసిన కిశోర్‌చంద్రదేవ్ ఓటమి చవిచూశారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కిశోర్ టీడీపీలో చేరడానికి సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం. కిశోర్ చంద్రదేవ్‌కు విజయనగరం ఎంపీ అశోక్ గజపతిరాజుకు కుటుంబపరంగా సన్నిహిత సంబంధాలున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన టీడీపీలో చేరే అవకాశాలు మెండుగా ఉన్నాయన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

వైసీపీ-టీడీపీ కార్యకర్తల తోపులాట



తిరుపతి , మేజర్‌న్యూస్: టీడీపీ, వైసీపీ నేతల తోపులాటలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర రెడ్డి అస్వస్థత కు గురయ్యారు. తిరుపతిలోని వేదాంతపురంలో డ్వాక్రా మహిళలకు పసుపు-కుంకుమ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చెవిరెడ్డి భాస్కరరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి ప్రసంగిస్తుండగా మహిళా సంఘాలు అడ్డుకున్నాయి. చెవిరెడ్డి వెనక్కి వెళ్లాలంటూ మహిళలు నినాదాలు చేశారు. ఈ నేపథ్యంలో వైసీపీ, టీడీపీ కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. ఈ క్రమంలో చెవిరెడ్డి స్పృహ తప్పిపడిపోయారు. చికిత్స నిమిత్తం తిరుపతిలోని రుయా ఆసుపత్రికి చెవిరెడ్డిని పోలీసులు తరలించారు.

'పసుపు కుంకుమతో బాబు మోసం'



రాజంపేట, మేజర్‌న్యూస్: వైఎస్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ ప్రకటించిన నవరత్నాలను కాపీ కొడుతున్న సీఎం చంద్ర బాబు ప్రజల్ని మభ్యపెడుతున్నారని వైసీపీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు ఆకెపాటి అమర్‌నాథ్ రెడ్డి మండిపడ్డారు. ఎన్నికల ముందు ఎన్నో బూటకపు హామీలిచ్చిన చంద్రబాబు నాలుగున్నరేళ్ల తర్వాత పసుపు కుంకుమ తో మరోసారి మోసం చేయడానికి వచ్చారని ఎద్దేవా చేశారు. వచ్చే గురువారం (ఫిబ్రవరి 7) కడప మున్సిపల్ స్టేడియంలో బూత్ కమిటీలతో సమావేశంలో ఉంటుందని తెలిపారు. మాజీ ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యేలు శ్రీకాంత్ రెడ్డి, అంజాద్ బాషా, శ్రీనివాసులు, కడప పార్లమెంట్ అధ్యక్షుడు సురేశ్‌బాబులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. దేశంలోనే ఏపీని ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దడం ఒక్క వైఎస్ జగన్‌కే సాధ్యమని సురేష్‌బాబు అన్నారు. ఎన్నికలు దగ్గరపడడంతో బాబుకు బీసీలు, మహిళలు, దళితులు కనిపిస్తున్నారని విమర్శించారు. వైఎస్ జగన్ ఇచ్చే హామీల అమలుకు అమెరికా బడ్జెట్ కూడా సరిపోదవి వ్యాఖ్యానించిన చంద్రబాబు ఇప్పుడెందుకు నవరత్నాలకు కాపీ కొడతున్నారని ఆయన ప్రశ్నించారు.

చట్ట సభలలో రిజర్వేషన్లకై బీసీల పోరాటం

- ఢిల్లీలో జాతీయ పార్టీ నేతలతో బీసీల చర్చలు
- పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టేలా ఒత్తిడి
- సానుకూలంగా స్పందించిన పార్టీల నేతలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఎన్డీయే ప్రభుత్వం చివరి పార్లమెంట్ సమావేశాల్లోనైన బి.సిలకు రాజకీయ రిజర్వేషన్లు పెడుతుందనే ఆశతో బి.సి సంక్షేమ సంఘం నాయకులు ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ నాయకత్వంలో 20 మంది నాయకులు డిల్లీలో వివిధ పార్టీల నాయకులను కలిసి వత్తిడి తెస్తు న్నారు. ఇటీవల ప్రభుత్వం అకస్మాత్తుగా అగ్రకులాల్లోని పేదలకు 10 శాతం రిజర్వేషన్లు పెట్టడంలో బడుగు వర్గాల్లో అసంతృప్తి చెలరేగింది. ఈ అసంతృప్తి తగ్గించాలంటే బి.సిలకు రాజకీయ రిజర్వేషన్లు పెట్టాలని కృష్ణయ్య వివిధ పార్టీ లకు చెందిన జాతీయ నేతలను కలిసి వత్తిడి తెస్తున్నారు. ఢిల్లీలో గత నాలుగు రోజులుగా బీజేపీ, కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, జనతాదళ్, నేషనలిస్టు కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలకు చెందిన పార్లమెంట్ సభ్యులతో చర్చలు జరి పారు. దాదాపు 30 మంది పార్లమెంట్ సభ్యులను కలిశారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో బి.సి బిల్లు పెట్టడానికి ముందుకు రాకపోతే కొన్ని పార్టీలు కలిసి ప్రైవేటు బిల్లు పెట్టాలని కృష్ణయ్య కొందరు పార్లమెంట్ సభ్యులకు నచ్చచెబు తున్నారు. గతంలో కూడా పార్లమెంట్ బి.సి బిల్లు పెట్టిన సంగతి గుర్తు చేశారు. ప్రైవేటు బిల్లు పెడితే ఏ పార్టీ కూడా వ్యతిరేకించదని కృష్ణయ్య అన్నారు.

బి.సిలకు రాజకీయా రిజర్వేషన్లు పెడితే ఏ వర్గం కూడా వ్యతిరేకించే అవకాశం లేదు. ఇటీవల అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు పెట్టడంతో ఆ వర్గాలనుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం లేదు. అలాగే బి.సి బిల్లు పెట్టాలని గత 30 సంవత్సరాలుగా పార్లమెంట్ వద్ద ధర్నాలు, ప్రదర్శనలు జరుపుతున్నారు. చట్ట సభలలో రిజర్వేషన్లు పెట్టాలని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, తెలంగాణ అసెంబ్లీలలో తీర్మానాలు చేసి కేంద్రానికి పంపారు. అలాగే తెలుగు రాష్టాలలో పెద్దఎత్తున ఉద్యమాలు జరుగుతున్నాయి. అన్నా డీఎంకే పార్లమెంట్ సభ్యులు పార్టీ అధిష్టానంతో మాట్లాడి ప్రైవేటు బిల్లు పెట్టె ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శరద్ పవార్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడానికి అంగీకరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బి.సి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ కృష్ణ, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీల వెంకటేష్, నీరడి భూపేష్ సాగర్, బి.సి ఉద్యోగుల సంఘం కన్వినర్ శేషగిరి రావు, తాదూరి గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

'దళితుల పొట్ట కొట్టేలా అసైన్డ్ జీఓ'



విజయవాడ, మేజర్‌న్యూస్: ఐదేళ్ల కాలంలో చంద్రబాబు నాయుడు దళితులకు చేసిందేమి లేదని వైసీపీ బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త నందిగం సురేష్ విమర్శించారు. అధికారంలోకి వచ్చాక దళితులను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అసైన్డ్ భూముల జీఓ దళితుల పొట్ట కొట్టేదిగా ఉందని మండిపడ్డారు. లంక భూములకు ఒక ప్యాకేజీ, పట్టా భూములకు ఓ ప్యాకేజీ ఇస్తూ దళితులను చంద్రబాబు నాయుడు మోసం చేస్తున్నారని ఆరోపించారు. రాజధానిలో ఉన్న వ్యవసాయ కూలీలకు సైతం పనులివ్వకుండా బీహార్ తదితర రాష్ట్రాల నుంచి తెస్తూ స్థానికులు అన్యాయం చేస్తున్నారన్నారు. రాజధానిలో దళిల కూలీలకు గృహాలు ఇస్తామని చెప్పి మోసం చేశారని ఆరోపించారు. వైఎస్ జగన్‌తోనే దళితులకు న్యాయం జరుగుతుందని సురేష్ చెప్పారు. దళితుల పట్ల చిన్న చూపు చూస్తున్న చంద్రబాబుకు.. వచ్చే ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పాలని కోరారు.

ఎన్టీఆర్ ట్రస్ట్ భవిష్యత్తులో పెద్ద వ్యవస్థగా మారబోతోంది

- హెరిటేజ్ సంస్థను భువనేశ్వరి పాతికేళ్లు విజయవంతంగా నడిపారు
- 1991లో హెరిటేజ్‌ను ఏర్పాటు చేశాను
- చదువు జీవితాలను మార్చుతుంది
- ఎన్టీఆర్ మోడల్ స్కూల్ వార్షికకోత్సవంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు



హైదరాబాద్,సూర్యబ్యూరో : ఎన్టీఆర్ ట్రస్ట్ భవిష్యత్తులో పెద్ద వ్యవస్థగా మారబోతుందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మోడల్ స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమానికి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు,ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి, ఏపీ పంచాయితీరాజ్, ఐటీ శాఖమంత్రి నారాలోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఎన్టీఆర్ ట్రస్ట్ భవిష్యత్తులో పెద్ద వ్యవస్థగా మారబోతుందని ఆయన అన్నారు. హెరిటేజ్ సంస్థను భువనేశ్వరి పాతికేళ్ళ విజయవంతంగా నడిపారు. ఏదైనా పని అనుకుంటే ఫలితం వచ్చే వరకుకష్టపడి పనిచేసే తత్వం భువనేశ్వరిది అన్నారు. హెరిటేజ్‌ను 1991లో నేనే ఏర్పాటు చేశాను. రెవిన్యూ,ఆర్థిక మంత్రి అయ్యాక పూర్తి బాధ్యతలు భువనేశ్వరికి అప్పగించానన్నారు. నీతి నిజాయితీతో కష్టపడితే మంచి ఫలితాలొస్తాయనటానికి భువనేశ్వరే ఉదాహరణ అన్నారు. చదువు జీవితాలను మార్చుతోంది, పిల్లలకు తల్లిదండ్రులు ఎంత మంచి చదువు ఇస్తార నేదే ముఖ్యం అన్నారు. రాజకీయ నాయకుల ఇళ్లల్లో పిల్లలు పెద్దగా చదవరు, కానీ మాకుటుంబం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోంది అన్నారు. లోకేష్, బ్రాహ్మణిలు స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీలకు వెళ్లి చదివారంటే ఆఘనత భువనేశ్వరిది. గతంలో ఇదే కాంపౌండ్‌లో పొలిటికల్ క్లాసులు నిర్వహించాం. మంచి నాయకులను తయూరు చేయాలన్న ఉద్దేశంతోనే ఎన్టీఆర్ గండిపేటలో నాయకులకు అవగాహన క్లాసులు నిర్వహిచారు.

పేదలకు రెసిడెన్సియల్ పాఠశాలను తీసుకొచ్చిన దేశంలోనే మొదటి వ్యక్తి ఎన్టీఆర్. నేను నిత్య విద్యార్థిని కిత్త విషయాలు నేర్చుకుంటాను కాబట్టే మంచి ఫలితాలు సాధించాను. ఇంటర్నెట్ వచ్చాక టీచర్స్‌కు విద్యార్థులే క్లాసులు చెప్పే స్థాయికి ఎదిగారు. తెలుగు జాతి భవిష్యత్తు కోసం సైబరాబాద్ సిటీని నేనే నిర్మించాను. ఒకప్పుడు మారుమూల గ్రామైన గండిపేట భూములు కోట్లు పలుకుతున్నాయాని తెలిపారు. పార్టీ కోసం పనిచేసే వారి పిల్లల కోసం ఎన్టీఆర్ స్కూల్‌నుర్పాటుచేశామన్నారు. ప్రస్తుతం విద్యార్థులు కూడా చదువుకునే అవకాశం ఎన్టీఆర్‌ట్రస్ట్ ఇస్తోందన్నారు. ఎన్టీఆర్ మోడల్ స్కూల్స్‌ను భువనేశ్వరి భవిష్యత్తులో యూనివర్సిటీ స్థాయికి తీసుకెళ్తారన్న నమ్మకం ఉంది.


మనసుభాష పలికిన జీవనరాగం

విభిన్నసంస్కృతులు,విభిన్న భాషలు సమ్మిళితమైన చరిత్ర మనది. భాషలోని మాండలికవు మధురిమలు వినిపించినవుడు మనసు తల్లి ఒడిని గుర్తుకుతెస్తుంది. భాషను పలకడంలో విభిన్నత ఉండవచ్చు కాని ఆ భాషలోని పలుకుబడి మనిషి మనుగడకు చెరగని ముద్రవుతుంది.

సడ్లపల్లె చిదంబరరెడ్డి విద్యారంగంలో ఉపాధ్యాయవృ ఎత్తిలో ఉన్నవ్యక్తి. వారి అనుభవాలను గ్రంథస్థం చేయడంలో రాజీపడని బ్రతుకుపోరాటాన్ని అక్షరబద్ధం చేసారు. రాయలసీమ భాషను వుణికివుచ్చుకుని దాదావు ఏడాదిపా టు అంతర్జాల పత్రికలో బతుకు వెతుకులాటగా తన జీవితంలోని ఒడిదుడుకు లను, తన కుటుంబ సభ్యులతో,స్నేహితులతో తనకున్న అనుబంధాన్ని,వారి జీవితవు లోతులను అటు సంబరంగాను,ఇటు ఆర్ద్రంగాను మనసుకు హత్తు కునేలా రచించారు. కడలినైనా ఈదవచ్చుగాని కష్టాలకడలిని ఈదడమెంత కష్టమో రచయిత వివరించినవుడు ఆనాటి జీవనవిధానంలోని కష్టాలకడగండ్లకు మనసు విచలితమవుతుంది. గుండెకు కరువును మించిన బరువులేదు. ఆ నాడే కాదు,నేటికీ రైతుల కన్నులలో కన్నీరు ఉగ్గపట్టుకున్నా లావాలా పొంగు తూనే ఉంది. తమ జీవితంలో మట్టితో మమేకమైన ఎందరినో రచయిత పారదర్శకం చేసారు. ప్రకృతితో మిళితమైన జీవితాలకు పైరు పంటలనందించే భూమితో తెగతెంపులు చేసుకోవాలనిపించదు. అందుకేనేమో తల్లిబిడ్డలకున్నంత పేగుబంధం మనిషికి మట్టికి ఉంటుంది. రచయిత అందించిన జ్ఞాపకాల ఒరవడిలో మనసు తలమునకలవుతుంది. తన అనుభవాలను యథాతథంగా అక్షరీకరించిన రచయిత మనసులోని ఆర్తి ప్రతివుటలోను ప్రస్ఫుటంగా గోచరిస్తుంది. జ్ఞాపకాల కలబోతలో ఒకటవతరగతిలో ప్రవేశంనుండి జతకట్టిన స్నేహితులవరకు మనోజ్ఞంగా వివరించారు. పాములుసైతం జీవితాలను హరించివేస్తుంటే తన సోదరుడు పాముకాటుకు గురై మరణించిన తీరును మనముందించినవుడు కళ్లు తడుస్తాయి.

కండ్లతో సూస్తావున్నట్లే యాభై యేండ్లలో ఈ జనాలు యంత నాజూగ్గా తయారయ్యిండారో నాకయ్తే నమ్మబుద్దే అయితా వుండ్లేదు అని చెవ్తా ఏం బతుకులో ఏమో నంటూ నిరాశపడటం చూస్తాం. ఎద్దుల యజమానిని దొంగ అటకాయించినవుడు ఆ ఎద్దులే దొంగను ముప్పుతిప్పలుపెట్టి తమ యజమా నిని కాపాడుకున్నవుడు ఆ ఎద్దులకు బంగారు కొమ్ముకుప్పలు బహుమానమయాయని ఆనందంగా చెప్తారు.

సడ్లపల్లిలో ఐదవ తరగతి చదువుకోవడానికి పంపిన తండ్రి, నువ్వు చదువు కుంటేగాని ఉన్నతంగా ఎదగలేవు అనే హెచ్చరిక ఒక బ్రతుకుపాఠమే. కాలమ యిపోయిన కళల పంటలు మనిషితోపాటు మాయమయిపాయ అనడం నిజమేనేమోననిపిస్తుంది. వేరుశెనగ కాయలు వెతుక్కున్నచోటే వెలుగుచిగురుగా స్వంత ఇంటిని ఏర్పరచుకొనడం వెనుక వారి కృషి,పట్టుదల ద్యోతకమ వుతుంది. మైసూరు మహారాజు సైన్యానికి ఏర్పరచిన బంగళా,ఒక పద్ధతి ప్రకారం కట్టిన ఊరు కల్యాకనపల్లి సుందరతకు వెనుకనున్న కారణం తెలి పారు. వలసవూర్లో మామయ్య కతలు చదవడానికి ఉత్సుకతనింపినా ఆ మామ య్య ఎదుర్కొన్న సంఘటనలు గగుర్పాటుకు గురిచేస్తాయి.



అనారోగ్యానికి మనిషి అతలాకుతలమవుతాడు. రచయిత విషయంలో అదే జరిగింది. ఊపిరాడనివ్వని కఫం మనిషిని పిప్పిచేస్తుంది. ఒకపక్క వివిధ ప్రయో గాలు చేయమని చెప్పే మనుషులలో ఎలాగైనా జబ్బు తగ్గించాలనే తాపత్రయం కనబడినా వాటి ప్రభావం భరించే శక్తి సన్నగిలినప్పుడు ఆవేదన పెరుగుతుంది. ఆనాటి సమాజ పరిస్థితులు అంతర్లీనంగా ప్రతివుటలోను ద్యోతకమవుతుంటాయి. కడకు దేవుడికి సమర్పించే తలనీలాలకు సైతం అందించే రూకలబట్టి కత్తులను మార్చే వైనం అబ్బురమనిపించకమానదు. పరీక్షలను సరిగా చదవని విద్యార్థుల సహవాసం ఫలితంగా పరీక్షలలో ఉత్తీర్ణత సాధించలేకపోయానని బాధపడి చివరకు అన్నిటిలోను మంచి మార్కులు పొందగలిగినా కాలేజికి వెళ్లక పాలవ్యాపారాన్ని ఎంచుకున్నా కడకు కాలేజీలో చేరడం మన ప్రమేయం లేకుండానే జరిగే సంఘటనలకు అద్దంపడుతుంది.

రచయితకు తెలుగు పద్యాలు,సంస్కృతభాషపై అభిమానం రచనాభి లాషకు వునాదిగా చెప్పవచ్చు. కడప ఆకాశవాణిలో, వివిధ భారతిలో కథాపఠనం రచయితగా స్థిరపడేందుకు బాటవేస్తాయి. పత్రికలలో రచనలు నిత్యకృత్యమవుతాయి. ఇక ఉపాధ్యాయుడిగా నిజాయితీగా నిలబడటం సాటివారిలో ఉన్నతుడిగా నిలబెడతాయి. వారికి తగిన భార్య దొరకడం మనసుకు ఊరడింపే.

అనారోగ్యం కబళిస్తున్నా తట్టుకుని నిలబడటం రచయితలోని పట్టుదలను సూచిస్తుంది. అయితే ఆశ్రయమిచ్చిన భూములను అమ్మాలనుకున్నప్పుడు పడిన బాధ రైతు హృదయక్షేత్రంలో మొలకెత్తిన వేదనను వినిపిస్తుంది. మరొకవైవు తండ్రి మరణం. అన్న ప్రమాదంలో అకాలమరణం కృంగదీ స్తుంది. చేలలోని పనస,కలప వృక్షాలు రూపాంతరంచెంది మంచాలుగా మిగల డం, నేటి విద్యార్థులు చదువులో అక్షరయం త్రాలుగా మారడం రచయిత మనసును కాటేస్తూనే ఉంటాయి. అనుబంధాలకు దూరమై, టెక్నాలజీకి చేరువైన నేటి తరం రచయితను ఆలోచింప చేస్తుంది. మరిన్ని అనుభవాల సమాహారం లో తరచి చూడవలసిన అంశాలెన్నో మన మనసును కుదువుతాయి. బతుకు వెతుకులాట శీర్షికగా జీవనరాగాన్ని మీటిన రచయిత సడ్లపల్లె చిదంబరరెడ్డి గారికి అభినందనలు.


విశ్లేషకురాలు : సి.ఉమాదేవి, రచయిత్రి

వర్ణమయ భవిష్యత్ లేఖ

(గత వారం తరువాయి)

భూమిక శ్రీ వారపత్రికలో పదేళ్లకు పైగా మనోభావం పేరుతో స్త్రీల రచనలపై మీ కాలం తెలియని రచయితలు ఉంటారా,నిత్యం వారి వారి రచనలు ఇష్టతను చెబుతూ సాగించిన తీరు ,లబ్ధ ప్రతిష్టులైన కవయిత్రుల శైలి వివరణ అసమాన్యం, వాట్సప్ మెసెంజర్ నుండి ఈమెయిల్ దాకా ఆన్లైన్ పలకరింపులు నేపథ్యం సాగుతున్న కాలంలో మరోసారి లేఖా రచనకు జీవం పోస్తున్న పంథా ఎన్నో ఆత్మీయ ఆలోచనలకు దారి, ఏకాంతంగా కూర్చుని గుండె తలువులు తెరచి జ్ఞాపకాల తలవుల్ని నెమరేస్తూ రాసే ఉత్తరంలో ఎంత కమ్మదనం, ఉత్తరం రాయాలంటే ముందుగా మనలోని శూన్యాన్ని తరిమేయాలి, చెట్టును కదిలిస్తే రాలుతున్న ఆకుల్ని ఒడిసి పడుతూ నేల దాచుకునే జ్ఞాపకాలే మీ ఉత్తరాలు. అలాంటి 52 ఉత్తరాలను 2014 నుండి 2018 వరకు దాదావు నాలుగు సంవత్సరాలు ఎదలో యల్లో పదిలపరుచుకునేంత హృద్యంగా తెరకెక్కించారు, అయితే 52 మంది కవుల్లో గొప్పవారు, సీరియల్ కవులు, వర్తమానాన్ని శాసిస్తూ భవిష్యత్తుకు అడుగులు వేయించిన వారు ఉన్నారు, వారి వారి స్వీయానుభవాల్ని మీతో పంచుకున్న ఆత్మీయ క్షణాల్ని వూసగుచ్చినట్టు రాయడం మీకే సాధ్యం అమ్మ, ఏదేమైనా ఇదొక ఆల్కెమీ అనొచ్చేమో, ఎక్కడ అలంకారాలు, అతిశయోక్తులు ఉండా శుద్ధ తెలుగును ఈ లేఖలో మనం చదవొచ్చు,ఇహ లేఖల్లో నాకు బాగా నచ్చిన కొన్ని మాటలు

// మేఘాలు కనబడగానే నువ్వు గుర్తొస్తావ్



ఆ మబ్బుల రథమెక్కి నీ దాక వచ్చేద్దాం అనిపిస్తుంది ,వానంటే నీకిష్టం కదా //!
// స్నేహం ఎప్పుడు పచ్చగానే ఉండాలి గుర్తు రాగానే చిరునవ్వుల వుప్పొడులం కావాలి//
// నాకెందుకో నగరంలోని మనుషుల్ని చూస్తుంటే కరెంట్ స్తంభాలే గుర్తొస్తాయి //
// మీ నుంచి వచ్చే ఉత్తరం కోసం ఇలా అక్షరాల దుప్పటి కప్పుకొని కలగంటూ//
// మధ్యమధ్యలో వాన చినుకుల్లా స్నేహితుల్ని కలవకపోతే జీవితంలో రంగులేముంటాయ్, ఇంద్రధనస్సులేముంటాయ్ చెప్పు//
// నువ్వు ఉన్నావ్ అన్న స్పృహే నన్ను సంతోషపరుస్తుంది, నేను నిన్ను చూడ లేకపోయినా,ఎండలు అగ్ని శరీరాన్ని తొడుక్కుని కూర్చున్నాయి రోళ్లే కాదు మనుషులు కూడా బద్దలై పోయేటంతటి ఎండ దేహమంతా చెమట వర్షం కురుస్తూనే ఉంది//
// ఆ అమ్మ ఇప్పుడు లేదు కదూ!
మట్టి మడతల్లో కలిసిపోయింది //...

ఇలా ఎన్నో..

ఇహ పోతే ఉత్తరము ఉత్త కాయితమేనా అంటూ భూమిక సంపాదకురాలు, కవయిత్రి గారైన కొండవీటి సత్యవతి గారు ఈ వర్తమాన లేఖ గురించి చెబుతూ **// ఉత్తరం రాయాలి అంటే తన లోపలికి తాను చూసుకోవాలి చీకటి కోణాల మీద వెలుతురు ఫోకస్ చేసుకోవాలి, వేళ్ళ కొసల్లోంచి వాక్యం తర్వాత వాక్యం జాలువారడం ఎంత మనోహరం //** అంటూ రాబోయే ఎవరి గురించి రాస్తుంది అని రచయితలు ఎదురుచూసే లాగా సాగుతుందన్నారు, ఇక ప్రముఖ సాహితీవేత్త ప్రసిద్ధ విమర్శకులు జి .లక్ష్మీ నరసయ్య గారు ఈ వుస్తకం గురించి మాట్లాడుతూ **// ఆత్మీయ కబుర్ల టోన్ తో అరుదైన అందమైన చర్చ, వూజారి సంస్కృతి లేదు అంటూ ప్రవచనాల నీతులు లేవని//** ఎంత బాగా చెప్పారు,

అయితే ఈ లేఖలో గతమానం సాహిత్య స్నేహితులని పలకరిస్తూ వర్తమానంలో సాగిన సంభాషణ అత్యద్భుతం అనే చెప్పాలి,, స్వార్థమో ,ఆతృతతో, చిన్నతనమో తెలీదు మరోలా అనుకోకుంటే ఇప్పటి వర్తమాన కవయిత్రుల్ని కూడా కాస్త సలహాల రూపంలో శైలిని గమనింవును గ్రహిస్తూ రాసుంటే నాలాంటి లేత కలాలకు ఉజ్జాయింవుగా ఉండేదేమో అన్న చిన్న అనుమానాన్ని వ్యక్తపరుస్తూ , ఎప్పటికీ మరిచిపోని మంచి వుస్తకాన్ని గొప్పగొప్ప కవయిత్రుల్ని మాకు మరోసారి మీదైన రీతిలో పరిచయం చేసారని ,వీలుంటే మాకోసం భవిష్యత్ లేఖను మీ కలంలో నుండి జాలువారలని కోరుకుంటూ

విశ్లేషకురాలు : సుభాషిణి తోట, రచయిత్రి

ప్రియ సఖి



రాత్రంతా మంచులో స్నానం చేశాయేమో పచ్చగడ్డి పరకలు...
పాదాల కింద మెత్తగా ఒదిగిపోతున్నాయి...!
చెప్పులు వదిలి నడుస్తున్న పాదాలకు...
గడ్డిపరక లేవో గుసగుసలు చెబుతున్నట్లుంది...

కొంచెం చిన్నగా నడవవా నాపై అంటూ ....!వాటిపై ఇలా నడుస్తుంటే ....
అమ్మ ఒడిలో బజ్జున్నంత హాయిగా ఉంది...!
ప్రియనేస్తం నా చేయిని తాకినంత ఆర్ద్రతగా ఉంది....!

ఇష్టమైన వ్యక్తులు ఎవరో ముచ్చటగా నాతో మాట్లాడుతున్నట్లు.....
పగటివూటే నాపై వెన్నెల కురుస్తున్నట్లు.... గొప్పగా ఉంది ఈ అనుభూతి !
మాటల్లో వర్ణించలేని అవ్యక్తానందం . మరీ మరీ నడవాలి అనిపిస్తోంది....!

ఇప్పుడు నాకవి మంచి నేస్తాలయ్యాయి....!
వాటి పలకరింపుల కోసం
నేనిప్పుడు రేపటి ఉదయం కోసం
ఎదురుచూసే ప్రియసఖి నయ్యాను ......!!

– శ్రీమతి శాంతి కృష్ణ , హైదరాబాద్, 9502236670

లదాఫ్ హైతో క్యా



విభజించడం నేర్చుకున్నవారు
భూమిలో ఆకాశాన్ని
ఎలా చూడగలరు?
వెలుగుతున్న దీపం వెనుక
కరిగిన జీవితాన్ని
దర్శించినవారెందరు?

రాళ్ళపై పూసిన మీగడను వేరుచేసి
చీకటి నెత్తిపై సూర్యుడిని
వెలిగించాము...
అటొక కాలు ఇటొక కాలు
వేయడమంటే
ఉదయాస్తమాలను
ఒక్కటి చేయడమే...

తూ ఆదా హై అని నువ్వు అంటావు
వూరేమే కాల హై అని నేనంటాను
అక్షరాలను ముందుకో,
వెనక్కో రాస్తే ఏంటి?
భావం సంపూర్ణం కావడమే కదా
కావాల్సింది...

నాలుకలపై వికసించిన
ఎంగిలిది ఏ మతమో!

పేదనీళ్ళతో అలికినట్టుండే నుదిటిపై
చంద్రున్నో నక్షత్రాన్నో వెలిగిస్తే
ఆకాశం మలినపడిందంటే ఎలా?

ఒక చేతితో ఖీర్ నివేదించేది
మరొక చేతితో నైవేద్యం సమర్పించేది
అన్ని ఒక్కటేనని చాటి చెప్పడానికే
మమ్మల్ని మీలో కలువుకోండని
ఎవరడిగారు?

వెన్నెల గాలిలో ప్రవహించినట్లు
సముద్రం కింద పాలు పొంగినట్లు
చర్మంపై దూది వువ్వులు వూసినట్లు
మీరు మాలో కలిసిపోండి...

బండి చక్రాలను తన్నితే
ఆ స్థానంలో మా కాళ్ళను
అమర్చుకొని
అందరి దావ మాదేనని
తలిచి నడుస్తాము
కష్టాన్ని నముకున్న వాళ్ళకు
హేళనొక దూదిపింజేగా....

– లై, 9491977190

ఆ...ఆ...వీళ్లంతా మహాత్ములే



వాళ్ల ఎంగిలి కూడు తింటూ..విదిల్చే పచ్చనోట్లకు తోకలూవుకుంటూ
వెంట పరిగెత్తే స్వామిభక్త జీవాలే....
ఛీత్కారాల లేపనాలను దున్నపోతుల్లా దులువుకుంటూ సిగ్గూ,శరాలను
అవసరాల గాటకు కట్టేసి కాఠిన్యాలను వులుముకున్న హీరోయిజాలే ....

మతాన్ని భౌతిక అభివృద్ధికి సూచిక చేస్తూ నేను,నాది,నా వాళ్లంటూ
స్వార్థలక్ష్యాలతో ఆత్మవంచనా గాలుల్ని పీలుస్తున్న దీక్షాదక్షతలే..
ఖద్దరు ధరిస్తూ హద్దులు గీస్తూ స్వంతపద్దుల ఎజెండాలతో
జెండాలెగరేసే స్వదేశీ మంత్రాలే అవి ....

తెల్లోడిన వెళ్లగట్టిన దేశంలో నరుల నమ్మకాలను నల్లిలానలిపేస్తూ
నాణ్యమైన నయవంచనలతో ఆత్మలను కోల్పోయిన
మహాత్ములే చాలా మంది......
ఆ.... ఆ.... వీళ్లంతా మహాత్ములే ....!!

– సోంపాక సీత, భద్రాచలం. 7702436964

రాత్రి

రాత్రి...
ఒక విశ్రాంతి గది
అలసిపోయిన దేహాలను
సేదతీర్చే చల్లని సత్రం

వెన్నెల దుప్పటిని
చల్లగా కప్పే శ్వేతవస్త్రం
కలలతీరాలకు తీసుకెళ్ళే
అజ్ఞాత వాసంతసమీరం

భారమైన బడలికల బరువును
సమస్యల సుడిగుండాలను
అమాంతం దూరం చేసి
ఆదుకునే ఆపన్నహస్తం

విరిగిన కలలకు
ఆశల తునకలకు
కాసింత ఆయువు పోసి
ఆసరానిచ్చే కలలసముద్రం
రేపటి ఊహలకు ఆశలను
తొడిగే స్వప్నసౌధం

రాత్రి...
జీవితవు కన్నీటి దుఃఖాన్ని
ఒంవుకునే అక్షయపాత్ర
అలలా పోటెత్తే సమస్యల్ని
నిశీథిలో జోకొట్టే చందమామ
నిత్య బతుకు పోరాటానికి



ఆశలసౌధాలను కట్టే ఊహలనిచ్చెన
కలల ఆలింగనాలతో
సాంత్వనపరిచే సమ్మోహనాస్త్రం

అవును....రాత్రి
పగలు తెగిన ఒంటరిపక్షి
ప్రపంచాన్ని ఒంటరిగా
ఏకాంతంగా కౌగిలించుకునే
అసలైన స్నేహహస్తం

– డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ 9032844017

నడిచి వచ్చిన సూర్యుడు

నిశ్శబ్దపు భావ సముద్రం నుండి
తొలి మబ్బులు కప్పుకున్న అక్షర సమూహం
నా హృదయ ద్వారాలను తెరిచి
అందులోకి సూర్యుడి కిరణాల్లా
చొచ్చుకుపోతున్నాయి
వెచ్చని అక్షర స్పర్శ
నా హృదయంలో
కళ్ళోళ పరుస్తూ నూతన ఆలోచనలకు
తెర లేపింది
ఆ ఆలోచనల నుండి నేను తేరుకున్నప్పుడు
జీవితం నిశ్శబ్దాన్ని ఛేదిస్తూనే వుంది
నేను ఉదయించే సూర్యుడి తొలికిరణాలను
ఎంతో హాయిగా ఆస్వాదిస్తున్నప్పుడు
ఆ సూర్యుడు నా వైపే తదేకంగా చూస్తూ
దోసిట్లోని అక్షరాలతో నా వైపే
కదులుతున్నాడు
బహుశా! అతని ఆకాంక్ష
ఈ ధరిత్రిపై నుండి అజ్ఞానాన్ని పారద్రోలి
జ్ఞాన వుష్ప వనాలను పెంపొందించడానికి
అకుంఠ దీక్షను చేపట్టాడేమో అనిపిస్తుంది
ఎందుకంటే ఈ ధరిత్రిపై ఎన్ని జ్ఞాన
కిరణాలు పరుచుకున్నా
విషమ భావధార కలిగిన మానవత్వం
అజ్ఞానాన్ని అందమైన రీతిలో నడిపిస్తూ
సమాజాన్ని అంధకారంలోకి నెట్టేస్తున్నారు
ఈ అజ్ఞాన అంధకారాన్ని పారద్రోలడానికేమో
అక్షర తేజస్సు నిండిన సూర్య కిరణాలతో
దోసిలి నిండా జ్ఞాన ప్రపంచాన్ని మోసుకుంటూ
నా వైపునకు సూర్యుడే నడిచి వస్తున్నాడు

– మహ్మద్ నసీరుద్దీన్, కరీంనగర్ 9440237804

మౌనం యుద్ధ వ్యూహం

ఒక మౌనం యుద్ధ వ్యూహం
ఇంకో మౌనం బుద్ధ ధ్యానం
ఒక మౌనం తీరని వేదన
ఇంకో మౌనం అంతః శోధన
ఒక మౌనం నిగ్రహ ప్రకటన
ఇంకో మౌనం నిరసన ఉద్ఘాటన
ఆగ్రహం పై పరిచిన ఆచ్ఛాదన
వినమ్రంగా దాగివున్న విస్ఫోటన

మిత్రమా,
మౌనం ముద్రల్ని ఛేదించడమంటే



మహా సముద్రాల్ని శోధించడమే
అర్థం కాని అర్థభాగమింకా
అంధకారంలో మిగిలే ఉంటుంది
అట్టడుగు పొరల్లో దాగే వుంటుంది.

– డా.డి.వి.జి.శంకరరావు, విజయనగరం, 9440836931

యువకవి బండారి రాజ్ కుమార్‌కు భారతీయ భాషా పరిషత్ యువ పురస్కారం



తెలంగాణ,వరంగల్ రూరల్ జిల్లా పాతమగ్దుంవురం గ్రామానికి చెందిన కవి బండారి రాజ్ కుమార్‌కు 2018 సంవత్సరానికి గాను కలక త్తా భారతీయ భాషా పరిషత్ యువవురస్కారాన్ని ప్రకటిం చింది. భారతీయ భాషల్లో సాహిత్యవికాసం, ప్రచుర ణ ల వ్యాప్తి కోసం 1975లో స్థాపించబడిన భారతీయ భాషా పరిషత్ ప్రతియేడు 4 భారతీయ భాషల్లో వురస్కా రాలను అందజేస్తుంది. ఈ నేపథ్యంలో 2018 యువవురస్కారానికి గాను యువకవి బండారి రాజ్ కుమార్‌ను ఎంపిక చేసినట్టు పరిషత్ అధ్య క్షులు డాకుసుమ కొమాని తెలియజేశారు. 2019,మార్చి 1516 తేదీలలో కలకత్తాలో జరిగే ప్రత్యేక కార్య క్రమంలో ముఖ్య అతిథి పశ్చిమ బెంగాల్ గవర్నర్ శ్రీ కేశరీనాథ్ త్రిపాఠిగారి చేతుల మీదుగా వురస్కార ప్రధానం జరుగుతుంది. వురస్కారం కింద రూ21,000/-(ఇరవై ఒక్క వేల రూపాయలు) నగదు, ప్రశంసాపత్రం, శాలువా ప్రధానం చేయబడతాయి. రంజని-కుందుర్తి,ఎక్స్ రే, రాధేయ, పానుగంటి,మహాత్మా జ్యోతిబా వూలే,తెలంగాణ ఆవిర్భావ వురస్కారాలు వరించిన రాజ్ కుమార్ గరికపోస, నిప్పుమెరికెలు,గోస,వెలుతురు గబ్బిలం మొదలగు కవితా సంపుటాలు ప్రచురించారు.

గోదారి నీటినురగల్ని తూనీగల్లా ఎగరేసి


పొద్దులాంటి వాక్యం కోసం/బతుకుగట్టు పొదవునా పయనం సాగిస్తోన్న కవి మెట్టానాగేశ్వరరావు. ఈ కవికి వాక్యమంటే, వెల్లువలో రోజంతా నిలబడి పట్టిన మట గుడసల వులుసు,కాలువ దాటించే తాటిదోనె, నీటిపిట్టకు రెక్కలు మొలిపించే సైకిల్ గీతం,ముళ్లకంచె మధ్యలోంచీ తలెత్తి నవ్వుతున్న కాకరనవ్వు,కాలదేహం మీద వుట్టుమచ్చ. ఈ వాక్యాలన్నీ ఇటీవల అతడు తీసుకువస్తోన్న మనిషాక పద్యం కవితాసంపుటిలోనివి. వుస్తకంలో 'అందరి బట్టల్ని కొంగరెక్కలను చేసే చాకలవ్వ' వుంది.'ఎర్రెర్రనివి ఎనిమిదేసి కళ్లేసుకుని, ముడత బట్టలను చలువజేసే 'ఇస్త్రీపెట్టె' వుంది. నల్లని మనసుల్ని మల్లెగా మార్చే 'నిప్పువూలు' (బొగ్గులు) వున్నాయి. పొలానికి వెళ్లేటవుడు,సూర్యుని వెంట నీడలా నాన్న వెనక నడిచి వెళ్లే 'బోడిమేక' లాంటి గతం తాలూకా జ్ఞాపకాలున్నాయి. సూర్యుడి కన్నా ముందే విశ్వాన్ని సైకిలెక్కించుకుని తిప్పే పేపరుబచ్చా'వున్నాడు. అమ్మ నిద్ర లేపినంత ప్రేమగా పొద్దుపొద్దున్నే వలచేతిని చాపి,గోదారికి మెలకువ రప్పించే జాలరివున్నాడు. కవి తిరిగిన కన్నావురం సంత ఎన్నో బతుకుచిత్రాల పాలవుంతగా (కవి చెప్పినట్టు) దృశ్యీకరణమై వుంది. ఇంకా పల్లెమంగలి,గొర్రెలకాపర్ల బతుకు, ఇటుక బట్టీ జీవితాలు, ఎర్కసు పిల్ల దీనస్థితి,వులివాగు,పడవపాడే పాట వుంది. తనచుట్టూ పల్లెజాగాలో కనబడ్డ ప్రతి బతుకుకీ కావ్య గౌరవాన్ని కల్పించాడు కవి మెట్టా. ఇవుడు ఈ బతుకుల్ని కవిత్వం చేసిన తీరుని గమనిద్దాం. కుమ్మరిని కవిత్వం చేస్తూ, అతడు నిలువెల్లా నడిచే మట్టినవ్వవుతాడు అనీ అతని చేతివేళ్ల నైవుణ్యాన్నిలా వర్ణిస్తాడు. ఏ దేవకన్య మెడను చూసొచ్చాడో/కూజా మెడలో దాన్ని దాచిపెట్టాడు/తొలి వూజ వినాయకుడితే అయ్యుంటుంది/ లేకపోతే కుండకంత లంబోదరం వచ్చేది కాదు(సారెమీద ప్రాణం, వుట:180) సరిపడే పోలికల్ని పట్టి తెచ్చి,కవితకు సౌరుని మేళవింవు జేస్తాడు. గోదారమ్మ గుర్తుగా కవితలో నదీ దేహానికి మురికిబొమ్మను అంటించవద్దంటాడు. నీళ్లకు కన్నీళ్లకు మధ్య రేఖలను గీస్తూ,నీళ్లమీద రాజకీయవుమంట బెట్టి, ప్రాంతాలమధ్య విద్వేషాలను రేవుతున్న నాయకుల్ని ఎద్దేవా జేస్తాడు. నది పక్కనే వుండి,నీళ్లను వ్యాపారం చేయడాన్ని నిరసిస్తాడు. మనిషి లోపల శుభ్రమైతేనే గోదావరి నీళ్లలో నిర్మలత చూడగలమంటాడు. మనిషితనంలో కాలుష్యాన్ని గోదారిసాక్షిగా ఎండగడతాడు. సమాజంలోని శ్రమబతుకుల్నే కాకుండా, తన జీవితంలోని ఎగుడుదిగుడుల్నీ, ఒడుదుడుకుల్నీ కవితల్లో చిత్రించాడు. వాటికి పెద్దపీట వేస్తూనే, కవిత్వాన్ని జాగ్రత్తగా రంగరించా డు. అప్పులదెయ్యం తమ అరెకరా పొలాన్ని ఎత్తుకుపో యాక, తన పొలంలో వున్న ఎత్తయిన తాడిచెట్టును ఎంత ఎత్తులో నిలిచి కావ్యం చేసాడో చూడండి. పగలు సూర్యుడికి చెమటలు పడితే/మా తాడి చెట్టాకులే విసనకర్రగా వాడుకునే వాడు/రాత్రివూట అందంకోసం చంద్రుడు/మా తాటికమ్మ దువ్వెనతో తలదువ్వుకునేవాడు/ నక్షత్రం ఏదైనా గాయపడితే/మా తాటిమొవ్వ దూదితోనే అద్దుకునేవి. (మా ఎత్తయిన తాడిచెట్టు, వుట:155)

– నాగిళ్లరమేష్

పుస్తకావిష్కరణ

అధ్యాపకుడు,యువకవి మెట్టానాగేశ్వరరావు రాసిన వచన కవితా సంవుటి మనిషాక పద్యం ఆవిష్కరణఅ 10, ఫిబ్రవరి,2019 తేదీన ఉదయం పదిగంటలకు పశ్చిమ గోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరణ జరుగుతుందని, మెట్టప్రాంత సాహితీసంగమం సంస్థ ప్రకటించింది. ఈకార్యక్రమానికి జి.లక్ష్మీనరసయ్య, కవియాకూబ్, కొప్పర్తి వెంకటరమణ మూర్తి, కొమ్మవరవు విల్సన్ రావు,అనిల్ డ్యానీ,ఇబ్రహీం నిర్గుణ్ ,శ్రీరామ్ వుప్పాల,తగుళ్లగోపాల్, నాగిళ్లరమేష్ వంటి కవిప్రముఖులు హాజరవుతున్నారని, ఇందులో భాగంగా ఊరూరా కవిసంగమం కార్యక్రమం కూడా జరుగుతున్నట్లు ఓ ప్రకటనలో తెలిపింది.

మంచు కురిసే వేళలో
ప్రేమ కథలకు ఆహ్వానం



భావుకతతో నిండిన రొమాంటిక్ వర్ణన మనల్ని అత్యంత ఆకర్షితులను చేస్తుంది. అందులోను ప్రేమ కథల్లో ఇలాంటి వర్ణన ఉంటే కథ చదువుతున్నప్పుడు మనం వేరే లోకంలో ఉన్నామా అనిపిస్తుంది. ఫిబ్రవరి అంటే ప్రేమికులకు ప్రత్యేకమైన మాసం ప్రతిరోజు ఒక పండుగ రోజే. ప్రతిలిపి ఈ మాసం మంచు కురిసే వేళలో అనే శీర్షికతో ప్రేమ కథలను ఆహ్వానిస్తున్నది. మీ జీవితంలో జరిగిన లేదా మీరు చూసిన లేదా మీరు ఊహించి రాసిన పర్వాలేదు. ప్రతి రచయిత ఐదు కథల వరకు పోటీకి సబ్మిట్ చేయవచ్చు. చివరితేది : మార్చ్-05-2019
వివరాలకు జాని తక్కెడశిల, ప్రతిలిపి తెలుగు విభాగం 7259511956 వారిని సంప్రదించవచ్చు.



యూఐడీఏఐకి బడ్జెట్‌లో తగ్గిన కేటాయింపులు

న్యూఢిల్లీ: ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్‌లో భారత విశిష్ట సంఖ్య ప్రాధికార సంస్థ(యూఐడీఏఐ)కు కేటాయింపులు తగ్గాయి. గతేడాదితో పోలిస్తే, 8.7శాతం తగ్గగా, మొత్తం రూ.1,227కోట్లు కేటాయించారు. 2018–19 సంవత్సరంలో ఈ మొత్తం రూ.1,345కోట్లుగా ఉండటం గమనార్హం. మార్చి 2019తో ముగిసే ఆర్థిక సంవత్సరానికి గానూ గత బడ్జెట్‌లో యూఐడీఏఐకి రూ.1,375కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించగా, సవరించిన అంచనాలతో రూ.1,345కోట్లు అందించారు. ఈ విషయమై యూఐడీఏఐ సీఈవో అజయ్ భూషణ్ మాట్లాడుతూ.. సంస్థ అవసరాల మేరకు నిధుల కేటాయింపు జరుగుతుందని, తదనుగుణంగా ఖర్చులుంటాయని తెలిపారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి సంబంధించి పాత హార్డ్‌వేర్ స్థానంలో కొత్తదాన్ని తీసుకురావడం, సరికొత్త ఆలోచనలు మొదలైన వాటికి నిధులు ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. అదే సమయంలో యూఐడీఏఐని ఎప్పటికప్పుడు అప్‌గ్రేడ్ చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. యూఐడీఏఐకి అవసరాలకు అనుగుణంగా ఆర్థికశాఖ నుంచి పూర్తి సహకారం ఉందని అజయ్ భూషణ్ పేర్కొన్నారు.

రైతన్నకు పెరగనున్న కేంద్ర సాయం

● పీఎం కిసాన్ సాయం మరింత పెరగొచ్చు ● రూ. 6 వేలే ఫైనల్ కాదు ● మరెన్నో సంక్షేమ కార్యక్రమాలు రెడీగా ఉన్నాయి ● రుణ మాఫీలపై కాంగ్రెస్ గొప్పలు ● కేంద్రం ఇచ్చే 60 శాతం నిధులతోనే ఏ పథకమైనా ● రాయితీలు, చౌక బియ్యానికి కేంద్ర నిధులే భరోసా ● ఇవేమీ కాంగ్రెస్‌కు కనిపించడం లేదు ● కేంద్రమంత్రి అరుణ్ జైట్లీ



న్యూఢిల్లీ: మధ్యంతర బడ్జెట్‌లో రైతులకు రోజుకు రూ.17లను మాత్రమే ఇచ్చారన్న కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ వ్యాఖ్యలను కేంద్ర మంత్రి అరుణ్ జైట్లీ తిప్పికొట్టారు. రాహుల్ పోటీ చేయబోయేది కళాశాల యూనియన్ ఎన్నికల్లో కాదని, జాతీయ ఎన్నికల్లో అన్న విషయం గుర్తు పెట్టుకోవాలని ఎద్దేవా చేశారు. చిన్న, సన్నకారు రైతులకు రానున్న రోజుల్లో ఇప్పుడు ప్రకటించిన నెలకు రూ.500 ఆర్థిక సాయం మరింత పెరగవచ్చని ఆయన అన్నారు. రైతుల ఆదాయం పెరిగేందుకు కేంద్రం అమలు చేస్తున్న పథకాలు దోహదపడతాయన్నారు. 12కోట్ల మంది రైతులకు సంవత్సరానికి రూ.6000 ఇవ్వడం, సొంత ఇంటిని కలను సాకారం చేయడం, ఉచిత వైద్యం, విద్యుత్, వంట గ్యాస్‌లను అందించడం, రాయితీ ధరకు ఆహార పదార్థాలను ఇవ్వడం లాంటివి రైతుల్లో ఉన్న అసహనాన్ని తొలగించి, వారి ఆర్థిక అభ్యున్నతికి తోడ్పాటునందిస్తాయని ఓ జాతీయ మీడియా సంస్థకు ఆదివారం ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పేర్కొన్నారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో ఆర్థిక మంత్రిగా పనిచేసిన చిదంబరం రూ.70,000 కోట్ల విలువైన రైతు రుణాలను మాఫీ చేశారని గొప్పలు చెప్పుకున్నారని మండిపడ్డారు. వాస్తవంగా కేవలం రూ.52,000 కోట్లను యూపీఏ ప్రభుత్వం మాఫీ చేసిందన్నారు. ఇందులో ఎక్కువ డబ్బు వర్తకులు, వ్యాపారులు జేబుల్లోకి వెళ్లిన విషయం కాగ్ నివేదికలో వెల్లడైందన్నారు. కానీ ఎన్డీయే ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృాద్ధికి లక్షల కోట్ల రూపాయలను వెచ్చిస్తోందన్నారు. రైతులకు పెట్టుబడి సాయాన్ని ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. కేంద్రం, రాష్ట్రాలు కో–ఆపరేటివ్ ఫెడరలిజం స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ఇప్పటికే కేంద్ర పథకాలు 60:40 నిష్పత్తిలో అమలవుతున్నాయని గుర్తు చేశారు. రైతులకు అభ్యున్నతికి ఎరువుల రాయితీ, చౌక ధరలకు బియ్యం పంపిణీ లాంటి పథకాలను కేంద్రం అమలు చేస్తున్నా ఇవేమి కాంగ్రెస్‌కు కనబడటం లేదని దుయ్యబట్టారు.

కేంద్రం ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్‌ని అకౌంట్ ఫర్ ఓట్‌గా అభివర్ణించిన మాజీ ఆర్థిక మంత్రి చిదంబరం వ్యాఖ్యలకు జైట్లీ బదులిచ్చారు. అధికారంలో ఎన్నో ఏళ్లున్న కాంగ్రెస్ దేశానికి చేసిందేమి లేదన్నారు. ఎన్నికల ముందు గరీబీ హటావో లాంటి నినాదాలనిచ్చిన కాంగ్రెస్ దేశంలో పేదరికాన్ని తగ్గించలేకపోయిందన్నారు. 2014లో భాజపా నేతృాఎత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యంగా గ్రామీణాభివృాఎద్ధి, రైతు ఆదాయం పెంచే దిశగా పనిచేస్తోందని జైట్లీ తెలిపారు.

చందా కొచర్‌పై మనీలాండరింగ్ కేసు

● ఆరోపణలు నమోదు చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ● రూ. 1,875 కోట్ల అక్రమాలు సాగాయి ● నిందితుల పేర్లన్నీ ప్రస్తావన ● త్వరలోనే సమన్లు జారీ చేయనున్న ఈడీ ● ఇప్పటికే కొచ్చర్ దంపతులతో పాటు ధూత్‌పైనా చార్జ్‌షీట్ ● రుణాల జారీ వెనుక క్విడ్ ప్రోకో



ముంబై : ఐసీఐసీఐ బ్యాంక్–వీడియోకాన్ రుణాల వ్యవహారం కేసులో ఐసీఐసీఐ బ్యాంక్ మాజీ చీఫ్ చందా కొచర్, ఆమె భర్త దీపక్ కొచర్, వీడియోకాన్ గ్రూప్ అధినేత వేణుగోపాల్ ధూత్ ఇతరులపై మనీల్యాండరింగ్ ఆరోపణలపై ఈడీ కేసు నమోదు చేసింది. ఐసీఐసీఐ బ్యాంక్–వీడియాకాన్ రుణం కేసులో రూ 1875 కోట్ల మేర అక్రమాలు జరిగినట్టు దర్యాప్తు సంస్థ ఆరోపిస్తోంది. ఈ కేసుకు సంబంధించి సీబీఐ ఫిర్యాదు ఆధారంగా మనీల్యాండరింగ్ చట్టం కింద ఆయా నిందితులను ప్రస్తావిస్తూ ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ (ఈసీఐఆర్)ను ఈడీ నమోదు చేసింది. కాగా, ఈడీ ఈసీఐఆర్ పోలీస్ ఎఫ్‌ఐఆర్‌తో సమానం. రుణ వ్యవహారంలో స్వీకరించిన ముడుపులు ఆస్తుల కొనుగోలుకు దారి మళ్లించారా అనే కోణంలో విచారణ సాగుతుందని ఈడీ అధికారులు వెల్లడించారు. ఈసీఐఆర్‌లో నిందితులకు త్వరలోనే ఈడీ సమన్లు జారీ చేయనుంది. ఇదే కేసులో సీబీఐ ఇప్పటికే చందా కొచర్ దంపతులతో పాటు వీడియాకాన్ చీఫ్ వేణుగోపాల్ ధూత్ ఇతరులపై చార్జిషీటు నమోదు చేసింది. ఈ కేసుకు సంబంధించి సీబీఐ కీలక సోదాలు, దాడులు చేపట్టింది. ఐసీఐసీఐ బ్యాంక్ వీడియోకాన్‌కు రుణాలు జారీ చేయడంలో క్విడ్‌ప్రోకో జరిగినట్టు దర్యాప్తు సంస్థలు ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే.

ఎయిర్‌సెల్ శివశంకరన్ ఆస్తులు అటాచ్: ఎయిర్‌సెల్ సంస్థ వ్యవస్థాపకుడు శివశంకరన్‌కు చెందిన చెన్నైలోని రూ.224 కోట్ల ఆస్తులను ఈడీ శనివారం అటాచ్ చేసింది. శివశంకరన్ కొంతకాలం క్రితం ఐడీబీఐ బ్యాంక్ నుంచి వ్యాపార నిమిత్తం రూ.600 కోట్ల అప్పు తీసుకున్నాడు. ఆ మొత్తాన్ని సొంత అప్పుల్ని తీర్చేందుకు వాడుకున్నాడు. వడ్డీ చెల్లించకపోవడంతో ఐడీబీఐ పలుమార్లు నోటీసులిచ్చింది. అసలు చెల్లించాలని ఒత్తిడి చేయగా శివశంకరన్ చేతులు ఎత్తేశాడు. ఈ వ్యవహారంపై విచారణ చేపట్టిన ఈడీ చెన్నైలో శివశంకరన్‌కు చెందిన రూ.224 కోట్ల విలువైన స్థిర, రూ.35 లక్షల చరాస్తులను అటాచ్ చేస్తున్నట్లు ప్రకటించింది.

డెబిట్ కార్డ్‌తో ప్రయోజనాలివే



న్యూఢల్లీ: చాలామందికి డెబిట్ కార్డు అంటే, బ్యాంక్ ఖాతాలోని నిల్వ ఆధారంగా ఏటీఎంలో నుంచి నగదు విత్ డ్రా చేసుకునేందుకు పనికొచ్చే కార్డు మాత్రమే. నిజానికి అది ఉద్దేశించింది దానికి మాత్రమే కాదు. ఓ డెబిట్ కార్డు నిజానికి కస్టమర్లకు కొనుగోళ్ళను ఎంతో సరళీకృతం చేస్తుంది. కిరాణా సరుకులు, మూవీ టికెట్లు, ట్రావెల్ టికెట్లు, హో మ్ డెలివరీ, ఫుడ్, మెంబర్ షిప్స్, ఎలక్ట్రానిక్స్‌రోజువారీగా అవసరమయ్యే ప్రతిదాని కోసం చెల్లించేందుకు డెబిట్ కార్డును ఉపయోగించుకోవచ్చు. బ్యాంక్ నుంచి డబ్బును అప్పుగా తీసుకునే క్రెడిట్ కార్డు మాదిరిగా గాకుండా, వ్యక్తిగతంగా, ఆన్‌లైన్ చెల్లింపులకు సంబంధించి సొంత బ్యాంకు ఖాతాలో నుంచి అమౌంట్ ను డిజిటల్ గా మీరు విత్ డ్రా చేసుకునేందుకు ఇది మీకు తోడ్పడుతుంది. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గణాంకాల ప్రకారం, దేశం లో 992.4 మిలియన్ల డెబిట్ కార్డ్స్ చలామణిలో ఉన్నాయి. అయితే వీటిలో 70 శాతం కార్డులను కేవలం ఏటీఎంలలో మాత్రమే ఉపయోగిస్తున్నా రు. అయితే మొదట డబ్బు డ్రా చేసి, ఆ తరువాత నగదు రూపంలో చెల్లించే బదులుగా, ఆ చెల్లింపులు చేసేందుకే డెబిట్ కార్డును ఉపయోగించుకోవచ్చు.

మహిళా రైడర్ల తొలి బ్యాచ్: మాక్సిస్ ఇండియా



న్యూఢిల్లీ: టైర్ల తయారీ సంస్థ మాక్సిస్ ఇండియా, ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న మోటార్ సైకిల్ రెంటల్ సేవల సంస్థ లెట్స్ రైడ్ సంయుక్తంగా ఓ కార్యక్రమం నిర్వహించి, 10 మంది మహిళా ఔత్సాహికులకు శిక్షణ ఇచ్చి వారిని ఉమెన్ రైడర్లుగా తీర్చిదిద్దింది. 'లైసెన్స్ టూ ఫ్రీడమ్' థీమ్‌తో మహిళలను ముందు నిలపాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని మాక్సిస ఇండియా మార్కెటింగ్, రిటైల్ సేల్స్ హెడ్ బింగ్ లిన్ వూ తెలిపారు. తమ వద్ద తొలి బ్యాచ్ శిక్షణను పూర్తి చేసుకున్న మహిళలకు ఆయన సర్టిఫికెట్లు అందించారు.

ఐఎన్‌ఎస్ మీడియా కేసులో మరిన్ని చిక్కుల్లో చిదంబరం



● సీబీఐ విచారణకు రంగం సిద్ధం ● ఎదుర్కోక తప్పనిసరి పరిస్థితి ● ఇప్పటికే కార్తి చిదంబరంపై ఆరోపణలు ● 2007లో నిధులు సకరించిన ఐఎన్‌ఎక్స్ మీడియా ● అప్పట్లో కేంద్రమంత్రిగా చిదంబరం

న్యూఢిల్లీ : కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి పి. చిదంబరం కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) విచారణను ఎదుర్కొనక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఆయనను ప్రశ్నించేందుకు సీబీఐకి కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ అనుమతి మంజూరు చేసింది. ఐఎన్‌ఎక్స్ మీడియా కేసులో ఆయనను ప్రశ్నించవలసి ఉందని, అనుమతించాలని సీబీఐ కోరిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఇప్పటికే చిదంబరం కుమారుడు కార్తి చిదంబరాన్ని సీబీఐ ప్రశ్నించి. ఆరోపణలు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఐఎన్‌ఎక్స్ మీడియా కేసులో పి. చిదంబరంను కస్టడీలోకి తీసుకుని విచారించవలసి ఉందని ఢిల్లీ హైకోర్టుకు ఈ నెల 25న సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తెలిపాయి. ఆయనను ఎయిర్‌సెల్ మ్యాక్సిస్ కేసులో ప్రశ్నించేందుకు సీబీఐకి కేంద్ర ప్రభుత్వం గతంలోనే అనుమతి ఇచ్చింది. యూపీయే ప్రభుత్వంలో పి. చిదంబరం ఆర్థిక మంత్రిగా పని చేసిన కాలంలో ఐఎన్‌ఎక్స్ మీడియాకు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల మండలి అనుమతులు లభించాయి. సుమారు రూ.305 కోట్ల మేరకు నిధులను 2007లో ఐఎన్‌ఎక్స్ మీడియా విదేశాల నుంచి స్వీకరించింది. ఇది అక్రమమని సీబీఐ 2017 మే 15న కేసు నమోదు చేసింది. ఈ మనీలాండరింగ్ కేసులో పీటర్ ముఖర్జియా, ఇంద్రాణీ ముఖర్జియా ప్రధాన నిందితులు. ఈ కంపెనీకి అనుమతుల జారీ విషయంలో కార్తి చిదంబరం ప్రమేయం కూడా ఉన్నట్లు సీబీఐ ఆరోపించింది. కార్తికి అడ్వాంటేజ్ స్ట్రాటజిక్ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌తో పరోక్ష సంబంధాలు ఉన్నాయని, ఈ కంపెనీతో ఐఎన్‌ఎక్స్ మీడియా రూ.10 లక్షలు లావాదేవీలు నిర్వహించిందని సీబీఐ ఆరోపించింది. మారిషస్ నుంచి పెట్టుబడులను పొందడానికి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల మండలి నిబంధనలను ఉల్లంఘించినట్లు ఐఎన్‌ఎక్స్ మీడియాపై ఆరోపణలు నమోదు చేసింది. దీనికి సంబంధించిన దర్యాప్తును తప్పించేందుకు తన పలుకుబడిని కార్తి చిదంబరం వినియోగించినట్లు ఆరోపించింది.

సాసకావా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

న్యూఢిల్లీ: ప్రముఖ సాసాకావా ఇండియా లెప్రసీ ఫౌండేషన్(ఎస్–ఐఎల్ఎఫ్) ఆధ్వర్యంలో యూత్ అగైనెస్ట్ లెప్రసీ కార్యక్రమాన్ని నేషనల్ యూత్ ఫెస్టివల్‌గా నిర్వహిస్తున్నట్లు తెలిపింది. యువతలో కుష్టువ్యాధిపై అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఢిల్లీలో జరిగిన ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా పలు కాలేజీలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. వీరికి కుష్టువ్యాధిపై అవగాహన కల్పించడంతోపాటు పలు అంశాలలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ రాజీవ్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాసాకావా ఇండియ లెప్రసీ ఫౌండేషన్ నిర్వహించిన కార్యక్రమానికి హాజరుకావడం ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంది. దేశంలోని యువత బాధ్యత వహిస్తూ లెప్రసీపై ప్రజలలో మరింతగా అవగాహన కల్పించాలని అన్నారు.

రూ. 5,000 కోట్లకు పైగా ఎఫ్‌పీఐలు వెనక్కి

న్యూఢిల్లీ: ఒక్క జనవరిలోనే భారత కాపిటల్ మార్కెట్ నుంచి విదేశీ ఫోర్ట్‌పోలియో ఇన్వెస్టర్లు రూ. 5,000 కోట్లను వెనక్కి తీసుకున్నారు. డిపాజిటర్ల దగ్గర ఉన్న సమాచారం మేరకు రూ. 5,264 కోట్లను ఈక్విటీ మార్కెట్ నుంచి, రూ. 97 కోట్లను డెట్ మార్కెట్ నుంచి వారు వెనక్కి తీసుకున్నారు. సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో విదేశీ ముదుపర్లు ఆచీతూచీ అడుగు వేస్తున్నారు. గడిచిన నవంబరు, డిసెంబరు నెలల్లో రూ. 17,000 కోట్లను విదేశీ ముదుపర్లు ఈక్విటీ, డెట్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టారు. అయితే అక్టోబరులో రికార్డు స్థాయిలో రూ. 38,900 కోట్ల ఎఫ్‌పీఐలను మార్కెట్ల నుంచి ఉపసంహరించుకున్నారు. ముడి చమురు ధరల్లో హెచ్చుతగ్గులు, డాలర్‌తో రూపాయి విలువ బలహీనపడటం, అమెరికా–చైనాల మధ్య కొనసాగుతున్నవాణిజ్య యుద్ధం లాంటి పరిణామాలు ఎఫ్‌పీఐల రాకపై ప్రభావం చూపుతున్నాయి.

ఫర్మింగ్టన్ నకిలీ యూనివర్శిటీ కేసు
అమెరికాకు నిరసన తెలిపిన భారత్

● నకిలీ యూనివర్శిటీలో చేరిన భారత విద్యార్థులు ● దాదాపు 129 మంది విద్యార్థులను నిర్బంధించిన అమెరికా ● నిరసన వ్యక్తం చేసిన భారత విదేశాంగ శాఖ



న్యూఢిల్లీ: దాదావు 129 మంది భారత విద్యార్థులను వీసా కుంభకోణంలో అమెరికా ప్రభుత్వం నిర్బంధించడం పట్ల భారత్ నిరసన వ్యక్తం చేసింది. ఈ మేరకు నిరసనతో కూడిన విన్నపాన్ని అమెరికా దౌత్యకార్యాలయానికి పంపింది. ఇబ్బందుల్లో ఉన్న తమ విద్యార్థులను రక్షించుకోవడమే తమ తక్షణ కర్తవ్యమని విదేశాంగ శాఖ మంత్రి సుష్మ స్వరాజ్ నేతృాఎత్వంలోని ప్రత్యేక బృాఎందం తెలిపింది. నకిలీ యూనివర్శిటీ ఉన్నది అమెరికా గడ్డపై అని, మోసపోయిన వారు తమ విద్యార్థులని చెప్పింది. విద్యార్థులను యూనివర్శిటీలో చేర్పించినవారే మోసగాళ్లని, తమ విద్యార్థులను మోసగాళ్లుగా చూడరాదని కోరింది. మోసం చేసిన వారిలా వీరిపై చర్యలు తీసుకోరాదని తెలిపింది. తమ విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని, వారి అంగీకారం లేకుండా బలవంతంగా స్వదేశానికి పంపవద్దని కోరింది.

ఫర్మింగ్టన్‌లో నమోదై ఉంటే.. వివరాలివ్వండి: మిచిగాన్‌లోని ఫర్మింగ్టన్ ఫేక్ యూనివర్సిటీ వ్యవహారంలో బాధితులుగా మారిన భారత విద్యార్థులను బయటకు తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అమెరికన్ తెలుగు అసోషియేషన్ వెల్లడించింది. ఈ ఉదంతంలో అరెస్టయిన విద్యార్థుల వివరాల కోసం భారత ఎంబసీ అధికారులు వాషింగ్టన్ డీసీ, అట్లాంటాలోని ఆటా సాయం తీసుకున్నారని తెలిపారు. ఒకవేళ విద్యార్థులు ఫర్మింగ్టన్ యూనివర్సిటీలో నమోదై ఉండి.. వారి ఆచూకీ తెలియక పోయినా ఈమెయిల్ ద్వారా ఎంబసీ అధికారులకు పంపొచ్చని పేర్కొన్నారు.



విస్తరణ ప్రణాళికల్లో కార్జ్




హైదరాబాద్: విస్తరణ, అభివృద్ధి ప్రణాళికల్లో భాగంగా హైదరాబాద్‌లో మరో ఫోఫో సెంటర్‌ను ప్రారంభించినట్టు కార్ల మరమ్మతులు, నిర్వహణా సేవల సంస్థ కార్జ్ వెల్లడించింది. మలక్‌పేట ప్రాంతంలో ఈ కొత్త కేంద్రాన్ని ఏర్పాటు చేశామని సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. కెనారాబ్యాంక్ చీఫ్ మేనేజర్ బీ శ్రీనివాసమూర్తి, కార్జ్ వ్యవస్థాపక ఎండీ దేనేపూడి వేణు, జీఎం జీ సురేంద్రలు ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. ఇక్కడ 180 రకాల కార్లకు కావాల్సిన సేవలందుతాయని ఆయన తెలిపారు. ఇక్కడ పనిచేసే టెక్నీషియన్స్ పూర్తి నైపుణ్యతను సంపాదించుకున్నవారని అన్నారు.

కుంభమేళాలో హెచ్ఐఎల్ వాటర్ కియోస్క్

అలహాబాద్: ప్రయాగలో జరుగుతున్న కుంభమేళాలో భక్తులకు మంచినీటిని అందించేందుకు పలు వాటర్ కియాస్క్‌లను ఏర్పాటు చేశామని హెచ్ఐఎల్ పేర్కొంది. తామందిస్తున్న రూఫింగ్ సోల్యూషన్ బ్రాండ్ చార్మినార్ పేరిట ఇవి భక్తులను అనుక్షణం సేవలందిస్తున్నాయని సంస్థ ఎండీ ధీరుప్ రాయ్ చౌదరి తెలిపారు. మార్చి 4 వరకూ జరిగే కుంభమేళాకు సుమారు 15 కోట్ల మంది ప్రజలు హాజరుకానుండగా, వీరికి సురక్షిత మ,చినీటిని అందించాలన్న నిర్ణయంతో వీటిని ఏర్పాటు చేశామని ఆయన అన్నారు.

పెరుగుతున్న ఆన్‌లైన్ అభ్యాసం: పియర్సన్



న్యూఢిల్లీ: విద్యార్థి దశను దాటిన తరువాత వివిధ పాఠ్యాంశాలను తెలుసుకోవాలని, ఉన్నత చదువులను చదవాలని భావిస్తున్న వారిలో అత్యధికులు ఆన్‌లైన్ విద్యా విధానాన్ని ఇష్టపడుతున్నారని పియర్సన్ నిర్వహించిన తాజా అధ్యయనం తెలిపింది. 66 శాతం మంది అడల్ట్ లెర్నర్లు ఇంటర్నెట్ మాధ్యమంగా చదువుకోవాలని అనుకుంటున్నారని పియర్సన్ ప్రొఫెషనల్ ప్రోగ్రామ్స్ వైస్ ప్రెసిడెంట్ వరుణ్ ధమీజా తెలిపారు. 18 నుంచి 65 సంవత్సరాల మధ్య వయస్కులను భాగం చేస్తూ, ఇండియా, ఆస్ట్రేలియా, మలేషియా, యూఏఈ, యూకే దేశాల్లో సర్వే నిర్వహించామని అన్నారు. ఇండియాలో 27 శాతం మంది లెర్నర్స్ షార్ట్ టర్మ్ కోర్సుల నిమిత్తం ఆన్ లైన్ పాఠాలనే నమ్ముకుని ఉన్నారని తెలిపారు.

స్మార్ట్‌ఫోన్లలో సీఎన్ వాచ్ అండ్ ప్లే



హైదరాబాద్: అన్ని రకాల ఆండ్రాయిడ్, ఐఫోన్ ఆపరేటింగ్ సిస్టమ్స్ ఆధారిత స్మార్ట్‌ఫోన్లలో పనిచేసేలా ఓ ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తెచ్చినట్టు కార్టూన్ నెట్‌వర్క్ ప్రకటించింది. వాచ్ అండ్ ప్లే కాన్సెప్ట్‌పై దీన్ని తయారు చేశామని, చిన్నారులను అలరించిన అన్ని కార్టూన్ కేరెక్టర్లు, వాటి వివరాలు, ఫన్ గేమ్స్, వీడియోలుంటాయని టర్నర్ ఇండియా ఎండీ సిద్ధార్థ్ జైన్ తెలిపారు. కార్టూన్ నెట్‌వర్క్‌ను ఇష్టపడిన ప్రతిఒక్కరికీ ఇది నచ్చుతుందని అన్నారు. ఈ యాప్ చిన్నారులు వాడటంలో ఏ విధమైన ఇబ్బందీ లేకుండా తయారు చేశామని అన్నారు.

అభివృద్ధి బాటలో ఎంఆర్‌ఎఫ్ మజిల్ జోన్



హైదరాబాద్: ఇండియాలో టైర్లను అత్యధికంగా తయారు చేస్తున్న ఎంఆర్‌ఎఫ్, తమ ఆరవ మజిల్‌జోన్‌ను తెలంగాణలో ప్రారంభించింది. ఎంఆర్‌ఎఫ్ మజిల్ జోన్‌ను కొత్తూరు వద్ద ప్రారంభించామని, ఇక్కడ వాహనాల టైర్లకు కావాల్సిన పూర్తి సేవలు అందుతాయని సంస్థ తెలిపింది. వీల్ అలైన్‌మెంట్, వీల్ బ్యాలెన్సింగ్, ఆటోమేటిక్ టైర్ ఫిట్‌మెంట్ తదితర సేవలను కస్టమర్లు పొందవచ్చని సంస్థ తెలిపింది. ట్యూబ్‌లెస్ టైర్ల మరమ్మతులు నైట్రోజన్‌ను టైర్లలో నింపడం వంటి సేవలనూ అందిస్తామని వెల్లడించింది.

విదేశీ విద్యపై యువత మక్కువ



హైదరాబాద్: ఉన్నత విద్యను పొందాలని భావిస్తున్న నటితరం యువత విదేశాలకు వెళ్లేందుకు ఉవ్విళ్లూరుతోంది. నగరంలో ఎక్సెల్లా ఎడ్యుకేషన్ గ్రూప్ ఆధ్వర్యంలో విదేశాల్లో విద్యపై తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం జరుగగా, పెద్దఎత్తున విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. వివిధ దేశాల్లోని యూనివర్శిటీలు, కోర్సుల గురించి, అక్కడి చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహించినట్టు ఎక్సెల్లా చైర్మన్ ఏ అరవింద్ తెలిపారు. అమెరికా, స్విట్జర్లాండ్, సొవేనియా, కెనడా వంటి దేశాల ప్రతినిధులు హాజరయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ స్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సుష్మాజీ నా బిడ్డను కాపాడండి

హైదరాబాద్: ఒమన్‌లో చిక్కుకున్న తన కుమార్తెను కాపాడాలంటూ హైదరాబాద్‌కు చెందిన ఓ మహిళ విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్‌ను కోరారు. ఉద్యోగం నిమిత్తం ఒమన్ వెళ్లిన తన కుమార్తె ఉచ్చులో చిక్కుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌కు చెందిన షహీదా బేగం అనే మధ్యవర్తి ద్వారా తన కూతరు ఒమన్‌కు వెళ్లిందని తెలిపారు. బాధితురాలి తల్లి రషీదా బేగం మాట్లాడుతూ.. మధ్యవర్తిపై నమ్మకంతో నా కుమార్తెను గత డిసెంబరు 9న ఒమన్‌కు పంపాను. కానీ అక్కడికి చేరుకున్న తరవాత ఆమెను ఓ కార్యాలయంలో బంధించారు. వీలైనంత త్వరగా మధ్యవర్తుల చెర విడిపించాలంటూ రషీదా.. సుష్మా స్వరాజ్‌ను కోరారు.

మట్టి అంటకుండా బ్యాంకును దోచేయాలనుకున్నారు... చివరికి మట్టే కొంప ముంచింది

ఫ్లోరిడా : చేతికి మట్టి అంటుకోకుండా బ్యాంకును దోచేయాలని ఓ దొంగల ముఠా ప్లాన్ చేసింది. తుపాకులతో బ్యాంకులోకి వెళ్లడం, వాటిని చూపించి బ్యాంకు సిబ్బందిని బెదిరించడం... ఇదంతా పెద్ద ప్రహసనమని భావించిన దొంగలు రోడ్డు కింది నుంచి బ్యాంకు వరకు సొరంగం తవ్వేశారు. అయితే, దురదృష్టం వారి ప్రయత్నాన్ని అడ్డుకుంది. అమెరికాలోని ఫ్లోరిడాలో జరిగిందీ ఘటన. రోడ్డుకు ఆ వైపున ఉన్న బ్యాంకుకు ఈ వైపు నుంచి రోడ్డు కిందగా సొరంగం తవ్వడం మొదలుపెట్టిన దొంగలు ఎట్టకేలకు దానిని పూర్తి చేశారు. బ్యాంకు వరకు సొరంగాన్ని తవ్వేసిన

- బ్యాంకు దోపిడీకి రోడ్డు కింది నుంచి సొరంగం
- రోడ్డు కుంగడంతో విషయం వెలుగులోకి
- అమెరికాలోని ఫ్లోరిడాలో ఘటన

దొంగలు బ్యాంకును దోచుకునేందుకు పక్కా ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. సరిగ్గా అప్పుడే జరగరానిది జరిగింది. రోడ్డు మీది నుంచి ఓ భారీ వాహనం వెళ్లడంతో రోడ్డు కుంగింది. సమాచారం అందుకున్న మునిసిపల్ సిబ్బంది గుంతను పూడ్చే పనులు చేపట్టారు. అయితే, ఎంత మట్టి వేస్తున్నా గుంత పూడకపోవడంతో అనుమానం వచ్చి పరిశీలించగా సొరంగం కనిపించింది. వెంటనే వారు పోలీసులకు సమాచారం అందించారు. వారు వచ్చి పరిశీలించి ఆశ్చర్యపోయారు. సొరంగం బ్యాంకు వరకు వెళ్లి ఆగిపోవడంతో అది దొంగల పనేనని నిర్ధారించారు. గుర్తు తెలియని వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు...



పండగలా పసుపు-కుంకుమ

- చరిత్రలో ఎన్నడూలేని విధంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు
- ఆడపడుచులకు రూ.405.30 కోట్లు పసుపు- కుంకుమ కానుక
- సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందే ఎన్టీఆర్

నెల్లూరు, సూర్య ప్రతినిధి : మనుబోలులో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, ఆడపడుచులకు పసువు-కుంకుమ కానుకలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సోమిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో చరిత్రలో ఎన్నడూలేని విధంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతు న్నాయన్నారు. జిల్లాలో ఆడపడుచులకు రూ.405.30 కోట్లు పసువు- కుంకుమ కానుక అందజేస్తున్నామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో 49,636 మందికి 49.63 కోట్లు అందిస్తున్నామన్నారు. ఇంకా ఆన్ లైన్ లో నమోదు ప్రక్రియ కొనసాగుతున్నందున మరో రెండు మూడు కోట్లు కూడా పెరగనుందన్నారు.



ఎన్టీఆర్ భరోసా పింఛన్లు జిల్లాలో రూ.95.33 కోట్లు, సర్వేపల్లి నియోజకవర్గంలో రూ.9.84 కోట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతిపక్ష పార్టీ పత్రికలో వస్తున్న వార్తలను నమ్మవద్దన్నారు. పసువు-కుంకుమ కానుకగా ఇస్తున్న నగదులో ఒక్క రూపాయి కూడా తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందే ఎన్టీఆర్ ఒకరిని చూసి కాపీ కొట్టాల్సిన అవసరం టీడీపీ ప్రభుత్వానికి లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం రూ.200 లెక్కన 9 లక్షల మందికి పింఛన్ ఇస్తుంటే, మన సీఎం చంద్రబాబు నాయుడు 54 లక్షల మందికి రూ.2 వేలు, రూ.3 వేలు లెక్కన అందజేస్తున్నారన్నారు. పేద ప్రజలతో పాటు రైతుల శ్రేయస్సే లక్ష్యంగా చంద్రబాబు నాయుడి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఆక్వా విద్యుత్ చార్జీలను రూ.2కి తగ్గించామన్నారు. మనుబోలు మండల రైతుల పాతికేళ్ల కల అయిన దేగపూడి-బండేపల్లి లింక్ కెనాల్ టెండర్ ప్రక్రియ పూర్తయిందన్నారు. ఎవరెంత గీ పెట్టినా, ఇరిగేషన్ కార్యాలయాలకు వెళ్లి డ్రామాలేసినా బండేపల్లి కాలువ పనులు ఆగబోవు అన్నారు. నేను ఏదేని ఒక పనికి పూనుకుంటే సాధించేవరకు వదలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.

బీహార్‌లో ఘోర రైలు ప్రమాదం



పాట్నా : బీహార్‌లో ఘోర రైలు ప్రమాదం జరిగింది. జోగ్బానీ-ఢిల్లీలోని ఆనంద్ విహార్ టెర్మినల్ మధ్య నడిచే సీమాంచల్ ఎక్స్‌ప్రెస్ ఆదివారం తెల్లవారు జామున 3.52 గంటలకు వైశాలిలో పట్టాలు తప్పింది. మొత్తం 9 కోచ్‌లు పట్టాలు తప్పాయి. ఈ ఘటనలో ఇప్పటి వరకు ఆరుగురు ప్రాణాలు కోల్పోగా, మరి14 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద ఘటన జరిగిన వెంటనే సహాయక బృందాలు ఘటన స్థలానికి చేరుకుని బోగీల్లో చిక్కుకున్న వారిని రక్షించాయి. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. సీమాంచల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి గురైందని, 9 బోగీలు పట్టాలు తప్పాయని రైల్వే శాఖ మంత్రి పీయూష్ గోయల్ ట్వీట్ చేశారు.

సహాయక చర్యలు కొనసాగుతున్నట్టు తెలిపారు. పట్టాలు తప్పిన తొమ్మిది కోచ్‌లలో మూడు స్లీపర్ కోచ్‌లు, ఒక జనరల్ బోగీ, ఒక ఏసీ కోచ్, ఉన్నట్టు రైల్వే అధికార ప్రతినిధి రాజేశ్ కుమార్ తెలిపారు. సమీపంలోని పట్టణాల నుంచి వైద్యులను ఘటన స్థలానికి పంపినట్టు పేర్కొన్నారు.

యోగి ర్యాలీకి దీదీ బ్రేక్



లక్నో : పశ్చిమ బెంగా ల్‌లో ఉత్తర ప్రదేశ్ ముఖ్య మంత్రి యోగి ఆదిత్య నాథ్ ర్యాలీకి ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే బెంగాల్ ప్రభుత్వం అనుమతి నిరాకరించిందని యూపీ సీఎం కార్యాలయం పేర్కొంది. పశ్చిమ బెంగాల్ లోని వెస్ట్ దినాజ్‌పూర్‌లో ఆదివారం యోగి ఆదిత్యనాథ్ ర్యాలీని ఉద్దేశించి ప్రసంగించాల్సి ఉంది. పశ్చిమ బెంగాల్‌లో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ హెలికాప్టర్ ల్యాండయ్యేందుకు సైతం మమతా బెనర్జీ ప్రభుత్వం అనుమతి నిరాకరించిందని, ఇది ప్రజల్లో ఆయనకు ఉన్న ప్రతిష్ఠకు సంకేతమని యూపీ సీఎం సమాచార సలహాదారు మృత్యుంజయ్ కుమార్ అన్నారు. కాగా, బలూర్‌ఘట్ ఎయిర్‌పోర్ట్‌లో యోగి చాపర్‌కు అనుమతి నిరాకరించినందుకు నిరసనగా దినాజ్‌పూర్‌లో జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం వద్ద బీజేపీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసనలకు దిగారు. యోగి విమానం ల్యాండయ్యేందుకు అనుమతి నిరాకరణపై జిల్లా మేజిస్ట్రేట్ సరైన వివరణ ఇవ్వలేకపోయారని బీజేపీ నేతలు మండిపడ్డారు. మరో వైపు ఇటీవల పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ చీఫ్ అమిత్ షా హెలికాప్టర్ ల్యాండింగ్‌కు సైతం అధికారులు తొలుత అనుమతి నిరాకరించిన సంగతి తెలిసిందే.

ఇంజెక్షన్ చేసి జయరాం హత్య



- హైదరాబాద్‌లోనే హత్యకు కుట్ర?
- కుక్కలను చంపడానికి వాడే ఇంజెక్షన్ ఇచ్చి హత్య
- శిఖా చౌదరికి చాలా మందితో సంబంధాలు : నిందుతుడు రాకేష్‌రెడ్డి
- ఓ యాంకర్ ద్వారా జయరామ్‌ను తన ఇంటి కి పిలిపించానని పోలీసుల విచారణలో వెల్లడి
- జయరామ్‌తో నాకు వివాహేతర సంబంధం ఉన్నమాట వాస్తవమే : శిఖా చౌదరి

హైదరాబాద్,సూర్యబ్యూరో: కోస్టల్ బ్యాంక్ డైరెక్టర్ చిగురుపాటి జయరాం హత్య కేసు కీలక మలుపు తిరిగింది. ఇంజెక్షన్ చేసి జయరాంను హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. ఆర్థిక లావాదేవీల్లో విభేదాలే హత్యకు కారణమని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. జయరాం హత్య హైదరాబాద్‌లోనే జరిగినట్లు అనుమానిస్తున్నారు. జయరాం హత్య కేసులో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. కుక్కలను చంపడానికి వాడే ఇంజెక్షన్ ఇచ్చి జయరాంను హత్య చేసినట్లు గుర్తించారు. ఇంజెక్షన్ ప్రభావంతో 10 నిమిషాల్లోనే ఆయన శరీరం విషపూరితమైనట్లు సమాచారం. మృతదేహం గుర్తించడానికి 24 గంటల ముందే హత్య జరిగినట్లు అనుమానిస్తున్నారు. హత్య కేసులో జయరాం మేనకోడలు శిఖా చౌదరి, ఆమె మిత్రుడిని పోలీసులు ప్రశ్నిస్తున్నారు. జయరాం హత్య, ఆర్థిక వివాదాలు, నగదు బదిలీ హైదరాబాద్‌లోనే జరిగినట్లు సమాచారం. ఈ కేసు కృష్ణా జిల్లా నుంచి హైదరాబాద్ బదిలీ అయ్యే అవకాశం ఉన్నట్లు కూడా తెలుస్తోంది. గతనెల 31న రాత్రి కృష్ణాజిల్లా నందిగామ సమీపంలో కారులో జయరాం మృతిచెందినట్లు పోలీసులు గుర్తించిన విషయం విదితమే. అక్కడ లభించిన ఆధారాలు, పోస్టుమార్టం ప్రాథమిక నివేదిక ఆధారంగా హత్యగా తేల్చారు. ఊపిరాడకుండా చేసి జయరాంను హత్య చేసినట్లు, విషప్రయోగం జరిపినట్లు తేలింది. జయరామ్‌ను ముందుగానే హత్యచేసి కారులో తరలించినట్లు స్పష్టమవుతోంది. పారిశ్రామిక వేత్త జయరామ్ హత్య కేసులో నిందితుడు రాకేష్‌రెడ్డి పోలీసులు విచారణలో నమ్మలేని నిజాలు వెల్లడించాడు. జయరామ్ హత్య కేసులో కొత్త కోణం వెలుగు చూసింది. పోలీసుల విచారణలో నిజాలు వెల్లడవుతున్నాయి. ఓ యాంకర్ ద్వారా జయరామ్‌ను తన ఇంటి వద్దకే పిలిపించానని పోలీసుల విచారణలో రాకేష్‌రెడ్డి చెప్పినట్లు వినికిడి. డబ్బు విషయమై రాకేష్, జయరామ్ మధ్య వివాదం నెలకొందని, తన ఇంటిలోనే జయరామ్‌ను చంపేశానని రాకేష్‌రెడ్డి విచారణలో చెప్పినట్లు తెలుస్తోంది. తనతో పాటు ఇంట్లో ఉన్న సహాయకుల హస్తం నిందితుడు పోలీసులకు చెప్పినట్లు సమాచారం. శిఖా చౌదరితో గతంలో డేటింగ్ చేసిన విషయాన్ని రాకేష్ విచారణలో అంగీకరించినట్లు తెలుస్తోంది. పెళ్లి వరకు ఇరువురి మధ్య సంబంధం వెళ్లిందని, శిఖాచౌదరికి చాలా మందితో సంబంధాలు ఉన్నాయని విచారణలో పలు విషయాలు తెలిపినట్లు సమాచారం. ఈ విషయాన్ని తెలుసుకుని పెళ్లికి నిరాకరించానని రాకేష్‌రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది. హత్యలో శిఖా పాత్ర గురించి రాకేష్‌ను పోలీసులు ఆరా తీశారు. ఇంకా పోలీసుల అదుపులోనే శిఖాచౌదరి ఉంది. రాకేష్‌రెడ్డిని రహస్య ప్రదేశంలో పోలీసులు విచారిస్తున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో హత్య చేసి మృతదేహాన్ని కృష్ణా జిల్లాలో పడేయడం గురించి పోలీసులు ఆరా తీస్తున్నారు. జయరామ్‌కు ఫోన్ చేసిన యాంకర్‌ను కూడా అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు.జయరామ్‌తో తనకు వివాహేతర సంబంధం ఉన్నమాట వాస్తవమేనని శిఖా చౌదరి వెల్లడించిన విషయం తెలిసిందే. రాకేష్‌రెడ్డితో తనకు ఓ విల్లా విషయంలో గొడవ ఉందని ఆమె తెలిపింది. అయితే జయరామ్‌ను రాకేష్ చంపుతాడని అనుకోలేదన్నారు.

చెక్ పవర్ మొత్తం జయరామ్ భార్య పద్మజ పేరుతో ఉందని, పోలీసుల విచారణలో శిఖాచౌదరి వెల్లడించింది. జయరామ్ హత్య కేసులో పోలీసులు కీలక చిక్కుముడులు వీడుతున్న విషయం తెలిసిందే. హత్యకు సూత్రధారి, పాత్రధారి ఆయన మేనకోడలు శిఖా చౌదరి అని నిర్ధారణకు పోలీసులు వచ్చారు. కాల్‌డేటాను విశ్లేషించిన పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. శిఖాతోపాటు ఆమె సోదరి మనీషా, శిఖా బాయ్‌ఫ్రెండ్ రాకేశ్ రెడ్డి స్నేహితుడు శ్రీకాంత్ రెడ్డిని కూడా విచారిస్తున్నారని తెలుస్తోంది.

'పెళ్లికి బందోబస్తు కల్పించండి'



చెన్నై : తమ ఇంట పెళ్లికి పోలీస్ బందోబస్తు కల్పించాలని నటుడు రజనీకాంత్ కుటుంబం పోలీసులకు వినతిపత్రాన్ని అందజేసింది. రజనీ రెండవ కూతురు సౌందర్య రెండో పెళ్లికు సిద్ధమైన విషయం తెలిసిందే. ఆమెకు నటుడు, వ్యాపారవేత్త విశాఖన్‌కు మధ్య ప్రేమ పెళ్లికి దారి తీసింది. విశాఖన్ ప్రముఖ వ్యాపారవేత్త వణంగాముడి కుమారుడు. ఆయన మొదటి భార్య నుంచి విడాకులు పొందారు. 'వంజగ ఉలగం' చిత్రంలో ఆయన నటించారు. కాగా విశాఖన్, సౌందర్య ప్రేమకు ఇరు కుటుంబ పెద్దలు ఒప్పుకోవడంతో పెళ్లి నిశ్చయమైంది.

ఈ నెల 10, 11 తేదీల్లో పోయెస్ గార్డెన్‌లోని రజనీకాంత్ ఇంటి వద్ద వీరి వివాహం, రిసెప్షన్ జరగనున్నాయి.

దీంతో శుక్రవారం రజనీకాంత్ సతీమణి తేనాంపేట పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తమ కూతురు పెళ్లికి పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరు కానున్నారని, పోలీస్ బందోబస్తు కల్పించాలని వినతిపత్రాన్ని అందజేశారు.

148 బాలికలను అక్రమ రవాణా చేస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న పోలీసులు

ఇంఫాల్ : 148 మంది బాలికలను అక్రమ రవాణా చేస్తుండగా ప్రత్యేక రైడ్ నిర్వహించి పోలీసులు కాపాడిన దారుణ ఘటన మణిపూర్‌లో వెలుగు చూసింది. టెంనౌపాల్ ప్రాంతం నుంచి బాలికలను అక్రమ రవాణా చేస్తుండగా గుర్తించి కాపాడినట్లు పోలీసులు తెలిపారు. ఆ ప్రాంతంలో ఇంత పెద్ద ఆపరేషన్ జరగడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. ఇలాంటి ఆపరేషన్లు కొన్ని ఎన్జీవోల సాయంతో చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

ముక్కులో పైప్ పెట్టుకుని అసెంబ్లీకి వెళ్లవద్దు

- పారికర్‌పై కాంగ్రెస్ తీవ్ర వ్యాఖ్యలు
- గౌరవంగా పదవి నుంచి తప్పుకోండి



పణజి : గోవా ముఖ్యమంత్రి మనోహర్ పారికర్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యే రెజినాల్డో లారెస్కో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ముక్కులో పైప్ పెట్టుకుని అసెంబ్లీకి రావడం బాగుండలేదని, అది మీకు సూట్ కాలేదని చెప్పారు. ఇకనైనా సీఎం పదవి నుంచి గౌరవంగా తప్పుకోవాలని, ఆరోగ్యంపై దృష్టి సారిస్తే బాగుంటుందని సూచించారు. ఈ నేపథ్యంలో రెజినాల్డో వ్యాఖ్యలపై భారతీయ జనతా పార్టీ మండిపడింది. గోవాలో ప్రభుత్వం సజావుగా సాగుతుండడాన్ని చూసి కాంగ్రెస్ ఓర్వలేకపోతోందని, అందుకే మైండ్ గేమ్‌కు దిగుతోందని విమర్శించింది. ముక్కులో పైప్‌తోనే గోవా అసెంబ్లీలో పారికర్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఆర్థిక శాఖను కూడా పారికర్ తన వద్దే ఉంచుకున్నారు. మరో వైపు, క్లోమ సంబంధిత వ్యాధితో పారికర్ బాధ పడుతున్నారు. న్యూయార్క్, ఢిల్లీ, ముంబయి, గోవాల్లో ఆయన చికిత్స తీసుకున్నారు.


మొదటి పేజీ తరువాయి

అత్యంత ఆధునికం

ఉద్యోగులకు ఉచిత వసతి, రవాణా సౌకర్యం కల్పిస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. అభివృద్ధికి ప్రజలంతా సహకరిస్తున్నారని తెలిపారు. అమరావతి నిర్మాణంలో హైకోర్టు భవన నిర్మాణం ప్రధాన ఘట్టమన్నారు. రాష్ట్ర విభజన నాటి నుంచి ఏపీకి ఎన్నో అవాంతరాలు ఎదురయ్యాయని, విభజన చట్టంలో హోదా ఇస్తామని చెప్పారు. కానీ ఇవ్వలేదని సీఎం దుయ్యబట్టారు. రాజధానికి భూములిచ్చి సహకరించిన రైతులకు ఈ సందర్భంగా చంద్రబాబు కతజ్ఞతలు తెలిపారు. రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి 34 వేల ఎకరాల భూమి త్యాగం చేశారని కొనియాడారు. రైతుల త్యాగాలు వథా కాకుండా అద్భుతమైన నగరాన్ని నిర్మిస్తున్నామని, అమరావతిని టాప్-5 నగరాలలో ఒకటిగా తీర్చిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. అమరావతిలో నిర్మించే 9 నగరాలలో న్యాయనగరం కూడా ఒకటని, న్యాయనగరంలో న్యాయాధికారులు, సిబ్బందికి అవసరమైన వసతులు కల్పిస్తామని సీఎం తెలిపారు. కోర్టుల్లో 1.70 లక్షల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, కేసులు వేగవంతంగా పూర్తి చేసేందుకు, అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం అమలు చేస్తామన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో అవినీతిని నిర్మూలిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అమరావతిలో నల్సార్ యూనివర్సిటీ ఏర్పాటుకు సహకరించాలని చంద్రబాబు కోరారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు జడ్జీలు ఎన్వీ.రమణ, ఆర్.సుభాష్‌రెడ్డి, ఎల్.నాగేశ్వరరావు, ఏపీ, తెలంగాణ హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు పి.ప్రవీణ్ కుమార్, టీబీ.రాధాకష్ణ తో పాటు పలువురు న్యాయమూర్తులు, ఏపీ శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాదరావు, మంత్రులు పి.నారాయణ, కొల్లు రవీంద్ర, దేవినేని ఉమమహేశ్వరావు, ఎం.పి. కనకమేడల రవీంద్ర కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర పునేఠ, డీజీపీ ఆర్.పి.ఠాకూర్, సీఆర్డీయే ముఖ్య కార్యదర్శి అజయ్‌జైన్, గుంటూరు జిల్లా కలెక్టర్ కోన శశిధర్, విజయవాడ, గుంటూరు జిల్లాల న్యాయవాదులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.



దేశానికి మళ్లీ నేనే ప్రధాని



శ్రీనగర్ : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధిస్తుందని, ప్రధానిగా మరోసారి తానే బాధ్యతలను చేపట్టబోతున్నానని నరేంద్ర మోడీ ధీమా వ్యక్తం చేశారు. మోడీ జమ్ము కాశ్మీర్‌లో ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా లేహ్‌లో మోడీ మాట్లాడుతూ, తన చేతుల మీదుగా ఈరోజు కొన్ని ప్రాజెక్టులకు శంకుస్థాపనలు జరిగాయని, వాటి ప్రారంభోత్సవాలను కూడా తానే చేస్తానని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో జమ్ము కాశ్మీర్ పూర్తిగా నిరాదరణకు గురైందని తెలిపారు. బీజేపీ పాలనలో అభివృద్ధి ఇలాగే కొనసాగుతుందని చెప్పారు. ఈ ఐదు సంవత్సరాల పాలనలో విభజన రాజకీయాలను, లక్ష్యసిద్ధి లేని సంస్కృతిని పారదోలామని మోడీ చెప్పారు. చిన్న, సన్నకారు రైతులకు ప్రకటించిన ఆర్థిక సాయాన్ని ఆలస్యం లేకుండా వేగంగా అందజేసే ప్రక్రియను చేపట్టామని చెప్పారు. మొదటి విడత సాయంగా ఐదు ఎకరాల లోపు రైతులకు రూ. 2 వేలు అందజేస్తామని తెలిపారు. అర్హులైన లబ్ధిదారుల పేర్లు, ఆధార్ నంబర్లను అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు మార్గదర్శకాలను జారీ చేశామని చెప్పారు.

కాశ్మీరీ పండిట్లకు గట్టి మద్దతు: కాశ్మీరీ పండిట్ల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నట్లు ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ఆదివారం మోడీ జమ్మూ కాశ్మీర్‌లోని లేహ్, విజయ్‌పూర్‌లలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. విజయ్‌పూర్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, తాను చాలా కీలకమైన అంశంపై మాట్లాడబోతున్నానని చెప్పారు. అది కాశ్మీరీ పండిట్లకు సంబంధించిన విషయమని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కర్తవ్య బద్ధతతో కాశ్మీరీ పండిట్ల ఆత్మాభిమానం, గౌరవం, హక్కుల అమలుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. హింస, ఉగ్రవాదం చెలరేగిన కాలంలో కాశ్మీరీ పండిట్లు తమ సొంత ఇళ్లను వదిలిపెట్టి బయటికి పారిపోవలసి వచ్చిందని, ఇది భారతదేశ చరిత్రలో చీకటి అధ్యాయమని తెలిపారు. ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి గురించి మోడీ మాట్లాడుతూ, ఈ పథకం ప్రయోజనాలు అందరు రైతులకు చేరుతాయని చెప్పారు. దీని కోసం రూ. 75 వేల కోట్లు కేటాయించామని తెలియజేశారు. 2 హెక్టార్ల కన్నా తక్కువ భూమి కల రైతులకు సంవత్సరానికి రూ. 6000 ఆదాయ మద్దతు ఇస్తామని తెలిపారు. ఈ పథకాన్ని ఈ నెల 1న కేంద్ర ప్రభుత్వం లోక్‌సభకు సమర్పించిన బడ్జెట్‌లో ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. ప్రజలు చాలా క్లిష్ట పరిస్థితుల్లో నివసిస్తున్న తీరు తనకు మరింత శ్రమించడానికి స్ఫూర్తి ఇస్తోందని చెప్పారు.


లడఖ్ స్వయంప్రతిపత్తి కొండ అభివృద్ధి మండలి చట్టానికి సవరణలు చేశామని, దీంతో కేంద్ర ప్రభుత్వం పంపిస్తున్న నిధులను ఈ కౌన్సిల్ విడుదల చేస్తుందని తెలిపారు. లేహ్‌లో కుషోక్ బకుల రింపోచీ విమానాశ్రయంలో నూతన టెర్మినల్ భవనానికి మోడీ శంకుస్థాపన చేశారు. దీనిలో అత్యాధునిక వసతులు కల్పించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

సమరానికి మమత సై

నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ఆటంకాలు సృష్టిస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ ఆరోపించింది. రాజీవ్ కుమార్ ఇటీవల ఎన్నికల సంఘం నిర్వహించిన సమావేశానికి కూడా హాజరు కాలేదు. దీనిపై ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని వివరణ కోరింది. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సారీ చెప్పారు. ఆయన చాలా మంచి పోలీసు అధికారి అని కితాబు ఇచ్చారు. సిబిఐ, బెంగాల్ పోలీసుల మధ్య ఘర్షణ నేపథ్యంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు మమతా బెనర్జీ ప్రధాని నరేంద్ర మోడీపైన, భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షాపైన తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బెంగాల్‌లో తిరుగుబాటు లేవదీయడానికి మోడీ, షా కుట్ర పన్నుతున్నారని మమత ఆరోపించారు. ఆమె జాతీయ భద్రత వ్యవహారాల సలహాదారు (ఎన్ఎస్ఎ) అజిత్ దోవల్‌పై కూడా ఆరోపణాస్త్రాలు సంధించారు. ప్రధాని ఉత్తర్వుల ప్రకారం రాజకీయ ప్రత్యర్థులను వేధించేలా సిబిఐని దోవల్ ఆదేశిస్తున్నారని మమత ఆరోపించారు.

కోల్‌కతా పోలీస్ కమిషనర్ ఇంటికి మమతా బెనర్జీ

పశ్చిమ బెంగాల్‌లో హై డ్రామా నడుస్తోంది. శారదా చిట్ ఫండ్ కుంభకోణం కేసులో ప్రమేయం ఉందన్న ఆరోపణలపై కోల్‌కతా పోలీస్ కమిషనర్ రాజీవ్ కుమార్‌ను అదుపులోకి తీసుకునేందుకు వచ్చిన సిబిఐ అధికారులను పశ్చిమ బెంగాల్ పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సిబిఐ కార్యాలయం వద్ద భారీ ఎత్తున పోలీసులు మోహరించారు. ఇది ఇలా ఉండగా, రాజీవ్ కుమార్ ఇంటికి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ వెళ్లబోతున్నట్లు సమాచారం. పోలీసులు, సిబిఐ మధ్య ఇటువంటి ఘర్షణ వాతావరణం నెలకొనడం బహుశా ఇదే ప్రథమం. సిబిఐ అధికారులను ఉంచిన



పోలీస్ స్టేషన్ తలుపులను మూసివేశారు. మీడియాను కూడా అనుమతించడం లేదు. సిబిఐ ఉన్నతాధికారి ఒకరిని పోలీసులు బలంగా లాక్కొని వెళ్లారు.

మమత ఆంతరంగిక సమావేశం ఈ నేపథ్యంలో మమత కీలక అధికారులు, మంత్రులతో ఆదివారం సాయంత్రం ఆంతరంగిక సమావేశం నిర్వహించారు. సిబిఐ అధికార వర్గాల సమాచారం ప్రకారం, ముగ్గురు సిబిఐ ఉన్నతాధికారులను పోలీసులు అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. వారిపై పోలీసులు కౌంటర్ ఎఫ్ఐఆర్ దాఖలు చేయబోతున్నట్లు సమాచారం. భారతీయ జనతా పార్టీ నేత రూపా గంగూలీ మాట్లాడుతూ, కోల్‌కతా పోలీస్ కమిషనర్ రాజీవ్ కుమార్‌ను కాపాడేందుకు మమతా బెనర్జీ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఆయన గురించి ఆమె మంచి మంచి మాటలు చెప్పడమేమిటని రూపా ప్రశ్నించారు. సిబిఐతో ఎందుకు సహకరించడం లేదని, సిబిఐ విధి నిర్వహణలో ఎందుకు జోక్యం చేసుకుంటున్నారని రూపా అడిగారు.

బీజేపీ కక్షపూరితంగా వ్యవహరిస్తోంది : మమతా బెనర్జీ

ఇది ఇలా ఉండగా, భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని మమతా బెనర్జీ ఆరోపించారు. పోలీస్ సహా కీలక వ్యవస్థలను అధికార దుర్వినియోగం ద్వారా కాషాయ పార్టీ తన గుప్పిట్లోకి తీసుకుంటోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. రోజ్ వ్యాలీ, శారదా చిట్ ఫండ్ స్కామ్‌లకు సంబంధించి కోల్‌కతా డిజిపికి సిబిఐ సమన్లు జారీ చేసిన నేపథ్యంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. సిబిఐ సమన్లు అందుకున్న కోల్‌కతా డిజిపికి ఆమె సంఘీభావం ప్రకటించారు. బిజెపి కేంద్ర నాయకత్వం రాజకీయ ప్రత్యర్థులపై కక్ష సాధిస్తుండడమే కాకుండా పోలీస్ వ్యవస్థతో పాటు ఇతర వ్యవస్థలనూ ధ్వంసం చేసేందుకు వాటిని తమ చెప్పుచేతల్లోకి తీసుకుంటున్నదని ఆమె ఆరోపించారు.

మరో వైపు మమత సర్కార్ బెంగాల్‌లో బిజెపి నేతల ప్రచార ర్యాలీలను అనుమతి నిరాకరించడం ద్వారా అడ్డుకుంటోందని బీజేపీ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో అమిత్ షా ర్యాలీకి అనుమతి నిరాకరించిన బెంగాల్ అధికారులు తాజాగా ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ హెలికాప్టర్ ల్యాండ్ అయ్యేందుకు అనుమతి నిరాకరించారు.

సూర్య
హైదరాబాద్
సోమవారం
4 ఫిబ్రవరి 2019



తెలంగాణ ప్రజలు మోడీకి మద్దతు ఇవ్వాలి : బీజేపీ నేత కిషన్‌రెడ్డి

హైదరాబాద్, మేజర్‌న్యూస్: కేంద్రంలోని నరేంద్రమోదీ సర్కార్ రైతులు, ఇతర వర్గాల సంక్షేమానికి చర్యలు చేపడుతున్నందున వచ్చే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు ఆయనకు మద్దతుగా నిలవాలని బీజేపీనేత కిషన్‌రెడ్డి కోరారు. కేంద్ర బడ్జెట్‌లో వివిధ పథకాల కింద తీసు కున్న చర్యలతో రాష్ట్రంలోని 90% రైతులకు ప్రయో జనం చేకూరుతుందన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. వివిధ పంటలకు కనీస మద్దతు ధరతో పాటు, పావు, అర ఎకరం ఉన్న రైతులకు కూడా రూ.6 వేలు వస్తాయని చెప్పారు. కేసీఆర్ కిట్‌లో, కిలో బియ్యం సబ్సిడీ, తదితర పథకాల్లో కేంద్ర వాటా గణనీయంగా ఉంటోందన్నారు. అయితే ఈ విషయంలో పలు రాష్ట్రాలు కనీసం కేంద్రప్రభుత్వ ప్రస్తావన కూడా చేయడం లేదన్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు టీఆర్ఎస్, కేసీఆర్‌ల చుట్టూ తిరిగాయని, వచ్చే లోక్‌సభ ఎన్నికలు మోదీ, బీజేపీ, భారత్‌ల చుట్టూ తిరుగడం ఖాయమని తెలిపారు. మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు అన్ని వర్గాల మద్దతు లభిస్తోందని కొన్ని పార్టీలు ఈ బడ్జెట్‌ను తక్కువ చేసి చూపిస్తున్నాయని కిషన్ రెడ్డి తెలిపారు. ఆయుష్మాన్ భారత్ పథకాన్నిరాష్ట్రాలతో కలసి అమలు చేద్దామంటే తెలంగాణ, పశ్చిమ బెంగాల్ కలసి రావడంలేదని కిషన్‌రెడ్డి అన్నారు. తెలం గాణలో పంటల బీమా పథకం సరిగా అమలు చేయడం లేదని అందుకే వివిధ పథకాల కింద కేంద్రమే లబ్ధిదారులకే నేరుగా ఇవ్వాలని నిర్ణయిం చిందని వివరించారు. తెలంగాణకు సంబంధించి ఐఐటీకి నిధులు, పంజగుట్టలో ట్రామా సెంటర్ ఏర్పాటు, యాదాద్రి వరకు ఎంఎంటీఎస్ పొడిగింపు, 11 నీటిపారుదల ప్రాజెక్టులకు, చర్లపల్లి రైల్వేషెడ్‌కు నిధులు వంటివి బడ్జెట్‌లో కేటాయించారని కిషన్ రెడ్డి చెప్పారు.

సాగునీటి ప్రాజెక్టు పనులు వేగం

- వేగంగా జరగనున్న ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రాజెక్టు పనులు
- సాగునీటి ప్రాజెక్టు పనులపై సీఎం కేసీఆర్ ప్రత్యేకదృష్టి
- బడ్జెట్‌లో సాగునీటి ప్రాజెక్టులకు అధిక నిధులు కేటాయించే ఛాన్స్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టు పనులు వేగం పుంజుకోనున్నాయి. తెలంగాణ ముఖ్యమంత్రిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన సీఎం కేసీఆర్ సాగు, తాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టిసారించిన విషయం తెలిసిందే. ఎన్నికల హామీల అనుగుణంగానే బడ్జెట్ రూపొందించాలని సైతం అధికారులను ఆదేశించడంతో, ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టు పనులకు అధికనిధులు కేటాయించే అవకాశాలు, లేకపోలేదని స్థానికులు





పేర్కొంటున్నారు. జిల్లాలో సీఎం కేసీఆర్ స్వయంగా శంకుస్థాపన చేసిన డిండి ఎత్తిపోతల పథకంతో పాటు, గత ప్రభుత్వాలు మొదలుపెట్టిన ఉదయ సముద్రం (బ్రాహ్మణవెల్లంల) ఎత్తిపోతల, ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రాజెక్టుల పెండింగ్ పనులపై ఉమ్మడి జిల్లా రైతులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అలాగే కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన గంధమల్ల, బస్వాపురం రిజర్వాయర్లు, వాటి కాలువలతో పాటు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కాలువలు జిల్లా సాగుతాగునీటి వసతుల కల్పన దిశగా పురోగతిలో ఉన్నాయి. సీఎం కేసీఆర్ సందర్శన, సమీక్షల అనంతరం ఇప్పటి వరకు నత్తనడకన సాగుతున్న ఉమ్మడి జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల పనుల్లో కదలిక వచ్చి పనులు వేగవంతమవుతాయని జిల్లా వాసులు భావిస్తున్నారు. అదేవిధంగా సీఎం కేసీఆర్ 2015 జూన్‌లో శంకుస్థాపన చేసిన ఆర్.విద్యాసాగర్‌రావు డిండి ఎత్తిపోతల పథకం రెండున్నర ఏళ్లలో పూర్తి చేస్తామన్న హామీ నెరవేరడంలో తీవ్ర జాప్యం సాగుతోంది. దీంతో ఈ దఫా ప్రాజెక్టుల సందర్శనలో కాళేశ్వరం పిదప డిండి ఎత్తిపోతల పథకంపై కేసీఆర్ ప్రధానంగా దృష్టి సారిస్తుండటంతో పనుల్లో వేగం తథ్యమని భావిస్తున్నారు. రూ.6.500 కోట్ల అంచనా వ్యయంతో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నుండి వచ్చే అర టీఎంసీ వరద నీటిని డిండికి మళ్లించి మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలకు కృష్ణాసాగు, తాగునీటిని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టు డిజైన్లలో తరుచూ మార్పులు చోటుచేసుకోగా రిజర్వాయర్ల సంఖ్య, కాలువల



దూరం పెరిగి ప్రస్తుతం 4.70 లక్షల ఎకరాల మేరకు సాగునీరందించాలని నిర్దేశించారు. జిల్లాలో ప్రాజెక్టులో భాగంగా తొలుత చేపట్టిన శివన్నగూడెం, కిష్టరాంపల్లి, గొట్టిముక్కల, సింగరాజుపల్లి, చింతపల్లి రిజర్వాయర్ల



పనులు అసంపూర్తిగా ఉన్నాయి. మరోవైపు యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాలకు కాళేశ్వరం నీళ్లను అందించే బస్వాపురం, గంధమల్ల రిజర్వాయర్లు అసంపూర్తిగానే ఉండగా, కాలువల పనులు సగానికిపైగా పూర్తయ్యాయి. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కాలువలకు జిల్లా పరిధిలో ఏటా గోదావరి నీటి కొరత ఏర్పడుతుండటంతో ఈ కాలువల పరిధిలోనికి ఆయకట్టుకు కూడా కాళేశ్వరం నీళ్లు అందించాలని డిజైన్ చేశారు. ఈ క్రమంలో ఆయా ప్రాజెక్టులతో పాటు జిల్లాలో సీఎం కేసీఆర్ నిధులు మంజూరు చేసిన మూసీ పిల్లాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి కాలువల పొడగింపు పనులను సైతం పూర్తి చేయాల్సివుంది. ఈ నేపథ్యంలో సీఎం కేసీఆర్ ప్రాజెక్టుల బాటపట్టడం వల్ల ఉమ్మడి జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టుల పనులు వేగవంతమవుతాయన్న ఆశలు జిల్లా వాసుల్లో , రైతుల్లో వ్యక్తమవుతున్నాయి.

మమత విషయంలో కేసీఆర్ వైఖరిపై విజయశాంతి ఫైర్



హైదరాబాద్ : కేంద్రం ఒంటెద్దు పోకడలకు వ్యతిరేకంగా పోరాడుతున్న పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి తెలంగాణ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు మద్దతుగా నిలవకపోవడం శోచనీయమని కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు విజయశాంతి అన్నారు. మీడియాకు విడుదల చేసిన ఓ ప్రకటనలో కేసీఆర్‌పై ఆమె మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను కాలరాస్తూ, రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం చేయడం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని పదే పదే చెప్పే కేసీఆర్ ఈ విషయంలో ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. గత రెండు రోజులుగా కేంద్ర ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మమత ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. కేంద్రంలోని మోడీ సర్కార్ సీబీఐని కీలుబొమ్మగా వాడుకుంటూ ఫెడరల్ వ్యవస్థను దెబ్బ తీస్తున్నదని మమత ఆరోపిస్తున్న విషయాలను ప్రస్తావించారు. మరి ఇంత జరుగుతున్నా, ఫెడరల్ వ్యవస్థను కాపాడాలని ఉద్యమిస్తున్న కేసీఆర్.. మమత బెనర్జీకి మద్దతుగా, కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఎందుకు ఒక్క ప్రకటన కూడా చేయడం లేదని విజయశాంతి ప్రశ్నించారు. 'కేసీఆర్ ఫెడరల్ ఫ్రంట్ పరిధిలోకి ఈ అంశం రాదా? లేక కొన్ని విషయాలను చూసి, చూడనట్లు వదిలేయడం ఫెడరల్ ఫ్రంట్ అజెండాలో భాగమా? ఈ విషయాలపై కేసీఆర్ క్లారిటీ ఇవ్వాలి' అని విజయశాంతి అన్నారు.

తెనాలిలో ఘట్టమనేని ఆదిశేషగిరిరావును కలిసిన టీడీపీ నేతలు



తెనాలి : ప్రముఖ నటుడు కృష్ణ సోదరుడు ఘట్టమనేని ఆదిశేషగిరిరావును తెలుగు దేశం పార్టీలోకి పార్టీ నేతలు ఆహ్వా నించారు. ఈ నేపథ్యంలో గుంటూరు జిల్లాలోని తెనాలిలో ఆయన నివాసానికి టీడీపీ నేతల బృందం ఆదివారం వెళ్లింది. ఆదిశేషగిరిరావును కలిసిన టీడీపీ బృందంలో బుద్ధా వెంకన్న, ఆలపాటి రాజా, గద్దె రామమోహన్ రావు, వర్ల రామయ్య, జలీల్ ఖాన్ ఉన్నారు. కాగా, గతంలో వైసీపీలో ఉన్న ఆదిశేషగిరిరావు ఇటీవలే ఆ పార్టీకి రాజీనామా చేశారు.

జనసేనలో చేరిన చినరాజప్ప సోదరుడు



రాజమహేంద్రవరం : ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, హోమ్ శాఖ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప సోదరుడు నిమ్మకాయల లక్ష్మణమూర్తి జనసేనలో చేరారు. ప్రస్తుతానికి లక్ష్మణమూర్తి ఏ పార్టీలోనూ క్రియాశీలకంగా లేరు. జనసేనలో ఆయన చేరికపై పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా లక్ష్మణమూర్తి మీడియాతో మాట్లాడుతూ, తమ స్వగ్రామం పెదగాడవిల్లి అయినప్పటికీ పొరుగున ఉన్న చినగాడవిల్లి, మునిపల్లి గ్రామాల్లోని కాపు సామాజిక వర్గం తమ కుటుంబానికి గత మూడున్నర దశాబ్దాలుగా అండగా ఉందని చెప్పారు. ఈ మూడు గ్రామాల్లోని కాపు యువత జనసేనలో చురుకైన పాత్రను పోషిస్తున్నారని తెలిపారు. వారందరికీ అండగా ఉండడం తమ కుటుంబ బాధ్యతగా భావించి తాను జనసేనలో చేరానని చెప్పారు.

ఖమ్మం మార్కెట్‌లో అమలుకు నోచుకోని ఈనామ్

- దేశవ్యాప్తంగా అమలవుతున్న ఈనామ్ విధానం
- కొనుగోళ్లలో ట్రేడర్లు ఆడింది ఆట పాడింది పాట

హైదరాబాద్, మేజర్‌న్యూస్: దేశవ్యాప్తంగా ఈ- నామ్ ద్వారా కొనుగోళ్లు జరుగుతుంటే, ఖమ్మం మార్కెట్‌లో మాత్రం ఆన్‌లైన్ విధానాన్ని కాదని నేరుగా కొనుగోళ్లు చేపట్టేందుకే ట్రేడర్లు, కమిషన్ ఏజెంట్లు ఆసక్తి చూపుతుండడం విమర్శలకు తావునిస్తోంది. ఈనామ్ విధానం అమలును వ్యతిరేకిస్తున్న ట్రేడర్లు, బస్తాల తూకం, చిల్లర ఖర్చుల పేరుతో రైతులను నిలువుదోపిడీ చేస్తున్నారు. జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని(ఈ- నామ్) 2016 ఏప్రిల్ 14 నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న విషయం విదితమే. ఇందులోభాగంగా మార్కెట్‌కు సరుకు వచ్చింది మొదలు, ఎంట్రీ చేయటం, తూకం వేయటం, ధర నిర్ణయం, చెల్లింపుల వరకు అన్నీ ఆన్‌లైన్‌లోనే జరగాల్సి ఉండగా, దానికి ఖమ్మం మార్కెట్ మినహాయింపు



అన్నట్లుగా పరిస్థితి తయారయింది. రాష్ట్రవ్యాప్తంగా 44 వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో ఈ-నామ్ అమలవుతుండగా, ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో వ్యాపారులు ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని స్థానిక రైతులు మండిపడుతున్నారు. మార్కెట్‌లో 458 మంది కమీషన్ ఏజెంట్లు, 516 మంది ట్రేడర్లు ఉండగా, కొనుగోళ్లలో వీరు ఆడిందే ఆట, పాడిందే పాట అన్నట్లుగా పరిస్థితి తయారైందంటున్నారు. వ్యాపారుల కనుసన్నల్లో దడువాయిలు, గుమాస్తాలు కాకి లెక్కలు చూపుతూ, రైతులను నిలువున ముంచుతున్నారని మండిపడుతున్నారు.అదే ఆన్‌లైన్ విధానం అమలు చేస్తే ఈ తరహా మోసాలకు అవకాశం ఉండదని చెబుతున్నారు. అసలు మార్కెట్‌లో ఎలక్ట్రానిక్ కాంటాలు కనిపిస్తేనే వ్యాపారులు అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారంటున్నారు. మార్కెట్ ప్రాంగణంలో కాకుండా బయటే లోడింగ్, అన్‌లోడింగ్ చేస్తూ ఆ భారాన్ని రైతులపై వేస్తున్నారని చెబుతున్నారు. ఇతర మార్కెట్లలో బస్తాకు సదరు భారం రూ.30 వరకు ఉండగా, ఖమ్మం మార్కెట్లో బస్తాకు రూ.60 చొప్పున వసూలు చేస్తున్నారంటున్నారు. ఈ పరిస్థితిని చూసి సీసీఐ, మార్క్‌ఫెడ్ లాంటి ప్రభుత్వరంగ సంస్థలు ఖమ్మం మార్కెట్‌లో కాంటా పెట్టే సాహసం చేయటం లేదంటున్నారు ఇప్పటికైనా వ్యాపారుల దోపిడీ నుంచి రైతులను రక్షించాలని, ఆన్‌లైన్‌లో ట్రేడింగ్ జరపాలని రైతు సంఘాల నేతలు కోరుతున్నారు.

మిషన్ భగీరథ ద్వారా ఉత్తమమైన తాగునీటి సరఫరా

- అంతరాయాలు లేకుండా తాగునీటి సరాఫరా చేసేందుకు అత్యాధునిక పరిజ్ఞానం
- ఇంటివరకు శుద్ధి చేసిన మంచినీటిని అందించే బాధ్యత తమ ఇంజనీర్లదే
- సిఎం కేసీఆర్ లక్ష్యం నెరవేరాలంటే నిరంతరాయంగా ప్రజలకు తాగునీరు సరాఫరా కావాలి
- ఈఎన్‌సి కృపాకర్ రెడ్డి

హైదరాబాద్, మేజర్‌న్యూస్: మిషన్ భగీరథ ప్రాజెక్టు నిర్మాణమే కాదు నిర్వహణ కూడా దేశం మెచ్చేలా ఉంటుందని ఈ.ఎన్.సి కృపాకర్ రెడ్డి అన్నారు. అంతరాయాలు లేకుండా తాగునీటి సరాఫరా చేసేందుకు అత్యాధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తామన్నారు. మిషన్ భగీరథ పాలసీ, విధివిధానాలపై గచ్చిబౌలి ఇస్కీలో జరుగుతున్న వర్క్ షాప్ ముగింపు కార్యక్రమంలో మాట్లాడిన కృపాకర్ రెడ్డి.. ఇంటివరకు శుద్ధి చేసిన మంచినీటిని అందించే బాధ్యత తమ ఇంజనీర్లదే అన్నారు. ఆర్వోనీళ్లు, క్యాన్ వాటర్‌తో కలిగే దుష్పరిణామాలపై ప్రజలను చైతన్యపరుస్తామన్నారు. తెలంగాణ ప్రజలకు తాగునీటి కష్టాలు ఉండొద్దన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు, మిషన్ భగీరథ ప్రాజెక్టును మొదలుపెట్టారని గుర్తుచేశారు. సిఎం కేసీఆర్ లక్ష్యం నెరవేరాలంటే నిరంతరాయంగా ప్రజలకు తాగునీరు సరాఫరా కావాలన్నారు. ఇందుకోసం



ఉత్తమమైన తాగునీటి సరాఫరా వ్యవస్థను తయారుచేస్తున్నామన్నారు. ఇదే లక్ష్యంతో మూడు రోజులగా ఇస్కీలో సమావేశమై...ఈ రంగంలోని నిష్ణాతులతో చర్చించామన్నారు. ఎన్నో కొత్త విషయాలను తెలుసుకున్నామని చెప్పారు. రిటైర్డ్ ఇంజనీర్లు, ప్రతిష్ఠాత్మక సంస్థల నుంచి విలువైన సలహాలు, సూచనలు వచ్చాయని, వాటన్నింటిని క్రోడీకరించి మంచి పాలసీని రూపొందిస్తామన్నారు. అంతకుముందు పొద్దున ఇంటెక్ వెల్స్, ట్రీట్ మెంట్ ప్లాంట్స్, పైప్ లైన్ వ్యవస్థ నిర్వహణ పై నిజామాబాద్ ఎస్.ఈ రాజేంద్రక్రుమార్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆ తర్వాత తాగునీటి రంగంలో అంతర్జాతీయంగా పేరుగాంచిన రిటైర్డ్ ఇంజనీర్ డాక్టర్ డి.ఎమ్. మోహన్ నిర్వహణలో ఎదురయ్యే సమస్యలపై మాట్లాడారు. వివిధ దేశాల్లో అమలుచేస్తున్న పాలసీలను వివరించారు. ఎంతో దూరదృష్టితో తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన మిషన్ భగీరథతో ప్రజలకు వెలకట్టలేని మేలు జరుగుతుందన్నారు. కచ్చితంగా రేపటి రోజుల్లో మిషన్ భగీరథ మోడల్ దేశానికే ఆదర్శం అవుతుందన్నారు. ప్రస్తుతం మిషన్ భగీరథలో ఉపయోగిస్తున్న నీటి శుద్దీకరణ విధానమే మంచిదన్నారు. ఆ తర్వాత నీటి నాణ్యత పై చీఫ్ ఇంజనీర్ విజయపాల్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ఇచ్చి(ను. ఇక సంప్స్ ల నిర్వహణపై చీఫ్ ఇంజనీర్ వి. శ్రీనివాస్ రావు ప్రజెంటేషన్ ఇచ్చారు. చివరగా మాట్లాడిన ఈ.ఎన్.సి కృపాకర్ రెడ్డి...అత్యుత్తమ పాలసీని రూపొందించే క్రమంలో ఇది తొలి వర్క్ షాప్ అని మున్ముందు మరిన్ని సమావేశాలు నిర్వహిస్తామన్నారు. మరికొంత మంది నిపుణుల అభిప్రాయాలను కూడా తీసుకుంటామన్నారు. ఈ వర్క్ షాప్ లో ప్రభుత్వ సలహాదారులు జ్ఞానేశ్వర్, చీఫ్ ఇంజనీర్లు జగన్మోహన్ రెడ్డి, విజయపాల్ రెడ్డి, విజయప్రకాశ్, వినోభాదేవి, చిన్నారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, శ్రీనివాస్, కన్సల్టెంట్లు నర్సింగరావు, జగన్, మనోహర్ బాబు తో పాటు ఎస్.ఈ,ఈఈ, డీ.ఈ.ఈలు పాల్గొన్నారు.

ఉత్తర కోస్తాపై చలి పంజా : గజగజ వణుకుతున్న జనం



విశాఖపట్నం : సంక్రాంతి వెళ్లిపోయి పక్షం రోజులు గడిచిపోయాయి. ఇప్పటికే అబ్బో... ఎండ దెబ్బ అని అనాల్సిన స్థితిలో జనం చలితో గజగణ వణుకుతు న్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని ఉత్తర కోస్తా జిల్లాలు చలితో వణుకుతు న్నాయి. ఒడిశా మీదుగా వీస్తున్న అతి శీతల గాలులకు తోడు స్థానిక పరిస్థితుల కారణంగా రాత్రి పూట సాధారణం కంటే మూడు నుంచి ఐదు డిగ్రీలు తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇక శివారు ప్రాంతాలు, ఏజెన్సీలో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. శనివారం శ్రీకాకుళం జిల్లా కళింగపట్నంలో 15 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. విశాఖ జిల్లా ఏజెన్సీలో మరింత తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. చింతపల్లిలో శనివారం 10 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా, ఆంధ్రా కాశ్మీర్‌గా పేరొందిన లంబసింగిలో ఐదు డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రెండు రోజుల నుంచి ఏజెన్సీలో మంచు తీవ్రంగా కురుస్తోంది. చింతపల్లిలోని పర్యాటకుల సందర్శక స్థలం చెరువులవేనంలో పాలసంద్రాన్ని తలపించే మంచు మేఘాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. శీతాకాలం ముగిసే సమయంలో గతంలో ఇటువంటి పరిస్థితి తక్కువ. చివరి రోజుల్లో ఇటువంటి అద్భుత దృశ్యం ఆవిష్కృతం అవుతుండడంతో సందర్శకులు భారీ సంఖ్యలో ఏజెన్సీకి తరలివస్తున్నారు.

ప్రైవేట్ రంగంలో మెరుగైన ఉపాధీవకాశాలు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: నూతన సంవత్సరంలో నిరుద్యోగుల ప్రైవేట్‌రంగంలో పెద్దసంఖ్యలో ఉద్యోగావకా శాలు లభించనున్నాయా? అంటే అవుననే ఉద్యోగకల్పన సంస్థలంటున్నాయి. వచ్చే ఆర్నేళ్లలో కొలువుల జాతర సాగనున్నట్టు ప్రముఖ ఉపాధికల్పన సంస్థ ఒకటి తన ద్వైవార్షిక సర్వేలో వెల్లడించింది. గత ఆర్నెళ్ల(2018 జూలై నుంచి డిసెంబర్ వరకు)తో పోల్చితే వచ్చే ఆర్నెళ్ల(2019 జనవరి నుంచి జూన్)లో ఉద్యోగ అవకాశాలు 20 శాతం పెరుగనున్నాయని తెలిపింది. ప్రధానంగా ఐటీ, బీపీవో, బీఎఫ్ఎస్ఐలకు చెందిన విభాగాల్లో పెద్దఎత్తున నియామ కాలు జరుగనున్నాయని వెల్లడించింది. ఇందులో సేల్స్, మార్కెటింగ్‌రంగాల తర్వాత అత్యధికంగా ఐటీ, సాఫ్ట్‌వేర్ రంగాల్లో ఉద్యోగాలు ఉండనున్నాయని పేర్కొంది. మానవ వనరులు, అకౌంట్స్, ఆపరేషన్స్ విభాగాల్లోనూ ఉద్యోగా వకాశాలు పెరగనున్నాయని తెలిపింది. దేశవ్యాప్తంగా 3310 మంది రిక్రూట్‌మెంట్ల నుంచి సేకరించిన సమా చారం ఆధారంగా ఈ సర్వేను రూపొందించినట్లు వెల్లడిం చింది. వీరిలో 84 శాతం మంది నియామకాల్లో 20 శాతం మేర ఉంటుందని అంచనావేయగా, కొత్త ఉద్యో గాల సృష్టితో పాటు భర్తీల్లో



పెరుగుదల అంతంత మా త్రంగానే ఉంటుందని 56 శాతం మంది అంచనా వేయ్య్డగా, కేవలం ఉద్యోగాల భర్తీ మాత్రమే ఉంటుందని మరో 12 శాతం మంది అభిప్రాయాలను వెలిబుచ్చారు. వచ్చే ఆరునెలల్లో ప్రతిభావంతుల కొరత తీవ్రంగా ఉందని 42 శాతం మంది రిక్రూటర్లు భావిస్తుండగా, ఈ కొరత గత ఆరునెలల మాదిరిగానే ఉంటుందని 31 శాతం మంది అభిప్రాయపడ్డారు. ఇంక్రిమెంట్ల విషయానికొస్తే, ఈ ఏడాది 20 శాతానికి పైగా ఉంటాయని 16 శాతం మంది అంటే, 15 నుం చి 20 శాతం మధ్య ఉంటుందని 15 శాతం రికటర్లు చెప్తున్నా రు. 10 నుంచి 15 శాతం ఇంక్రిమెం ట్లు ఉండే అవకాశముందని మెజార్టీ రిక్రూటర్లు చెప్పారు.పని అనుభవం ఎక్కువ ఉన్నవారికే

రానున్న ఆరునెలల్లో ప్రతిభావంతులకు ఛాన్స్

ఉద్యోగా వకాశాలు ఎక్కువగా లభించనున్నాయి. అత్యధికంగా మూడేళ్ల నుంచి ఐదేళ్ల వరకు ఉద్యోగ అనుభవం ఉన్నవారికి ఎక్కువ అవకాశాలుంటే, ఏడాది నుంచి మూ డేళ్ల అనుభవం ఉన్నవారికి తక్కువ అవకాశాలు లభిస్తు న్నాయి. ప్రస్తుతం ఉద్యోగాలు చేస్తున్నవారిలో ఒకశాతం మాత్రమే తొలిగించే పరిస్థితులు ఉండనుండగా, ఉద్యో గాలు ఎక్కువగా ఉన్నప్పటికీ, దానికి కావాల్సిన ప్రతిభ ఉన్నవారు సరైన సంఖ్యలో లేరని సర్వే తేల్చింది.
వచ్చే ఆరు నెలల్లో నైపుణ్యాలున్న వారిసంఖ్య తీవ్రతరం అయ్యే అవకాశం ఉండనుందని పేర్కొంది. ప్రధానంగా ఉద్యోగం మారితే వేతనం పెరగడంతోపాటు ప్రమోషన్లు, ఉత్తమ ప్రొఫైల్ కోసం మారుతున్నట్టు రిక్రూటర్లు అభిప్రాయపడుతున్నారు. వలసలు 20 నుంచి 40 శాతం గా ఉందని 14 శాతం మంది రికటర్లు అంచనా వేస్తే, సగం మంది ఐదు నుంచి 15 శాతానికి పరిమితం చేయాలని అంచనా వేస్తున్నారు.

ఇంధన పొదుపులో టి.ఎస్.ఆర్టీసీదే మెరుగైన స్థానం

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఇంధన పొదుపులో టి.ఎస్.ఆర్.టి.సి మెరుగైన స్థానంలో ఉండటం డ్రైవర్ల కృషి ఫలితమే అని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వి.సి అండ్ ఎం.డి, టి.ఆర్ అండ్ బి ముఖ్య కార్యదర్శి సునీల్ శర్మ అన్నారు. బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసీ కళాభవన్‌లో జరిగిన ఇంధన సంరక్షణ క్షమతా మహోత్సవ కార్యక్రమంలో ఎం.డి ఉత్తమ డ్రైవర్లకు పురస్కారాలు అందజేసి అభినందించారు. రాష్ట్ర, రీజియన్ స్థాయిలలో అత్యుత్తమ కె.ఎం.పి.ఎల్ సాధించిన డ్రైవర్లకు, ఉత్తమ మెయింటెనెన్స్ ద్వారా ఇంధన పొదుపునకు దోహదం చేసిన మెకానిక్‌లకు అవార్డులు-రివార్డులు అందజేశారు. దాదాపు 10వేలకు పైగా బస్సులు నడుపుతున్న టి.ఎస్.ఆర్టీసీ సాలీనా 22.66 కోట్ల లీటర్ల డీజీల్ వినియోగించడం జరుగుతుందని, ఇది మొత్తం వ్యయంలో 22.62 శాతంగా ఉందని వివరించారు. 1980-81లో కేవలం 4.09 ఉన్న కె.ఎం.పి.ఎల్ టార్గెట్ లక్ష్యం 2017-18 సంవత్సరంలో 5.14కి పెరగటం చెప్పుకోదగ్గ విషయమని, ఇది సిబ్బంది కృషి ఫలితంతోనే సాధ్యమైందని, ఈ లక్ష్యాన్ని 5.30 కె.ఎం.పిఎల్ సాధించగలిగితే సంవత్సరానికి సంస్థకు రూ.43 కోట్లు ఆదా అవుతుందని చెప్పారు. మొఫిసిల్ కేటగిరీలో 4001-10000 బస్సుల రవాణాకు సంబంధించి 5.46 కె.ఎం.పి.ఎల్‌గానూ అవార్డు, 2014-15, 2015-16, 2016-17 వరుసగా మూడు సంవతర్సరంలోనూ అత్యధిక కె.ఎం.పి.ఎల్ అవార్డులు సంస్థకు దక్కడం గర్వకారణమని కార్మికులను అభినందించారు. 6.00 కె.ఎం.పి.ఎల్ సాధించిన 1468 మంది డ్రైవర్లను స్ఫూర్తిగా తీసుకుని తోటి డ్రైవర్లు కూడా రానున్న రోజుల్లో ఇంధన పొదుపు లక్ష్యాన్ని సాదించాలని ఆయన కోరారు. ఇంధనాన్ని ఆదా చేయడం ద్వారా కూడా కాలుష్యం కొంతమేర తగ్గుతుందని, ఇంధన వనరులు అంతరించిపోకుండా కాపాడుకోవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సుల్లో ప్రత్యామ్నాయ ఇంధన వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించినటు చెప్పారు. ఇంధన పొదుపు డ్రైవర్లను ప్రోత్సహించేందుకు అన్ని డిపోలు, రీజియన్‌లలో ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అవార్డులు స్వీకరించిన డ్రైవర్లను స్ఫూర్తిగా తీసుకుని ఇంధన ఆదా చేసేందుకు తోటి డ్రైవర్లు కృషి చేయాలని వారు సూచించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు ఎం.రవిందర్, సి.ఎం.ఇ వెంకటేశ్వర్లు, హెచ్.పి.సి.ఎల్ సి.జి.ఎం శ్రీనివాస్, ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా పసుపు-కుంకుమ పథకం


- ఆ దుష్ప్రచారాన్ని మహిళలు నమ్మవద్దు
- టెలికాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు

(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి) 25 ఏళ్ల క్రితం డ్వాక్రా, ఇతర సంఘాలు నెలకొల్పానని, వద్దులు, మహిళల బాధలు చూశాక రూ.వెయ్యి పెన్షన్ ప్రకటించానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఇప్పుడు పెన్షన్‌ను రెట్టింపు చేశామని చెప్పారు. ఆదివారం టీడీపీ నేతలతో సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాజకీయాలకు అతీతంగా పసువు-కుంకుమ పథకం ఉంటుందన్నారు. పసువు-కుంకుమ కార్యక్రమాన్ని భగ్నం చేసే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. డ్వాక్రా మహిళలే వైసీపీకి బుద్ధిచెబుతారని సీఎం తెలిపారు. పెన్షన్ల పెంపు అనుత్పాదక వ్యయం కాదని స్పష్టం చేశారు. పెన్షన్లతో మెరుగైన వద్ధుల ఆరోగ్యం బతుకుపై ఆత్మవిశ్వాసం పెరిగిందన్నారు. పసువు కుంకుమ డబ్బులను మహిళలు దుర్వినియోగం చేయరని సీఎం పేర్కొన్నారు. రూ.10 వేల చొప్పున మహిళలకు అందజేస్తున్నామన్నారు. అయితే చెక్కులు చెల్లవనే దుష్ప్రచారాన్ని మహిళలు నమ్మవద్దని ఆయన చెప్పారు. రేపటి నుంచే డబ్బులు తీసుకోవచ్చని, బ్యాంకుల్లో రూ.2400 కోట్లు డిపాజిట్ చేసినట్లు తెలిపారు. ప్రత్యర్థుల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని నేతలకు చంద్రబాబు సూచించారు.



శాశ్వతంగా 24X7 విద్యుత్తు సరఫరా

- సుస్థిర సంక్షేమ పథకంగా రూపొందిస్తాం
- అందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది
- భవిష్యత్తులోనూ కరెంటు చార్జీల పెంపు ఉండకూడదు
- ఆ దిశగా కార్యాచరణ సిద్ధం చేయాలి
- 5,6 తేదీల్లో విజయవాడలో అంతర్జాతీయ విద్యుత్తు సదస్సు
- ఏపీ విద్యుత్తు రంగాన్ని బలోపేతం చేసేందుకే
- అధికారులతో టెలికాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఎంబీసీలకూ 100 యూనిట్ల ఉచిత విద్యుత్
- 2022 కల్లా హరిత ఇంధన సామర్థ్యం 18000 మెగావాట్లు : అజయ్ జైన్
- రాష్ట్రంలో హరిత ఇంధన కారిడార్ ప్రాజెక్టు అమలు : విజయానంద్



విజయవాడ, సూర్య బ్యూరో : విద్యుత్ రంగాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమం కోసం శాశ్వతంగా అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలతో విద్యుత్తును 24X7 సరఫరా చేయాలన్నారు. ఇంధన రంగంలో వస్తున్న సరికొత్త ఆవిష్కరణలు, నవీన సాంకేతికతలను అన్వేషించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. 'పవరింగ్ ఆంధ్రప్రదేశ్: ఎనర్జీ ఇన్నోవేషన్ 2019' పేరిట విజయవాడలో నిర్వహించనున్న అంతర్జాతీయ సదస్సులో ఇవి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉపయోగకరంగా ఉంటాయని సీఎం తెలిపారు. అంతర్జాతీయ కన్సల్టెన్సీ సంస్థ డాల్‌బర్గ్, భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ), ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, టీఈఆర్ఐల సహకారంతో ఈ నెల 5, 6 తేదీల్లో విజయవాడలో ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివద్ధి చెందుతున్న తరుణంలో, ఇలాంటి సదస్సును నిర్వహించడం ఇదే తొలిసారి అని, ఇంధనరంగంలో ఏపీ లక్ష్యాలను సాధించడంలో ఇది తోడ్పడుతుందని చంద్రబాబు ఆకాంక్షించారు. ఈ సదస్సులో ముఖ్యమంత్రి కీలకోపన్యాసం చేయనున్నారు. ఇంధనరంగంలో నవకల్పనలు, అధునాతన టెక్నాలజీ, అంతర్జాతీయ ఉత్తమ విధానాలను గుర్తించి రాష్ట్ర విద్యుత్తు రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ సదస్సును ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రం రెండంకెల వద్ధిరేటు సాధించడంలో విద్యుత్ రంగానిది కీలక పాత్ర అని, అందులో ఎలాంటి సందేహం లేదని స్పష్టం చేశారు. కియా మోటార్స్ లాంటి అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి కారణం కూడా నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేస్తున్న విద్యుత్ రంగమేనన్నారు. "మనం ఇప్పటికే 24X7 విద్యుత్ సరఫరా చేస్తున్నాం. ఇక అంతర్జాతీయ ప్రమాణాలను చేరుకోవడంపై దష్టి పెట్టాలి. రాష్ట్ర ఆర్థికాభివ ద్ధికి విద్యుత్తు సరఫరా వెన్నెముకలాంటిది. కాబట్టి ప్రజలకు, పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్తును, అందుబాటు ధరల్లో అది కూడా ఎలాంటి అంతరాయాలు లేకుండా సరఫరా చేయాలి. దీంతో పాటు వినియోగదారులను 100 శాతం సంతప్తిపర్చడమే మన ప్రభుత్వ ఏకైక లక్ష్యం" అని చంద్రబాబు స్పష్టం చేశారు. 247 విద్యుత్ సరఫరాను సుస్థిర, శాశ్వత సంక్షేమ పథకంగా కొనసాగించేందుకు అత్యుత్తమ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించారు. భవిష్యత్తులోనూ విద్యుత్తు ఛార్జీలను పెంచకుండా ఉంచేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. "గడిచిన నాలుగేళ్లలో 98 శాతం ప్రజలకు విద్యుత్తు ఛార్జీలను పెంచకపోవడం చరిత్రాత్మకం. ఈ నిర్ణయం నాకెంతో సంత ప్తిని కలిగించింది. ప్రభుత్వం ఈ ఏడాది కూడా(ప్రస్తుత సంవత్సరం (2019-20) 100 శాతం వినియోగదారులకు విద్యుత్తు ఛార్జీలను పైసా పెంచలేదు. ఇంతటి ధైర్యమైన నిర్ణయం దేశంలోని మరే రాష్ట్రమూ తీసుకోలేదు. రెండో దశ విద్యుత్ సంస్కరణలు విజయవంతమైన నేపథ్యంలో భవిష్యత్తులోనూ కరెంటు ఛార్జీలను పెంచకుండా ఉండే అవకాశాలను అధికారులు అధ్యయనం చేయాలి" అని చంద్రబాబు చెప్పారు. పేదలకు ఊరట కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం తెలిపారు. ప్రస్తుతం ఎస్సీ, ఎస్టీలకు 100 యూనిట్ల వరకు ఉచితంగా కరెంటు అందిస్తున్నామని, దీన్ని ఎంబీసీలకూ అమలు చేయనున్నామని చెప్పారు. ఇక వ్యవసాయ రంగానికి ఉచిత కరెంటు ఇచ్చేందుకు రూ.6030 కోట్లు సబ్సిడీగా భరిస్తున్నామని, దేశంలోని ఏ రాష్ట్రం కూడా ఇంత మొత్తాన్ని భరించడం లేదని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన ఐదు అంశాలే ప్రాధమ్యంగా ఈ అంతర్జాతీయ సదస్సును ఏర్పాటు చేసినట్లు ఇంధన, ఐఅండ్ఐ, ఏపీసీఆర్డీఏ ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ ముఖ్యమంత్రికి వివరించారు. సంప్రదాయ, పునరుత్పాదక ఇంధనం, గ్రిడ్డ అప్‌గ్రేడేషన్, ఇంధన సామర్థ్యం, ఈ-రవాణా అంశాలకు ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. 2023కల్లా రాష్ట్ర రహదారులపై 10 లక్షల ఎలక్ట్రికల్ వాహనాలను పరుగులు పెట్టించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఇంధన సామర్థ్యంలో ఏపీ ట్రెండ్డ సెట్టర్‌గా నిలిచిందన్నారు. 2018-19 నాటికి 10వేల మెగావాట్లు ఉన్న హరిత ఇంధన సామర్థ్యాన్ని 2021-22 కల్లా 18 వేల మెగావాట్లకు చేర్చడంపై ద ష్టి సారించినట్లు వివరించారు. దీనివల్ల ఏటా 252 లక్షల మెట్రిక్ టన్నుల కార్బన్ ఉద్గారాలను తగ్గించవచ్చన్నారు. "రాష్ట్రంలో వినియోగదారుల సంతప్త స్థాయిలను 99 శాతానికి చేర్చడమే సీఎం లక్ష్యమని, అందుకోసం కష్టపడి పనిచేయాలని ఇంధన శాఖ మంత్రి కళావెంకట్రావు స్పష్టం చేశారు" అని అజయ్ జైన్ వెల్లడించారు. హరిత ఇంధన కారిడార్ల ప్రాజెక్టులో భాగంగా రూ.1816 కోట్ల అంచనా వ్యయంతో 3వేల మెగావాట్ల సౌరవిద్యుత్తును, 1000 మెగావాట్ల పవన విద్యుత్తు తరలించే సామర్థ్యంతో పునరుత్పాదక ఇంధన తరలింపు పథకాన్ని రూపొందిస్తున్నట్లు ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి, ఏపీ ట్రాన్స్ కో సీఎండీ కె.విజయానంద్ తెలిపారు. ఈ టెలికాన్ఫరెన్సులో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర పునేఠా, సీఎం ప్రత్యేక సీఎస్ సతీశ్ చంద్ర, ప్రత్యేక సీఎస్ జి.సాయిప్రసాద్, విద్యుత్ శాఖ సలహాదారు కె.రంగనాథం, ట్రాన్స్ కో జేఎండీలు దినేశ్ పరుచూరి, ఉమాపతి, డిస్కంల సీఎండీలు ఎం.ఎం.నాయక్, హెచ్.వై.దొర, నెడ్డక్యాప్ ఎండీ కమలాకరబాబు, ఏపీఎస్పీడీసీఎల్ ఎండీ ఆదిశేషూ పాల్గొన్నారు.

హైకోర్టు నిర్మాణం చరిత్రాత్మకం



జస్టిస్ ఎన్వీ రమణ

(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి) :హైకోర్టు భవనానికి భూములిచ్చిన ప్రజలకు జస్టిస్ ఎన్వీ రమణ అభినందనలు తెలియజేశారు. హైకోర్టు తాత్కాలిక భవన ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ భూములు ఇచ్చిన రైతుల త్యాగాలను ముందు తరాలు గుర్తుంచుకుంటాయన్నారు. రాజధానితో పాటు హైకోర్టు నిర్మాణం చారిత్రాత్మకమని చెప్పారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు రాకుండా భూమి సేకరించి భవనాలు నిర్మించడం గొప్ప విషయమని ఆయన పేర్కొన్నారు. అమరావతి కొత్త రాజధాని కాదని, శాతవాహనుల కాలంలోనే ఆంధ్రుల రాజధాని అని అన్నారు. న్యాయవ్యవస్థలో ఎన్నో ఒత్తిడులు ఉంటాయని చెప్పారు. న్యాయ వ్యవస్థ అంటే న్యాయమూర్తులు, న్యాయవాదులే కాదన్నారు. ధర్మసంస్థాపన ఒక్క రోజులో జరిగిపోదని జస్టిస్ ఎన్వీ రమణ తెలిపారు. జస్టిస్ సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ హైకోర్టు భవన నిర్మాణంలో చంద్రబాబు దార్శనికత కనిపించిందని అన్నారు. అమరావతిలో హైకోర్టు ఏర్పాటుతో ప్రజలకు న్యాయం చేరువలో ఉంటుం దని పేర్కొన్నారు. జస్టిస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అమరావతి లో హైకోర్టు ప్రారంభం ఒక చారిత్రక ఘట్టమని అన్నారు. ఏపీ హైకోర్టు దేశంలోనే గొప్పదిగా వెలుగొందాలని ఆశిస్తున్నట్లు తెలిపారు.

సత్తెనపల్లిలో లబ్ధదారులకు స్పీకర్ కానుకలు



సత్తెనపల్లి, సూర్య ప్రతినిధి : సత్తెనపల్లి నియోజకవర్గం ముపాళ్ల మండలం గోళ్లపాడు గ్రామంలో ఏపీ స్పీకర్ డాక్టర్ కోడెల శివ ప్రసాద రావు పర్యటించారు. డ్వాక్రా మహిళలకు పసువు కుంకుమ, లబ్ధిదారులకు పెన్షన్లు, పెళ్లి కానుకలు స్పీకర్ అందించారు. ఈ కార్యక్రమంలో వేలాదిగా మహిళలు, వద్దులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందే ఎన్టీఆర్

- చరిత్రలో ఎన్నడూలేని విధంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు
- ఆడపడుచులకు రూ.405.30 కోట్లు పసుపు- కుంకుమ కానుక
- సర్వేపల్లి నియోజకవర్గంలో 49,636 మందికి 49.63 కోట్లు
- కానుకగా ఇస్తున్న నగదులో ఒక్క రూపాయి కూడా తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదు
- వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

నెల్లూరు, సూర్య ప్రతినిధి : మనుబోలులో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, ఆడపడుచులకు పసువు-కుంకుమ కానుకలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సోమిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో చరిత్రలో ఎన్నడూలేని విధంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతు న్నాయన్నారు. జిల్లాలో ఆడపడుచులకు రూ.405.30 కోట్లు పసువు- కుంకుమ కానుక అందజేస్తున్నామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో 49,636 మందికి 49.63 కోట్లు అందిస్తున్నామన్నారు. ఇంకా ఆన్ లైన్ లో నమోదు ప్రక్రియ కొనసాగుతున్నందున మరో రెండు మూడు కోట్లు కూడా పెరగనుందన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు జిల్లాలో రూ.95.33 కోట్లు, సర్వేపల్లి నియోజకవర్గంలో రూ.9.84 కోట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతిపక్ష పార్టీ పత్రికలో వస్తున్న వార్తలను నమ్మవద్దన్నారు. పసువు-కుంకుమ కానుకగా ఇస్తున్న నగదులో ఒక్క రూపాయి కూడా తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందే ఎన్టీఆర్ ఒకరిని చూసి కాపీ కొట్టాల్సిన అవసరం టీడీపీ ప్రభుత్వానికి లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం రూ.200 లెక్కన 9 లక్షల మందికి పింఛన్ ఇస్తుంటే, మన సీఎం చంద్రబాబు నాయుడు 54 లక్షల మందికి రూ.2 వేలు, రూ.3 వేలు లెక్కన అందజేస్తున్నారన్నారు. పేద ప్రజలతో పాటు రైతుల శ్రేయస్సే లక్ష్యంగా చంద్రబాబు నాయుడి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఆక్వా విద్యుత్ చార్జీలను రూ.2కి తగ్గించామన్నారు. మనుబోలు మండల రైతుల పాతికేళ్ల కల అయిన దేగపూడి-బండేపల్లి లింక్ కెనాల్



టెండర్ ప్రక్రియ పూర్తయిందన్నారు. ఎవరెంత గీ పెట్టినా, ఇరిగేషన్ కార్యాలయాలకు వెళ్లి డ్రామాలేసినా బండేపల్లి కాలువ పనులు ఆగబోవు అన్నారు. నేను ఏదేని ఒక పనికి పూనుకుంటే సాధించేవరకు వదలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.

బీజేపీ నేతలు ఏ ముఖం పెట్టుకుని ఏపీకి వస్తారు



కళా వెంకట్రావు

శ్రీకాకుళం, సూర్య ప్రతినిధి : అమిత్ షా ఏ ముఖం పెట్టుకుని రాష్ట్రంలో పర్యటిస్తారని మంత్రి కళా వెంకట్రావు ప్రశ్నించారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రానికి అన్యాయం చేసిన వారిలో మోదీ, అమిత్ షాలే ప్రథములని మండిపడ్డారు. బీజేపీ నేతల రాకను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని ఆయన అన్నారు. అవినీతి సొమ్ముతో పెట్టిన జగన్ పేపర్, చానల్ కథనాలను ప్రజలు నమ్మొద్దని తెలిపారు. రెట్టింపు పెన్షన్లు, డ్వాక్రా మహిళలకు రూ.10 వేలు చరిత్రాత్మక నిర్ణయమని మంత్రి కళా వెంకట్రావు పేర్కొన్నారు.

అసత్య ప్రచారాన్ని నమ్మద్దు : మంత్రి గంటా



విశాఖపట్నం, సూర్య ప్రతినిధి : తాను జనసేనలోకి వెళ్తానంటూ అసత్య ప్రచారం చేస్తు న్నారని, పార్టీ మారే సమస్యే లేదని మంత్రి గంటా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. తన గెలుపులో పవన్ పాత్ర ఉంది కానీ ఆయన వల్లే గెలిచాననడం సరికాదన్నారు. పవన్ కళ్యాణ్ పక్కన ఉన్న వారు ఇచ్చిన స్క్రిప్ట్ చదవడం కాదని, రాజకీయాలపై ఇంకా అవగాహన పెంచుకోవాలని హితవు పలికారు. ఏపీ ప్రజలను బీజేపీ ప్రభుత్వం మోసం చేసిందని, అలాంటిది మోదీ ఏ మొహం పెట్టుకొని విశాఖ వస్తున్నారని మంత్రి గంటా ప్రశ్నించారు.

రాజకీయాలంటే సినిమాలు కాదుమంత్రి గంటా

జనసేనాని పవన్‌కల్యాణ్‌పై మంత్రి గంటా శ్రీనివాసరావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాజకీయ పరిణితి, పరిజ్ఞానం, అవగాహనను పవన్ పెంచుకోవాలని ఆయన చురకలంటించారు. రాజకీయాలంటే సినిమాలు కాదని, రైటరిచ్చిన స్క్రిప్ట్ చదవడం కాదని సెటైర్ వేశారు. తనకు పార్టీ మారే ఉద్దేశం లేదని, సీఎం చంద్రబాబు నాయకత్వంలోనే పని చేస్తానని గంటా శ్రీనివాసరావు చెప్పారు.

సామాజిక పింఛన్లు పెంచిన ఘనత సీఎందే

- సామాజిక పింఛన్ల లబ్ధిదారులకు రూ. 8.50 లక్షల పింఛన్లు పంపిణీ
- 54 స్వయం సహాయక సంఘాల 588 మంది సభ్యులకు రూ.58 లక్షల 80 వేల పసుపు కుంకుమ చెక్కులు పంపిణీ
- మహిళల ఆర్థిక సాధికారతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం
- పింఛన్లు పెంపులో రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శం
- రాష్ట్ర గిరిజన సంక్షేమ, ప్రాథమిక ఆరోగ్య శాఖ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



విశాఖపట్నం, సూర్య ప్రతినిధి : అరకు నియోజకవర్గం డుంబ్రిగూడ మండలం సాగర గ్రామపంచాయతీ కిల్లో గూడా గ్రామంలో పసువు కుంకుమ సొమ్ము పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ, ప్రాథమిక ఆరోగ్య శాఖ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్,ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యులు సివేరి అబ్రహం పాల్గొన్నారు. సామాజిక పింఛన్ల లబ్ధిదారులకు రూ. 8.50 లక్షల పింఛన్ల పంపిణీ చేశారు. పంచాయతీలోని 54 స్వయం సహాయక సంఘాల 588 మంది సభ్యులకు రూ.58 లక్షల 80 వేల పసువు కుంకుమ చెక్కులు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక సాధికారతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా అభివద్ధి చెందాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకులా ఆదుకుంటున్నారన్నారు. చంద్రబాబు గారిని మళ్లీ ఆదరించి ముఖ్యమంత్రిని చేయాలన్నారు. మాతండ్రి కిడారి సర్వేశ్వరరావు లాగే తనను ప్రోత్సహించాలని మంత్రి శ్రావణ్ కుమార్ ప్రజలను కోరారు. సామాజిక పింఛన్లు పెంచిన ఘనత చంద్రబాబు నాయుడుదేనన్నారు. పింఛన్లు పెంపులో రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. 1900 ఎ.ఎన్.ఎమ్ పోస్టులు, 1400 టీచర్ పోస్టులు భర్తీ చేస్తున్నామన్నారు. గిరిజన గ్రామాల్లో తాగునీటి సమస్యలను త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. శరత్‌నగర్‌లో పర్యటించి గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

సీఎం నూతన శంఖారావానికి నాంది పలికారు

వెలగపూడి స్టాలిన్‌బాబు

అన్నవరం, సూర్య ప్రతినిధి : రాష్ట్రంలో నిరుపేదల సంక్షేమం కోసం సీఎం చంద్రబాబు ఎంతో కష్టపడుతోన్నారని జిల్లా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు వెల గపూడి స్టాలిన్‌బాబు అన్నారు. సత్యదేవుని సన్నిధిలో సీఎం పాలన సుస్థిరం కావాలని చంద్ర బాబు పేరున పూజలు నిర్వహించారు. వద్ధులకు పింఛన్లు రెట్టింపు చేయడం ద్వారా చంద్రబాబు నూతన శంఖారావానికి నాంది పలికారన్నారు. డ్వాక్రా మహిళలకు స్మార్ట్‌ఫోన్ అందించడం ద్వారా వారి ప్రగతి సాధ్యం అవుతుందన్నారు. ఆటోలు, ట్రాక్టర్లకు లైఫ్ ట్యాక్స్ మినహాయింపు ఇవ్వడం ద్వారా ఆ రంగాలపై ఆధారపడిన ఎన్నో కుటుంబాలకు మేలు జరుగుతుందన్నారు. చంద్రబాబు మళ్లీ సీఎం అయితేనే సంక్షేమం మరింత పరు గులు పెడుతుందన్నారు. కార్యక్రమంలో ఇందుకూరి నరసింహరాజు, ఎన్.ఏడుకొండలు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దుర్గమ్మ దర్శనం టికెట్ల విక్రయాల్లో అవినీతి

విజయవాడ, సూర్య బ్యూరో : విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ ఆలయంలో దర్శనం టికెట్ల విక్రయాల్లో అవినీతి వెలుగు చూసింది. ఒకే నంబరుతో అనేక దర్శన టికెట్లు విక్రయిస్తూ ఆలయ ఆదాయానికి గండికొడుతున్నట్లు తేలింది. అధిక రద్దీ రోజుల్లోనూ తక్కువ ఆదాయం రావడంతో అనుమానించి ఆలయ ఈవో టికెట్ల విక్రయాలపై ప్రత్యేక బందం ఏర్పాటు చేశారు. బందం తనిఖీలతో విక్రయాల్లో జరుగుతున్న అవినీతి వెలుగు చూసింది. ఎప్పటి నుంచి అవినీతి జరుగుతుందనే విషయంపై ఆలయ అధికారులు దష్టి సారించారు. లక్షలాది రూపాయల ఆదాయానికి గండి పడి ఉంటుందని ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు.

ఉచిత దర్శనం సులభతరం కోసం దరఖాస్తులు

రాజమహేంద్రవరం, సూర్య ప్రతినిధి : రాష్ట్రవ్యాప్తంగా తిరుపతి మినహా అన్ని దేవాలయాల్లో దైవదర్శనాన్ని ఉచితంగా పొందేందుకు భక్తులు దరఖాస్తు చేసుకోవాలని హిందూ ధర్మసేన కో-ఆర్డినేటర్ ఎం.దుర్గాఫణి కుమార్ తెలిపారు. దరఖాస్తులు కావాల్సిన వారు 98491 98900 నెంబరులో సంప్రదించాలని ఆయన కోరారు. ఆధార్ కార్డు ఫోటో కాపీ, పాస్‌పోర్టు సైజు ఫొటోతో దరఖాస్తు చేస్తే తమ సంస్థ ఆయా భక్తులకు ఒక గుర్తింపు కార్డు ను జారీ చేస్తుందని, దానితో రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాల్లో ఉచిత దర్శనం సులభతరంగా పొందవచ్చని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఐదుగురు ఏసీపీలకు పోస్టింగ్‌లు

విజయవాడ, సూర్య బ్యూరో : విజయవాడ పోలీస్ కమిషనరేట్‌లో ఐదుగురు ఏసీపీలకు పోస్టింగ్‌లు ఇచ్చారు. సీఐడీలో ఉన్న ఎం.భాస్కర రావును విజయవాడ నగరానికి బదిలీ చేశారు. పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న కె.ప్రకా శరావుకు సీసీఎస్ ఏసీపీగా పోస్టింగ్ ఇచ్చారు. వెయిటింగ్‌లో ఉన్న జి.రామాంజనేయులురెడ్డిని ట్రాఫిక్ ఏసీపీగా బదిలీ చేశారు. పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న ఎస్.రమేష్ బాబును సీసీఆర్‌బీ ఏసీపీగా బదిలీ చేశారు. వెయిటింగ్‌లో ఉన్న వి.వి.రమణకుమార్‌కు ట్రాఫిక్ 2 ఏసీపీగా పోస్టింగ్ ఇచ్చారు. వారంతా కొద్దిరోజుల్లో బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది.


శక్షం 2019 వాకథాన్

విజయవాడ, సూర్య బ్యూరో : సామాన్య ప్రజానీకానికి అవగాహన కార్యక్రమంలో భాగంగా చమురు సంస్థల రాష్ట్రస్థాయి సమన్వయకర్త ఆంధ్రప్రదేశ్ ఆదివారం వాకథాన్ (నడక)ను నిర్వహించారు. విద్యార్థులు, సిబ్బంది, చమురు సంస్థల అధికారులు, వినియోగదారులు దాదావు 250 మంది ఈ నడకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి చమురు సంస్థల సమన్వయకర్త ఉమాశంకర్ జి.కె.కె.వి. పాల్గొన్న వారికి స్వాగతం పలికి మాట్లాడుతూ పెట్రోలియం ఉత్పత్తుల పరిరక్షణ ఆవశ్యకతను తెలుపుతూ ప్రతిరంగంలో వినియోగదారులు పెట్రోలియం ఉత్పత్తులను అత్యంత సమర్థవంతంగా వినియోగించుకుంటూ తద్వారా ఈ అరుదైన వనరుల ఆదాకు తోడ్పడవలసిందిగా కోరారు. విద్యార్థులు, సాధారణ ప్రజానీకం సులువైన పద్ధతులు అనగా ఒకే వాహనంలో ఎక్కువ మంది ప్రయాణించడం, సైకిళ్ళను ఉపయోగించడం, ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించుకోవడం తక్కువ దూరాలను ద్విచక్ర వాహనాలను వాడకుండా నడక ద్వారా వెళ్ళడం వంటి వాటి ద్వారా ఇంధనాన్ని పొందువు చేయవచ్చునని తద్వారా పర్యావరణాన్ని



పరిరక్షించటమే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థను కూడా బలోపేతం చేయవచ్చునన్నారు. పిల్లలచేత పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. సాధారణ ప్రజానీకానికి ప్లకార్డులు, స్లోగన్స్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమానికి పి.వి.కె.భాస్కర్, హెచ్‌పిసిఎల్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రణీత్‌వర్మ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నీటిపారుదల శాఖ, ఇతర అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సర్వేలను వ్యక్తిగత కోణంలో చూడలేము : లగడపాటి



అమరావతి, సూర్య ప్రతినిధి : తెలంగాణ ఎన్నికల్లో కూకట్‌పల్లి నుంచి ప్రజా కూటమి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన నందమూరి సుహాసిని పరాజయంపై మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ స్పందించారు. సర్వేలను వ్యక్తిగత కోణంలో చూడలేమని, ఒక్కో నియోజకవర్గం విషయంలో ఒకరు గెలవచ్చు, ఒకరు ఓడిపోవచ్చని ఆయన తెలిపారు. కొన్ని సార్లు ఎన్నికల ప్రచారంలో జరిగే కొన్ని పరిణామాల వల్ల కూడా సర్వే ఫలితాల్లో గెలుస్తామని చెప్పిన స్థానాల్లో అభ్యర్థులు ఓడిపోవచ్చని, ఓడిపోతారని చెప్పిన స్థానాల్లో గెలిచిన సందర్భాలు కూడా ఉన్నాయని తెలిపారు.

ఎపిఎస్ఎస్‌డిసి ఇంటర్వ్యూలు

అమరావతి, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివ ద్ధి సంస్థ (ఎపిఎస్ఎస్‌డిసి) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2న (శనివారం) రాష్ట్ర వ్యాప్తంగా అడ్వాంటేజ్ ఏపీ- పేరుతో హెల్త్ కేర్ రంగంలో నిర్వహించిన కెరీర్ ఎక్స్ పోకి మంచి స్పందన వచ్చిందని సంస్థ ఎండి, సీఈవో డాక్టర్ కతిక శుక్లా తెలిపారు. 13జిల్లాల్లో జరిగిన కెరీర్ ఎక్స్ పోకి 2910 మంది నిరుద్యోగ యువత హాజరయ్యారు. హెల్త్ కేర్, ఫార్మా, మెడికల్, లైఫ్ సైన్సెస్ రంగాల నుంచి 150కిపైగా కంపెనీల ప్రతినిధులు హాజరై వారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూల్లో 1027 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్టు కతిక శుక్లా తెలిపారు. ముఖ్యంగా ఫార్మా ప్రొడక్షన్, కెమికల్ ఇంజనీర్స్, ల్యాబ్ టెక్నీషియన్స్, హాస్పిటల్ మార్కెటింగ్, మెడికల్ రిప్రజెంటేటివ్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు జరిగాయన్నారు. ఇప్పటి వరకు అన్ని రంగాలకు చెందిన కంపెనీలను ఆహ్వానించి జాబ్ మేళాలు నిర్వహించే వారమని, ఈసారి ఎంపిక చేసిన రంగాల్లో జాబ్ ఫెయిర్స్ నిర్వహిస్తున్నామని చెప్పారు.

ఇక ఫిబ్రవరి 9న ఐటి, ఎలక్ట్రానిక్స్, టెలికమ్యు నికేషన్, బిపివో, ఆటోమొబైల్, ఇన్ఫ్రాస్ట్రక్చర్, కన్‌స్ట్రక్షన్‌రంగాల్లో జాబ్ ఫెయిర్ ఉంటుంది. దీనికి బీటెక్, ఐటిఐ, డిప్లొమా పూర్తి చేసినవారు హాజరుకావచ్చు. ఫిబ్రవరి 16న బ్యాంకింగ్ ఫైనాన్సియల్ సర్వీసెస్ అండ్ఇ ఇన్సూరెన్స్, రీటైల్, హా స్పటాలిటీ, సెక్యూరిటీ సర్వీసెస్, ఈ కామర్స్, లాజిస్టిక్స్ రంగాల్లో జాబ్ ఫెయిర్ నిర్వహిస్తారని పదవ తరగతి, డిగ్రీ, పీజీ పాసైనవారు అర్హులని, ఆసక్తి ఉన్నవారు నమోదు చేసుకోవాలని కతిక శుక్లా సూచించారు.

బీజేపీనేతకు కళా వెంకట్రావ్ బహిరంగ లేఖ

వెలగపూడి, సూర్య ప్రతినిధి : బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షాకు మంత్రి కళా వెంకట్రావ్ బహిరంగ లేఖ రాశారు. 12 కేసుల్లో ఏ-1గా ఉన్న ప్రతిపక్ష నేత జగన్ మీకు ఎలా దోస్త్ అయ్యారని ప్రశ్నించారు. బడ్జెట్‌లో విభజన చట్టం, హామీల ప్రస్తావన లేదని, బడ్జెట్‌లో ఏపీకి కేటాయింపులు లేకపోవడం నమ్మకద్రోహమేనని లేఖలో దుయ్యబట్టారు. రాజధానిలో 38వేల కోట్ల పనులు జరుగుతుంటే కేవలం రూ. 1500 కోట్లే ఇచ్చారని విమర్శించారు. యూసీలు ఇవ్వలేదని అబద్ధాలు చెబుతున్నారని కళా వెంకట్రావు విమర్శించారు. విమర్శించారు.



అమెరికా అధ్యక్ష పీఠంపై భారతీయ సంతతి కన్ను

పోటా పోటీగా యత్నాలు ఆరంభించిన మహిళలు



స్వేచ్ఛ, సమానత్వం, పురుష వివక్ష గురించి ప్రపంచానికి అదే పనిగా లెక్చర్లు దంచే అగ్రరాజ్యం అమెరికా తన అధ్యక్ష పీఠం ఇప్పటి వరకూ ఒక్క మహిళకు దక్కకపోవడం లోతుగా ఆలోచించాల్సిన అంశం. ఇక అమెరికా ప్రజాస్వామ్య దేశమైనప్పటికీ అధ్యక్షుడిని ప్రజలు నేరుగా ఎన్నుకోరు. ప్రతినిధులు అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. అమెరికా అధ్యక్షుడు ఎంత శక్తిమంతుడో..అంత బలహీనుడు కూడా. తాజాగా మెక్సికో సరిహద్దుల్లో గోడ నిర్మించాలన్న ట్రంప్ నిర్ణయానికి అనేక అడ్డంకులు ఎదురవుతుండటమే ఇందుకు నిదర్శనం. హెచ్చరికలు, బెదరింపులతో ట్రంప్ కాలక్షేపం చేస్తున్నారు. 2020 అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రటిక్ పార్టీ తరపున పోటీ చేసేందుకు ఇద్దరు మహిళలు ఆసక్తి చూపుతున్నారు. హిందూ సంతతికి చెందిన వీరిద్దరూ భారతీయ మహిళలు కావడం విశేషం. తులసీ గబ్బర్డ్, కమలా హ్యారిస్ ఎన్నికల బరిలోకి దిగేందుకు ఉత్సాహంగా ఉన్నారు.

అమెరికా అధ్యక్ష ఎన్నిక కేవలం ఆ దేశానికి సంబంధించిన విషయం మాత్రమే కాదు. యావత్ ప్రపంచానికి ఆసక్తి కలిగించే అంశం. అమెరికా అధినేతగా అధ్యక్షుడు ఆ దేశ వ్యవహారాలనే కాకుండా ప్రపంచ స్థితిగతులను నిర్దేశించే సత్తా ఉంటుంది. అందువల్ల అగ్రరాజ్య ఎన్నికలు అందరికీ ఆసక్తి కలిగించేవే అనడంలో ఎలాంటి సందేహం లేదు. అమెరికా ఎన్నికలకు సంబంధించి కొన్ని ఆసక్తికరమైన అంశాలు ఉన్నాయి. ఇతర దేశాల్లో మాదిరిగా అమెరికాలో ఎన్నికల సంఘం రంగంలోకి దిగడం, ఎన్నికల తేదీలను నిర్ణయించడం అంటూ ఏమీ ఉండదు. ప్రతి నాలుగేళ్లకు ఒకసారి నవంబరు నెలలో వచ్చే మొదటి మంగళవారం ఏ తేదీ అయితే ఆ తేదీన ఎన్నికలు జరుగుతాయి. ఈ లెక్కన 2020 ఎన్నికలు నవంబరు 3, మంగళవారం జరగనున్నాయి. ఇది శతాబ్దాలుగా వస్తున్న సంప్రదాయం. నవంబరులో మొదటి మంగళవారం ఏ తేదీన వస్తే ఆ తేదేనే ఎన్నికలు నిర్వహిస్తారు. సహజంగా నవంబరు 1 నుంచి ఏడో తేదీలోగా ఎన్నికలు జరుగుతాయి.రెండు శతాబ్దాలకు పైగా అమెరికా చరిత్రలో ఇంతవరకూ ఒక్క మహిళ కూడా అధ్యక్ష పీఠాన్ని అలంకరించలేదు. 2020లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. తాను మరోసారి పోటీ చేస్తానని ట్రంప్ ప్రకటించారు.. ఆయనను పోటీకి చాలామంది డెమోక్రటిక్ పార్టీ నేతలు ఆసక్తిగా ఉన్నారు. డెమోక్రటిక్ పార్టీ నుంచి దాదావు డజను మంది వరకు రేసులో ఉన్నారు.

గతంలో మాజీ విదేశాంగ మంత్రి హిల్లరీ క్లింటన్, సెనెటర్ బెర్నీ శాండర్స్ కూడా ఈ పోటీలో ఉండటంతో 2016లో ఒక్కో రాష్ట్రంలో నామినేటింగ్ పోటీలు పెట్టారు. క్లింటన్, శాండర్స్ మధ్య చర్చల సంఖ్యను తగ్గించాలన్న పార్టీ నిర్ణయానికి నిరసనగా 2016లో డెమొక్రాటిక్ నేషనల్ కమిటీలో నాయకత్వ పదవిని వదులుకోవడం ద్వారా తులసీ గబ్బర్డ్ ఒక్కసారిగా పత్రికల పతాక శీర్షికలకు ఎక్కారు. వారిద్దరి మధ్య తక్కువ చర్చలు జరగడం వల్ల క్లింటన్కు మేలు జరిగిందని విశ్లేషకులు అన్నారు. దాంతో అప్పుడు హిల్లరీ క్లింటన్ డెమొక్రాటిక్ అభ్యర్థిత్వాన్ని ఖాయం చేసుకుని, ట్రంప్ మీద పోటీ చేసి ఓడిపోయారు. శాండర్స్కు మద్దతు పలికిన అతి తక్కువ మంది కాంగ్రెస్ సభ్యులలో ఒకరిగా తులసీ గబ్బర్డ్ అప్పట్లో నిలిచారు. సిరియా అధ్యక్షుడు బషరల్ అల్ అసద్ను రహస్యంగా కలిసినందుకు ఆమె విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఆయనను అధికారం నుంచి తొలగించడాన్ని తులసీ వ్యతిరేకించారు.

కమలా హ్యారిస్

డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థిత్వం కోసం పోటీ పడుతున్న మహిళ కమలా హ్యారిస్, అందరికంటే ఈమె పేరు ముందు ప్రచారంలోకి వచ్చింది. 2020లో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ పై పోటీకి దిగుతానని ప్రకటించింది భారత సంతతికి చెందిన సెనెటర్ కమలా హ్యారిస్. ఆమె భారతీయ సంతతికి చెందిన అమెరికా జాతీయురాలు. తల్లి భారతీయురాలు. తండ్రి ఆఫ్రికన్ అమెరికన్. అమెరికన్ భారతీయులు హ్యారిస్ అభ్యర్థిత్వం పట్ల అంతగా ఆసక్తి చూపడం లేదన్న వాదన ఉంది.

తండ్రి ఆఫ్రికన్ కావడమే ఇందుకు కారణమని చెబుతున్నారు.



1981 ఏప్రిల్ 12న జన్మించిన హ్యారిస్ పూర్తి శాకా హారి కావడం విశేషం. భారతీయతను ఎక్కువగా అభిమానిస్తారు. మహాత్మాగాంధీ నుంచి స్ఫూర్తి పొందాన ని చెప్పుకున్న మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ జయంతిని.. అమెరికన్లు జరుపుకుం టు న్న సమయంలో తాను అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్నానని ప్రకటించడం గర్వంగా ఉందని చెప్పింది.

అధ్యక్ష పదవికి పోటీ పడుతున్న తొలి భారత సంతతి సెనేటర్గా ఆమె రికార్డులకెక్కారు. ట్రంప్ విధా నాలను విమర్శిస్తూ కమలా హ్యారిస్ ఇటీవల వార్తల్లో నిలుస్తున్నారు. అమెరికా రాజకీయాల్లో ఇప్పటికే కీలక పాత్ర పోషిస్తున్న పలువురు భారతీయ అమెరికన్లు దేశ అధ్య క్ష పదవికీ పోటీ పడేందుకు సిద్ధమయ్యారు. డెమోక్ర టిక్ పార్టీ తరఫున అధ్యక్ష పదవి నామినేషన్ కోసం పోటీ పడుతు న్న వారిలో హ్యారిస్ నాలుగో వ్యక్తి. తాను అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతున్నా అని ఆమె ట్వీట్ చేశారు. ప్రజల కోసం అన్న నినాదం తన ప్రచారాంశమని తెలిపారు కమలా హ్యారిస్. భారతీయ అమెరికన్ సంతతికి చెందిన నాయకులు మాట్లాడుతూ హ్యారిస్ భారత్, కరీబియన్ సంతతికి చెందినవారని, ఆమెకు శ్వేతసౌధంపై స్పష్టమైన అభిప్రాయం ఉందని చెవుతున్నారు.

ట్రంపిజానికి వ్యతిరేకంగా

ట్రంపిజంను వ్యతిరేకిస్తున్నట్లు ఆమె వెల్లడించిన మరుసటి రోజే వాషింగ్టన్ పోస్ట్ ఆమెపై కథనం ప్రచురించారు. అమెరికా తొలి మహిళా అధ్యక్షురాలు కాగలిగే సామర్థ్యం ఉన్న మహిళ అని పత్రిక పేర్కొంది. ఇప్పటికే సెనేటర్గా గెలిచి రికార్డు సృష్టించారని, ఆమెకు కాలిఫోర్నియా అటార్నీ జనరల్గా, డెమోక్రట్ పార్టీలో నేతగా మంచి ట్రాక్ రికార్డు ఉందని తెలిపింది. అంతేకాకుండా అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులను దిగిపోబోయే ఒబామా, జోయ్ బిడెన్ల మద్దతు కూడా ఉంది. ఇది హారిస్‌కు తన ప్రొఫైల్ మరింత మెరుగు పరుచుకునేందుకు బాగా సహాయపడుతుందని, 2020లో అధ్యక్ష ఎన్నికల్లో ఆమె పోటీ పడే అవకాశముందని హఫ్ఫింగ్టన్ పోస్ట్ తన కథనంలో ఉటకించింది.

నెలక్రితం ఆమె అయోవాలో పర్యటించడం ఈ వాదనలకు బలంచేకూరుస్తోంది. 2020 అధ్యక్ష ఎన్నికల ప్రక్రియలో భాగంగా తొలి ప్రైమరీ అక్కడే జరగనుంది. ఆ పర్యటనలో హ్యారిస్ ప్రసంగించిన తీరు మాజీ అధ్యక్షుడు ఒబామాను గుర్తుకుతెచ్చిందని మీడియా పేర్కొంది.భారత సంతతి నుంచి తొలి సెనెటర్గా ఎన్నికైన కమలా హ్యారిస్ను ఫిమేల్ ఒబామా అని పిలుస్తారు. గత రెండేళ్లలో డెమొక్రటిక్ పార్టీలో మంచి గుర్తింపు దక్కించుకున్న ఆమె..అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్కు దీటుగా ఎదిగారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే ట్రంప్ను హ్యారిస్ సులువుగా ఓడిస్తారని ఓ సర్వేలో తేలడం విశేషం.

భారీగా నిధులు

అధ్యక్ష ఎన్నికల రేసులోనికి వస్తున్నట్లుగా ప్రకటించిన వెనువెంటనే కమలా హ్యారిస్కు 24 గంటల్లోనే పది లక్షల డాలర్లు నిధులుసమకూరాయి. గుడ్‌మార్నింగ్ అమెరికా ప్రోగ్రాంలో ఎబిసి టివి కమలా హ్యారిస్‌తో నిర్వహించిన ఇంటర్వ్యూలో ఆమె అధ్యక్ష ఎన్నికల్లో తలపడుతున్నట్లు వెల్లడించారు. 38వేల మంది దాతలు ఆమెకు 1.5 మిలియన్ డాలర్లు ప్రచారం కోసం ఇచ్చారు. భారతీయ సంతతికి చెందినమొట్టమొదటి మహిళగా కమలా హ్యారిస్ ఇవుడు సెనేటర్గా ఉన్నారు. 2020 అధ్యక్ష ఎన్నికలకు పోటీచేస్తానన్న ప్రకటనతోనే ఆమెకు భారీగా నిధులు వచ్చిపడుతున్నాయి. మొదటి 12 గంటల్లోనే హ్యారిస్ ప్రచారంకోసం మిలియన్ డాలర్లు వచ్చాయి. సగటున విరాళం 37 డాలర్లుగా ఉందని వాల్‌స్ట్రీట్ జర్నల్ వెల్లడించింది. వాణిజ్యరంగంనుంచే హ్యారిస్ 1.10 లక్షల డాలర్ల నిధులను సమీకరించారు. టోటే బ్యాగ్, ఆమె ముఖచిత్రంతో ఉన్న టీషర్టులను సేకరించారు. టీషర్టులపై ప్రజలకోసం కమలాహ్యారిస్ అన్న నినాదాలున్నాయి.

డెమొక్రాట్లలోనే గట్టి పోటీ

డెమొక్రాటిక్ పార్టీ ప్రైమరీలలో పాల్గొనే విషయమై కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు మసాచుసెట్స్‌కు చెందిన అమెరికా సెనెటర్ ఎలిజబెత్ వారెన్ ప్రకటించారు. కాగా తన ప్రచారంలో ప్రధాన ఇతివృత్తం.. యుద్ధం, శాంతి అని తులసీ గబ్బర్డ్ చెప్పారు. డెమొక్రాటిక్ పార్టీ తరఫున ఈసారి అభ్యర్థి త్వం కోసం చాలామంది పోటీ పడుతున్నారు. వాళ్లలో సెనెటర్లు కమలా హారిస్, కోరీ బుకర్, కిర్స్టెన్ గిల్లిబ్రాండ్, మాజీ ఉపాధ్యక్షుడు జో బిడెన్ ఉన్నారు. మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామాకు హౌసింగ్ సెక్రటరీగా వ్యవహరించిన జూలియన్ కాస్ట్రో కూడా డిసెంబరులో ఒక కమిటీని ఏర్పాటుచేసారురు. ట్రంప్ మీద పోటీ చేసేందుకు అభ్యర్థిని ఎన్నుకోడానికి డెమొక్రాట్లు గట్టిగా పోటీ పడుతున్నారు.

తులసీ గబ్బర్డ్

అమెరికా అధ్యక్ష ఎన్నికలలో పోటీ పడుతున్న మరో మహిళ తులసీ గబ్బర్డ్. ఇప్పటికే అమెరికా కాంగ్రెస్‌కు ఎన్నికైన తొలి హిందూ వ్యక్తిగా రికార్డు సృష్టించిన తులసీ గబ్బర్డ్ 2020 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీలో నేనుండటం ఖాయం అని ప్రకటించుకున్నారు. ఇరాక్ యుద్ధంలో పాల్గొన్న తులసి 2020లో అమెరికా అధ్యక్షురాలు కావచ్చునని ఆమె సన్నిహితుడు ప్రముఖ ఇండియన్–అమెరికన్ డాక్టర్ సంపత్ శివంగి ఇటీవల లాస్ ఏంజెల్స్‌లో జరిగిన మెడ్ట్రానిక్ కాన్ఫరెన్స్‌లో ప్రకటించారు. సంపత్ ఈ మాటలు చెప్పిన మరుక్షణం సభలో పాల్గొన్న వారంతా లేచి నిల్చుని తమ సంఘీభావం తెలియజేయటం విశేషం. అయితే తులసి ఈ సమావేశంలోఉన్నప్పటికీ, అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడంపై స్పందించలేదు. ఇప్పటికే డెమొక్రాటిక్ పార్టీ నేత తులసి గబ్బర్డ్ హవాయ్ నుంచి నాలుగుసార్లు కాంగ్రెస్కు ఎన్నికయ్యారు. ఆమె అధ్యక్ష పదవికి పోటీ చేయడంపై ఈ ఏడాది చివరికి ఓ నిర్ణయం వెలువడవచ్చునని ఆమె సన్నిహితులు చెప్తున్నారు

హిందూ మతంపై అధ్యయనాలు

వాస్తవానికి తులసీ గబ్బర్డ్ శ్వేతజాతి అమెరికన్. అయితే హిందూ అమెరికన్లకు ఆమె ప్రతినిధిగా నిలిచారు. తులసీ గబ్బర్డ్ హిందూ మతంపై ఎన్నో అధ్యయనాలు చేశారు. మేరీ ల్యాండ్, వర్జీనియా ప్రాంతాల్లోనూ, వాషింగ్టన్ లోనూ 2012లో ఆమె ప్రమాణస్వీకారం సందర్భంగా పలువురు హిందూ దేవాలయాల్లో గంటలు మోగించారు. గబ్బర్డ్ వాస్తవానికి భారతీయ అమెరికన్ కాదు. అయితే హిందూ మతంపై ఆసక్తి చూపిన మహిళగా గుర్తింపు పొందారు. మెడలో హారం, చేతిలో భగవద్గీత తో కన్పించే తులసి అంటే ప్రవాస భారతీయులకు, భారతీయ అమెరికన్లకు ఎంతో అభిమానం, అమెరికన్ సమోవా సంతతికి చెందిన తులసి 2002 లో హవాయి రాష్ట్ర ప్రతినిధిగా ఎన్నికయ్యారు. ఇరాక్ పై అమెరికా యుద్ధం ప్రకటించే నాటికి ఆమె సైన్యంలో ఉన్నారు. 2012లో కాంగ్రెస్కు ఎన్నికైన తొలి హిందువుగా తులసీ గబ్బార్డ్ ఘనత సాధించారు. అమెరికాలో సైన్యంలో పని చేశారు. ఇరాక్ యుద్ధంలో పని చేశారు. కువైట్ లో యుద్ధం ప్రకటించే నాటికే హవాయి నేషనల్ గార్డుగా, ఆర్మీ కెప్టన్గా సేవలందించారు. ఉగ్రవాదాన్ని వ్యతిరేకిం చే తులసి 2011లో సిరియా అధ్యక్షుడు అల్ బహర్ అసద్‌ను కలవడం వివాదాస్పదం అయింది కూడా . అమెరికాలో వుట్టి పెరిగిన తులసీ యుక్తవయస్సులో హిందూమతాన్ని స్వీకరించారు. తను అమెరికా అధ్యక్ష పదవికి అభ్యర్థిని అయితే వాతావరణ మార్పులు, ఆరోగ్య పథకాలు, క్రిమినల్ జస్టిస్ తదితర అంశాల్లో నెలకొన్న సమస్య లను పరిష్కరిస్తానని తులసీ గబ్బర్డ్ హామీ ఇస్తున్నారు. అంతర్జాతీయంగా శాంతిని పెంపొందించేందుకు అవసరమైన చర్యలు చేపడతానని చెబుతున్నారు.. ఆమెకు భారత్ అంటే వల్లమాలిన అభిమానం. ప్రధాని మోదీ గుజరాత్ సీఎంగా ఉన్న సమయంలో అమెరికా పర్యటనకు వీసా నిరాకరించడాన్ని ఆమె వ్యతిరేకించారు. మోదీ న్యూయార్క్ పర్యటన సందర్భంగా మాడిసన్ స్క్వేర్ లో ప్రసంగించినప్పుడు ఆయనను కలసి అభినందించారు. ఇంతటి విస్తృఎత, ఆసక్తికర నేపథ్యం గల తులసి ఎన్నికల బరిలోకి దిగితే పార్టీతో పాటు ప్రవాస భారతీయులు, అమెరికన్ భారతీయులు ఆమెకు మద్దతు పలకడం ఖాయం. తులసి తల్లి శ్యామల తమిళ మహిళ. ఆమె జమైకా వాసిని పెళ్లి చేసుకుని అక్కడే స్థిరపడ్డారు.





మొత్తానికి 2020 లో జరిగే అమెరికా అధ్యక్ష ఎన్నికలు ఆసక్తి కరంగా మారింది.బారతీయ సంతతి మహిళలు పోటీ చేయడం ఇదే ప్రథమం అవుతుంది. డెమొక్రటిక్ పార్టీ వీరిలో ఎవరిని ఎంపిక చేసినా అది చరిత్ర అవుతుంది. భారతీయులకు గర్వ కారణం అవుతుంది. ఎవరు విజేతగా నిలచినా భారత్‌తో పాటు యావత్ ప్రపంచం జేజేలు పలుకుతుందన్నది నిజం.

– ఎం.వి.ఎస్. లక్ష్మి, హైదరాబాద్



జాక్‌పాట్ కొట్టిన రాజ్‌పుట్




నాగార్జున కెరియర్లో చెప్పుకోదగిన చిత్రాల జాబితాలో 'మన్మథుడు' ముందు వరుసలో కనిపిస్తుంది. విజయ్ భాస్కర్ దర్శకత్వం వహించిన ఈ సినిమా, యూత్‌తో పాటు ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఒక రేంజ్‌లో ఆకట్టుకుంది. అప్పటినుంచి ఈ సినిమాకి సీక్వెల్ చేయాలనే ఆలోచనలో నాగార్జున వున్నారు. అది ఇప్పటికి కుదిరింది.
నాగార్జున హీరోగా.. ఆయన సొంత బ్యానర్లో ఈ సినిమా నిర్మితం కానుంది. రాహుల్ రవీంద్రన్ ఈ సినిమాకి దర్శకుడిగా వ్యవహరించనున్నాడు. ఈ సినిమాలో ఇద్దరు కథానాయికలకు చోటు వుంటుందట. ఒక కథానాయికగా పాయల్ రాజ్‌వుత్‌ను ఎంపిక చేసినట్టుగా తెలుస్తోంది. 'ఆర్ ఎక్స్ 100' సినిమాతో పాయల్‌కి యూత్‌లో ఒక రేంజ్‌లో క్రేజ్ పెరిగిపోయింది. ఆల్రెడీ రవితేజ సినిమాలోనూ ఆమె ఒక కథానాయికగా ఎంపికైంది. నాగార్జున సరసన నటించే సూపర్ ఛాన్స్ ఆమె కెరియర్ మరింత స్పీడ్‌గా ముందుకు తీసుకెళుతుందేమో చూడాలి!!

నాని నిర్మాతతో నాని




నేచురల్ స్టార్ నాని హీరోగా మంజుల ఘట్టమనేని కాంబినేషన్‌లో ఓ చిత్రం రానుందని సినీ పరిశ్రమలో టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం నాని జెర్సీ చిత్రంలో నటిస్తున్నారు. ఆ చిత్రం ఫినిష్ అయిన వెంటనే కమిట్ అయిన మరో రెండు ప్రాజెక్టులు చేయాల్సి వుంది నాని. వీటి తర్వాత మంజుల చిత్రం చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. మంజుల అడ్వాన్స్‌లు ఇటు విక్రమ్ కుమార్ దగ్గర, మారుతి దగ్గర కూడా వున్నాయి. కానీ విక్రమ్ కుమార్ సినిమా అశ్వనీదత్‌కు వెళ్లిపోయింది. సాధారణంగా హీరో నాని ఒక సినిమా పూర్తయ్యే స్టేజ్‌లో వుంటే తప్ప మరో సినిమా ప్రకటించరు. ప్రస్తుతం సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో జెర్సీ సినిమా చేస్తున్నారు. ఆ తరువాత అశ్వనీదత్‌తో సినిమా స్టార్ట్ కావడానికి రెడీగా వుంది. అలాగే దిల్ రాజు–ఇంద్రగంటి కాంబినేషన్‌లో నాని ఓ సినిమా చేయాల్సి వుంది. దాంతో ఇప్పుడు మారుతి కాంబినేషన్‌లో మంజుల సినిమా ఒకటి లైన్‌లో వుంది. ఇదిలావుంటే మారుతి ఓ సినిమాను గీతాకు చేయాల్సి వుంది. అందువల్ల గీతా–నాని కాంబినేషన్ కూడా లైన్‌లో వుంది. మరి నాని ఇటు గీతా–మారుతికి చేయాలా? ఇంద్రగంటి–దిల్ రాజుకు చేయాలా? లేక మంజుల–మారుతి కాంబినేషన్‌లో చేయాలా? ఇవన్నీ కూడా విక్రమ్ కుమార్ సినిమా తరువాతనే. అందువల్ల కాస్త గ్యాప్ తీసుకుని నిర్ణయం తీసుకునే అవకాశం వుంది. ఎవరి కథ నచ్చితే వాళ్లను బట్టి, నిర్మాతను ఫిక్స్ చేసుకునే అవకాశం వుంది అని.. నాని వైపు నుంచి వినవస్తున్న సంగతి!!

నీదీ నాదీ ఒకటే లోకం అంటున్నాడు



రాజ్‌తరుణ్‌తో దిల్‌రాజు నిర్మించిన లవర్ పూర్తి స్థాయిలో నిరాశపరిచింది. అయినా సరే రాజ్‌తరుణ్‌పై దిల్‌రాజు నమ్మకం సన్నగిల్లలేదు. సరైన కథ కుదిరితే రాజ్ తరుణ్ మంచి రిజల్ట్ డెలివర్ చేయగలడనే నమ్మకంతో.. అతనితో మరో సినిమా తెరకెక్కించేందుకు రాజు సన్నాహాలు చేస్తున్నారు. లవర్ అనంతరం వీరి కలయికలో రూపొందే సినిమాకి నీదీ నాదీ ఒకే లోకం అనే టైటిల్ రిజిస్టర్ చేయించారని సమాచారం!!

దేవ్‌దే కాపాడాలి



మహేష్‌బాబుతో రకుల్‌ప్రీత్ నటించిన స్పైడర్ సూపర్ ఫ్లాప్ అవ్వడం.. ఆ చిత్రానికి సంబంధించిన అందరి కంటే రకుల్‌ప్రీత్‌కి ఎక్కువ ఎఫెక్ట్ అయింది. లక్కీగా ఆమె చేతిలో వేరే భాషల సినిమాలు ఉన్నాయి కాబట్టి సరిపోయింది. లేకుంటే ఈపాటికి ఈ అమ్మడు తట్టాబుట్టా సర్దుకోవాల్సి వచ్చేది. ఆ చిత్రానికి ముందు కూడా రకుల్ నటించిన రారండోయ్ పండగ చేద్దాం కూడా సోసో అనిపించుకుంది. ఈ నేపథ్యంలో తన తాజా చిత్రం దేవ్‌పై రకుల్ గంపెడు ఆశలు పెట్టుకుంది. ఇంతకుముందు కార్తీతో ఖాకీ అనే చిత్రంలో నటించిన రకుల్‌కి దేవ్ సినిమా విజయం సాధించడం చాలా అవసరం. ప్రస్తుతం రకుల్ చేతిలో సూర్య ఎన్.జి.కె, మార్జావిన్, ఎస్.కె.14 వంటి తమిళ చిత్రాలతోపాటు దేదే ప్యార్ దే అనే హిందీ చిత్రం, వెంకీ మామ అనే తెలుగు సినిమా ఉన్నప్పటికీ.. దేవ్ కూడా నిరాశపరిస్తే ఆమె కెరీర్ మరిన్ని చిక్కుల్లో పడడం తథ్యం!!

కొత్తా దేవుళ్లండి బాబూ

కొత్త నీరొచ్చినప్పుడు పాత నీరు కిందకి పోవడం సహజంగా జరిగేదే. సినిమాల్లో కావొచ్చు, రాజకీయాల్లో కావొచ్చు.. కొత్తతరానికి పాతతరం దారివ్వాల్సిందే. ప్రస్తుతం బాలీవుడ్‌లో జరుగుతున్నదిదే. షారుక్ ఖాన్, సల్మాన్ ఖాన్, అమీర్ ఖాన్, అక్షయ్ కుమార్, అజయ్ దేవగన్ వంటి సూపర్ స్టార్స్ స్థానంలో కొత్త స్టార్స్ వస్తున్నారు. రణవీర్ సింగ్, రణబీర్ కపూర్, ఆయుష్మాన్ ఖురానా, రాజ్ కుమార్ రావు, టైగర్ ష్రాఫ్, వరుణ్ ధావన్ వంటి కుర్రోళ్ళు.. పైన పేర్కొన్న సీనియర్ హీరోలకు చాలా గట్టిగా సవాలు విసురుతున్నారు. ఇప్పటికిప్పుడు ఈ సీనియర్ హీరోల ఉనికికి ప్రమాదమేమీ ఉండకపోవచ్చు కానీ.. వీళ్ళ ధాటికి తట్టుకొని మరికొన్నాళ్లు సీనియర్ హీరోలు రాజ్యమేలడం మాత్రం కష్టమే.




రణవీర్ సింగ్:
'బ్యాండ్ బాజా బారాత్'తో హీరోగా ఎంట్రీ ఇచ్చిన రణవీర్.. తొలిచిత్రంతోనే మంచి హిట్ కొట్టి, తను హీరో మెటీరియల్ అని నిరూపించుకున్నాడు. దీపికతో తొలిసారి అతను జత కట్టిన 'రామ్ లీలా' అతనిలో ఓ సూపర్ స్టార్ ఉన్నాడని చెప్పకనే చెప్పింది. ఆ చిత్రం తర్వాత కూడా రణవీర్ ఖాతాలో కొన్ని హిట్లున్నప్పటికీ.. దీపికతో నటించిన బాజీరావు మస్తానీ, పద్మావత్' చిత్రాలు అతనికి తిరుగులేని విజయాలు అందించాయి. దీపికను పెళ్లాడడం అతని పాపులారిటీని మరింత పెంచింది. 'సింబా' సూపర్ హిట్ అవ్వడం అందుకు మంచి ఉదాహరణ. రణవీర్ నటించిన గుల్లి భాయ్ త్వరలో విడుదల కానుంది.

రణబీర్ కపూర్:
రిషి కపూర్ తనయుడిగా తెరంగేట్రం చేసిన రణబీర్ తొలి చిత్రం 'సావరియా' సోసో అనిపించుకుంది. 'వేక్ అప్ సిద్, అజబ్ ప్రేమ్ కీ గజబ్ కహానీ, బర్ఫీ, ఏ జవానీ హై దివానీ' వంటి చిత్రాలతో మంచి హిట్స్ అందుకొని.. సూపర్ స్టార్‌డమ్‌కి చేరువవుతున్న తరుణంలో.. కథల ఎంపికలో అతను చూపిన ఉదాసీనత అతని కెరీర్‌పై ప్రభావం చూపింది. అయితే.. రణబీర్ నటించిన 'సంజు' అతనికి తిరుగులేని విజయం అందివ్వడమే కాదు.. నేటి యువతరంలో అతనికి సాటి రాగల హీరోలు లేరని చాటి చెప్పింది. రణబీర్ నటిస్తున్న 'బ్రహ్మాస్త్ర, శంషేరా' చిత్రాలు విడుదలకు సిద్ధం అవుతున్నాయి.





రాజ్‌కుమార్‌రావు:
ఎల్.ఎస్.డి, రాగిణి ఎంఎంఎస్, గ్యాంగ్స్ ఆఫ్ వాసిపూర్, కైపోచి, క్వీన్, బరైలీ కి బర్ఫీ, స్త్రీ' వంటి చిత్రాలతో తన ప్రత్యేకతను చాటుకున్న రాజ్ కుమార్‌రావు కూడా నటన పరంగానే కాదు.. కథల ఎంపిక పరంగానూ అందరినీ విశేషంగా ఆకట్టుకుంటున్నాడు. రాజ్‌కుమార్‌రావు నటిస్తున్న మెంటల్ హై క్యా, మేడ్ ఇన్ చైనా, షిమ్లా మిర్చి చిత్రాలు విడుదల కానున్నాయి.

ఆయుష్మాన్ ఖురాన్:
ఈరోజున ఆయుష్మాన్ ఖురానాకి యూత్‌లో ఎంత ఫాలోయింగ్ ఉందంటే.. అతను నటించిన సినిమా అంటే చాలు.. థియేటర్స్‌కి క్యూ కడుతున్నారు. తొలి చిత్రం 'విక్కీ డోనర్' మొదలుకుని.. గతేడాది విడుదలైన 'అందాదున్, బధాయి' వరకు అతను నటించిన సినిమాలన్నీ సూపర్ హిట్ అయ్యాయి. ముఖ్యంగా కథల ఎంపికలో అతను చూపించే వైవిధ్యం అతనికి లెక్కకు మిక్కిలిగా అభిమానులని తెచ్చిపెడుతోంది.



వరుణ్ ధావన్: ప్రముఖ దర్శకుడు డేవిడ్ ధావన్ తనయుడైన వరుణ్ ధావన్‌కి అయితే ఇప్పటివరకు అపజయం లేదు. తొలిచిత్రం 'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్' మొదలుకొని మొన్నటి అక్టోబర్, సూయిదాగా' వరకు వరస విజయాలతో దూసుకుపోతున్నాడు వరుణ్ ధావన్.

టైగర్ ష్రాఫ్:
ప్రముఖ హీరో జాకీ ష్రాఫ్ వారసుడిగా ఎంట్రీ ఇచ్చిన టైగర్ ష్రాఫ్.. బాఘీ, బాఘీ–2 చిత్రాలతో సూపర్ హిట్స్ సాధించాడు. పైన పేర్కొన్న హీరోల్లో రణవీర్ సింగ్‌కి తప్ప మిగతా హీరోలకు లేని బాడీ, ఫైటింగ్ స్కిల్స్ టైగర్ సొంతం. ఇదే ఊపులో టైగర్ ఖాతాలో మరో రెండు మూడు హిట్స్ పడితే.. ఇక అతని స్టార్‌డమ్‌కి తిరుగుండదు!!



ఈజిప్ట్‌లో 40కి పైగా మమ్మీల గుర్తింపు

- మమ్మీలలో 12 మంది చిన్నారులు, ఆరు జంతువులు
- కైరోకు 260 కిలో మీటర్ల దూరంలో మమ్మీల గుర్తింపు
- గత ఫిబ్రవరి నుంచి తవ్వకాలు జరుపుతున్న పురాతత్వ శాఖ అధికారులు

కైరో : ఈజిప్ట్‌లో 40కి పైగా మమ్మీలను పరిశోధకులు గుర్తించారు. మధ్య ఈజిప్ట్ ప్రాంతంలోని ఓ పురాతన శ్మశానవాటికలో వీటిని కనుగొన్నారు. ఈ ప్రాంతం కైరోకు దక్షిణ దిశగా 260 కిలో మీటర్ల దూరంలో ఉంది. ఈ మమ్మీలు టాలెమాయిక్ కాలానికి చెందినవని ఈజిప్ట్ పురాతత్వ శాఖ తెలిపింది. తాజాగా బయటపడిన మమ్మీల్లో పెద్దలు, పిల్లలతో పాటు జంతువులు కూడా ఉన్నాయి. ఈ సందర్భంగా పురాతత్వ శాస్త్రవేత్త రమీ రస్మీ మాట్లాడుతూ, తాము గుర్తించిన మమ్మీలలో 12 మంది చిన్నారులు, ఆరు జంతువులు కూడా ఉన్నట్లు తెలియజేశారు. మిగిలిన వారిలో పురుషులు, మహిళలు ఉన్నారని తెలిపారు. మరో పురాతత్వ శాస్త్రవేత్త మొహమ్మద్ రగబ్ మాట్లాడుతూ, భూమికి తొమ్మిది మీటర్ల లోతున రెండు సమాధులను కనుగొన్నామని, వీటిలో ఆరుకు పైగా గదులు ఉన్నాయని చెప్పారు. గత ఏడాది ఫిబ్రవరి నుంచి మిన్యా సమాధులు ఉన్న ప్రాంతంలో పురావస్తు శాఖ అధికారులు తవ్వకాలు చేపట్టారు. ఈ సమాధులు బూర్జువా కుటుంబాలకు చెందినవై ఉండవచ్చని భావిస్తున్నారు.

సంచలనం కోసం వార్తలు రాస్తారా?

- ఉప రాష్ట్రపతి వెంకయ్య ఆవేదన
- ఒకప్పుడు సామాజిక సమస్యలు పారదోలేందుకు వార్తలు రాసేవారు
- ఇప్పుడు స్వార్థ ప్రయోజనాల కోసం రాస్తున్నారు
- జర్నలిజం మౌలిక స్వరూపం దెబ్బ తింది

కొచ్చి : ప్రస్తుతం మీడియా అనుసరిస్తున్న వైఖరిపై ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పాత్రికేయ వృత్తి ఓ మిషన్‌లా ఉండేదని, సమాజాన్ని పట్టి పీడిస్తున్న సమస్యలను పారదోలేందుకు భయం లేకుండా వార్తలు రాసేవారని వెంకయ్య గుర్తు చేశారు. కానీ, ఇప్పుడు పరిస్థితి పూర్తిగా తారుమారైందని ఆయన అన్నారు. సంచలనం కోసం ప్రత్యేకించడం, పెయిడ్ ఆర్టికల్స్, పక్షపాత వైఖరి నేటి పాత్రికేయానికి పెద్ద శాపాలుగా పరిణమించాయని అన్నారు. కొల్లాం ప్రెస్ క్లబ్ గోల్డెన్ జూబ్లీ ప్రారంభ వేడుకలలో ఉప రాష్ట్రపతి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తాము ఏమి చేస్తున్నామో ఫోర్త్ ఎస్టేట్ ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. సంచలనం కోసం ప్రయత్నించడం, చెల్లింపు వార్తలు, పక్షపాత వైఖరితో పాటు నకిలీ వార్తలు కూడా జర్నలిజానికి పెను సమస్యగా పరిణమించాయని అన్నారు. బ్రిటిష్ పాలనలోను, ఎమర్జెన్సీ సమయంలోనూ వార్తా పత్రికలు కీలక పాత్ర పోషించాయని వెంకయ్య గుర్తు చేశారు. వ్యాపార సంస్థలు, రాజకీయ పార్టీలు.. ఇలా ఎవరికి వారే తమ స్వప్రయోజనాల కోసం సొంతంగా మీడియాను ఏర్పాటు చేసుకోవడం వల్ల జర్నలిజం మౌలిక స్వరూపం దెబ్బ తింటోందని వెంకయ్య ఆవేదన వ్యక్తం చేశారు. తాము ప్రచురించే వార్తల్లో ఇతరుల మనోభావాలు దెబ్బ తినకుండా, ఇష్టారీతిన వార్తలు రాయకుండా మీడియా సంస్థలు నియంత్రణ పాటించాలని ఉప రాష్ట్రపతి కోరారు.



యోగీకి ల్యాప్‌టాప్ అంటేనే తెలియదు...ఎలా ఇస్తారు?



లక్నో : ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌పై రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ విమర్శలు గుప్పించారు. యోగికి ల్యాప్‌టాప్ అంటేనే తెలియదని, అలాంటి వ్యక్తి ల్యాప్‌టాప్‌లు ఎలా ఇస్తారని అన్నారు. అంతే కాకుండా యోగి ప్రభుత్వం యువతకు చేసిందేమీ లేదని మండిపడ్డారు. సమాజ్‌వాదీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు విద్యార్థులకు పెద్ద ఎత్తున ల్యాప్‌టాప్‌లు అందజేశామని, ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం అంత మొత్తంలో విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు ఇవ్వలేదని పేర్కొన్నారు. 'మన ముఖ్యమంత్రి ఒక బాబా. ఆయనకు ల్యాప్‌టాప్ గురించి ఏ విషయమూ తెలియదు. అతడి నుంచి మనం ఇంకేమి ఆశిస్తాం. గంగా ఎక్స్‌ప్రెస్‌వే లాంఛనంగా ప్రారంభించినప్పటికీ గంగా నది శుభ్రతకు ఆయన తీసుకున్న చర్యలు ఏమీ లేవు' అని అఖిలేష్ విమర్శించారు. అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. యువతకు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న నరేంద్ర మోడీ హామీ ఏమైందని ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వం అన్ని విధాల విఫలమైందని అఖిలేష్ విమర్శించారు. 2013లో అఖిలేష్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థులకు లాప్‌టాప్‌లు అందజేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎన్నికల మానిఫెస్టోలో పేర్కొన్న విధంగా దీనిని అమలు చేశారు.

కోరేగావ్ భీమా కేసులో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మనవడి అరెస్ట్

- మావోయిస్టుల మద్దతు ఉన్న సమావేశానికి ప్రొఫెసర్ ఆనంద్
- ఉద్రేకపూరిత ఉపన్యాసంతో ప్రజలను రెచ్చగొట్టారని అభియోగాలు
- ఆయన అరెస్ట్ చట్ట విరుద్ధమన్న న్యాయస్థానం



ముంబయి : కోరేగావ్ భీమా యుద్ధ స్మారకం వద్ద హింసాత్మక ఘటనలు చోటు చేసుకునేలా ఉపన్యసించి ప్రజలను రెచ్చగొట్టారన్న ఆరోపణలపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు వరుసకు మనవడయ్యే ప్రొఫెసర్ ఆనంద్ తెల్‌తుంబ్డేను శనివారం పుణె పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 2017 డిసెంబర్ 31న ఎల్గార్ పరిషత్‌లో నిర్వహించిన ఓ సమావేశానికి ఆనంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశానికి మావోయిస్టుల మద్దతు ఉంద ని, ఉద్రేక పూరితం గా ప్రసంగించి ప్రజలను రెచ్చగొట్టారని ఆనంద్‌పై అభియోగాలు నమోదయ్యాయి. ప్రొఫెసర్ ఆనంద్ ప్రసంగించిన మరునాడే కోరేగావ్ భీమా యుద్ధ స్మారకం వద్ద హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయని పోలీసులు చెబుతున్నారు. శనివారం ముంబయి విమానాశ్రయానికి వచ్చిన ఆనంద్‌ను పుణె పోలీసులు అదుపులోకి తీసుకు ని అదనపు సెషన్స్ కోర్టు జడ్జి కిశోర్ వదానే ఎదుట హాజరు పరిచారు. ఆనంద్ అరెస్ట్ పై న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల 11 వరకు ఆయన ను అరెస్ట్ చేయకుండా సుప్రీం కోర్టు ఆదేశాలు ఉన్నట్టు పేర్కొన్నారు. ఆయన అరెస్ట్ చట్టవ్యతిరేకమని, వెంటనే విడుదల చేయాల ని పోలీసు లను ఆదేశించారు. అయి తే, ఆనం ద్ పెట్టుకున్న ముందస్తు బెయిలు పిటిషన్‌ను సెషన్స్ కోర్టు కొట్టివే యడం వల్లే తాము ఆయనను అరెస్ట్ చేసినట్టు పోలీసులువివరణ ఇచ్చారు.

కుమారస్వామి బడ్జెట్ అనుమానమే: బీజేపీ

బెంగళూరు : ఈ నెలలో శాసన సభలో కర్నాటక ముఖ్యమంత్రి కుమారస్వామి బడ్జెట్ ప్రవేశ పెట్టడం అనుమానంగా కనిపిస్తోందని భారతీయ జనతా పార్టీ వ్యాఖ్యానించింది. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం లోక్ సభలో సమర్పించిన బడ్జెట్‌లో రైతులు, కార్మికులపై వరాల వర్షం కురిపించడంతో పాటు అన్ని వర్గాల సంక్షేమానికి తాయిలాలు అందించినందుకు పార్టీ శ్రేణులు రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు జరుపుకున్నారు. జిల్లా, తాలూకా కేంద్రాల్లో ఈ సంబరాలు జరిగాయి. బెంగళూరు లోని టౌన్ హాల్ వద్ద జరిగిన ప్రధాన కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి ఆర్. అశోక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భారీ సంఖ్యలో గుమిగూడిన కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. మోడీ జనాకర్షక బడ్జెట్‌తో ప్రతిపక్షాల్లో వణుకు ప్రారంభం అయిందన్నారు. మోడీ సంక్షేమ బడ్జెట్‌ను కాంగ్రెస్ నేతలు విమర్శించడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఇంతవరకు రైతు రుణాల మాఫీ విషయంలో ఒక స్పష్టత ఇవ్వలేకపోయినా రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి పియూష్ గోయెల్ బడ్జెట్‌ను విమర్శించే నైతిక హక్కు లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సదా రైతులు, నిరుపేదల సంక్షేమానికి పాటుపడుతోందన్నారు. కేంద్ర బడ్జెట్‌ను బొంబాయి మిఠాయిగా అభివర్ణించడాన్ని ఆయన తప్పు పట్టారు. ఇది సూపర్ క్యాండీ అని ఆయన అభివర్ణించారు. సంబరాల్లో భాగంగా కార్యకర్తలు మరోసారి మోడీ అంటూ నినదించారు. కార్యకర్తలు మిఠాయిలను పంచిపెట్టారు.



వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌పై రాళ్లు



న్యూఢిల్లీ : దేశంలో తయారైన అత్యంత వేగవంతమైన రైలుపై ఢిల్లీలోని కొందరు ఆకతాయిలు రాళ్లు రువ్వారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ పేరుతో పూర్తిగా భారత్‌లోనే తయారైన ఇంజన్ రహిత రైలు ట్రయల్ రన్‌ను ఇటీవల ఢిల్లీ – అహ్మదాబాద్ మార్గంలో నిర్వహించారు. ఈ రైలు దేశంలోనే తొలి సారి గంటకు 180 కిలో మీటర్ల వేగాన్ని అందుకొంది. ఈ క్రమంలో శనివారం రాత్రి 11.03 సమయంలో రైలు ఢిల్లీ సమీపంలోని సకూర్ బస్తీకి సమీపంలోకి రాగా కొందరు ఆకతాయిలు రాళ్లు రువ్వారు. దీనికి రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ రక్షణ కల్పించినా ఈ రాళ్ల దాడి జరగడం గమనార్హం. ఈ ఘటనలో ఎవరూ గాయపడలేదు. టి–18 కోచ్‌లో ఉన్న రైల్వే ఉద్యోగి ఒకరు రాళ్ల దాడి విషయాన్ని భద్రతా సిబ్బందికి వెల్లడించారు. ఇటువంటి దాడి జరగడం ఇది రెండోసారి. డిసెంబర్ 20న ట్రయల్ రన్ సందర్భంగా కూడా ఇటువంటి ఘటన చోటు చేసుకొంది. ఇంజన్ రహిత ఈ రైలును పూర్తిగా భారత్‌లోనే తయారు చేశారు. చెన్నైలోని ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ దీనికి రూపకర్త. దీనిని ఢిల్లీ– వారణాసి మార్గంలో నడపనున్నారు.

పాక్ సైనికాధికారులకు నాన్ బెయిలబుల్ వారెంట్

ముంబయి : 2008లో జరిగిన ముంబయి బాంబు పేలుళ్ల కేసులో పాకిస్తాన్ సైనిక అధికారులు ఇద్దరికి కోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ఇటీవల అభియోగపత్రం దాఖలు చేసిన ముంబయి సిటీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు పాక్ సైనికాధికారులు మేజర్ అబ్దుల్ రెహమాన్ పాషా, మేజర్ ఇక్బాల్ పేర్లను పేర్కొన్నారు. వారిలో మేజర్ పాషా పదవీ విరమణ చేయగా, మేజర్ ఇక్బాల్ పాకిస్తాన్ నిఘా విభాగం (ఐఎస్ఐ)లో పని చేస్తున్నట్లు భావిస్తున్నారు. ఇదే కేసులో అబు జిందాల్‌కు వ్యతిరేకంగా నమోదైన అభియోగాలపై విచారణ చేస్తున్న సెషన్స్ కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్వీ యార్లగడ్డ ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఉజ్వల్ నికమ్ దాఖలు చేసిన పిటిషన్‌ను స్వీకరించారు. ముంబయి బాంబు పేలుళ్లలో ఉగ్రవాదులతో పాటు దాయాది సైనిక ప్రమేయం ఉందన్న భారత్ వాదన లష్కరే తోయిబా ఉగ్రవాది డేవిడ్ కొలెమాన్ హెడ్లీ వాఙ్మూలం ద్వారా నిరూపితమైనట్లు చెప్పారు.

హంపీలో అల్లరి మూకల అలజడి

బళ్లారి : ప్రపంచ ప్రసిద్ధి గాంచిన హంపీలో అల్లరి మూకలు చేసిన అలజడి సోషియల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన హంపీలో అనేక పురాతనమైన స్మారకాలు ఉండడం, వీటిని నిత్యం వేలాది మంది దేశ, విదేశాల నుండి యాత్రికులు వచ్చి వీక్షిస్తుండడం తెలిసిందే. ఈ పురాతన స్మారకాలలోని విష్ణు దేవాలయ మంటపంలోని రాతి స్తంభాలను శుక్రవారం సాయంత్రం కొందరు అల్లరి మూకలు కింద పడేసారు. పొట్టకూటి కోసం ఇతర రాష్ట్రం నుండి ఇక్కడకు వచ్చిన వీరంతా హంపీలోని స్తంభాలను ఇలా పాడు చేయడం మంచిది కాదని సేవ్ హంపీ సంస్థ విమర్శించింది. ఈ విధంగా హంపీలో చేయడం సమంజసం కాదని ఉత్తర కర్నాటక స్పెషల్ పేరులో ట్రోల్ చేయడం జరిగింది. వైరల్‌గా మారిన ఈ వీడియోను ఆయూష్ సాహు పేరు మీద ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. విష్ణు దేవాలయం వద్ద భద్రతా సిబ్బంది లేరని. ప్రజల సంచారం కూడా అంతగా లేకపోవడంతో అల్లరి మూకలు ఈ పనులకు పాల్పడినట్లు తెలుస్తోందని హంపీ గైడ్లు తెలిపారు. యునెస్కో ద్వారా ప్రపంచంలోనే రెండో స్థానాన్ని పొందిన కొద్ది రోజుల్లో ఇలా జరగడంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తం అవుతోంది. కర్నాటకలోని బళ్లారి జిల్లా పరిధిలోని హొసపేటే సమీపంలోని హంపీకి చారిత్రక ప్రసిద్ధి గాంచిన పర్యాటక కేంద్రంగా పేరు ఉన్నది. విజయనగర సామ్రాజ్యానికి రాజధానిగా విరాజిల్లిన హంపీ ప్రపంచంలోనే అత్యధికంగా యాత్రికులు వీక్షిస్తున్న ప్రదేశంగా పేరొందింది.

జిల్లా ఎస్పీ వివరణ : సోషియల్ మీడియాలో స్తంభాలను ధ్వంసం చేసిన వార్తపై స్పందించిన జిల్లా ఎస్పీ అరుణ రంగరాజన్ మాట్లాడుతూ, సోషియల్ మీడియాలో గుర్తించిన నలుగురైదుగురిని త్వరలో పట్టుకొనేందుకు సిబ్బందిని నియమించామని తెలియజేశారు.

నాకు ఇచ్చిన పద్మశ్రీని తిరిగి ఇచ్చేస్తా



న్యూఢిల్లీ : ప్రముఖ మణిపురి సినీ నిర్మాత అరిబమ్ శ్యామ్ శర్మ సంచలన ప్రకటన చేశారు. పౌరసత్వ సవరణ బిల్లు స్థానికులకు, ఈశాన్య భారతదేశ ప్రజలకు ప్రతికూలమైనదని చెబుతూ, ఈ బిల్లును వ్యతిరేకిస్తూ తాను తన పద్మశ్రీ పురస్కారాన్ని తిరిగి ఇచ్చేస్తానని హెచ్చరించారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు చేసిన వారికి ఇచ్చే పురస్కారాల్లో పద్మశ్రీ 14వ స్థానంలో ఉంది. అత్యున్నత పౌర పురస్కారం భారత రత్న. 'పౌరసత్వ సవరణ బిల్లు, 2016 ఈశాన్య రాష్ట్రాలు, మణిపూర్ స్థానికుల ప్రయోజనాలకు వ్యతిరేకమైనది. మణిపూర్ ప్రజలు దీనిని వ్యతిరేకిస్తున్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం దీనిని ఆమోదించేందుకు నిర్ణయించుకున్నట్లు కనిపిస్తోంది' అని శర్మ అన్నారు. పద్మశ్రీ పొందడం చాలా గౌరవప్రదమని, భారతదేశంలో అత్యున్నత గుర్తింపుల్లో ఇది ఒకటి అని చెప్పారు. అందుకే తాను నిరసన వ్యక్తం చేయడానికి ఇదే సరైన విధానమని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. 'ఇషనౌ', 'ఇమాగి నింగతెమ్' వంటి సినిమాలు శర్మకు మంచి పేరు తెచ్చిపెట్టాయి. ఆయనకు 2006లో పద్మశ్రీ పురస్కారం లభించింది.

బట్టతల ఉన్నవారికి దువ్వెనలు అమ్మారు



పాట్నా : ప్రధాని నరేంద్ర మోడీపై రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) అగ్ర నేత తేజస్వి యాదవ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో జరిగిన జన ఆకాంక్ష మహా సభలో తేజస్వి మాట్లాడుతూ, నరేంద్ర మోడీ చాలా తెలివైన సేల్స్‌మ్యాన్ అని పేర్కొన్నారు. బట్టతల కలవారికి తన పరిపాలన కాలంలో జుత్తు మొలుస్తుందని హామీ ఇచ్చి, దువ్వెనలు అమ్మగల సత్తా మోడీకి ఉందన్నారు. 2014లో లోక్‌సభ ఎన్నికలు జరిగిన సమయంలో బట్టతల ఉన్నవారికి కూడా దువ్వెనలు అమ్మగలిగారన్నారు. 'దువ్వెనలు మాకెందుకు? అని బట్టతల ఉన్నవారు మోడీని అడిగితే, ఇప్పటికి వీటిని కొనండి, తరువాత మీ జుత్తు పెరిగేలా చేస్తానని మోడీ చెప్పారు' అని ఆయన అన్నారు. బీహార్ యువతకు మోడీ నిజ స్వరూపాన్ని తెలియజేయడానికి కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఈ సభకు రావడం సంతోషంగా ఉందని తేజస్వి చెప్పారు.

ప్రేమ పేరిట వంచన... ప్రియుడు నిరాకరించాడని

ఎస్. కోట ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తల్లీ కూతుళ్లు

విజయనగరం : ప్రేమ పేరిట బాలికను మోసం చేశాడు ఓ యువకుడు. తమకు న్యాయం చేయాలని బాలికతో పాటు తల్లి నాలుగు నెలలుగా గ్రామ పెద్దలు చుట్టూ తిరిగారు. నాలుగు రోజుల కిందట పోలీస్ స్టేషన్‌కూ వెళ్లారు. అయినా న్యాయం దక్కలేదు. ఇక న్యాయం జరగదని భావించిన తల్లీ కూతుళ్లు పోలీస్ స్టేషన్ ఎదుటే పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నం చేశారు. ఈ సంఘటన శనివారం లక్కవరపు కోటలో కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు, లక్కవరపు కోట మండలంలోని రేగ గ్రామానికి చెందిన బాలిక కళ్లేపల్లి గ్రామానికి చెందిన కోరాడ సాయి శంకర్ ఏడాదిగా ప్రేమించుకుంటున్నారు. కలసి తిరిగారు. విషయం కాస్త బాలిక తల్లిదండ్రులకు తెలియడంతో సాయి శంకర్‌ను నిలదీశారు. నాలుగు నెలల కిందట పెద్దల సమక్షంలో పెట్టారు. ఇరు కుటుంబాల పెద్దల ను పిలిచి పంచాయతీ పెట్టారు. ప్రేమికులకు నచ్చ జెప్పి పెళ్లి చేసుకోవాలని సాయి శంకర్‌కు చెప్పారు. దీనికి ప్రియుడు నిరాకరించాడు. తరువాత పలు సార్లు చర్చలు జరిపినా ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో నాలుగు రోజుల కిందట బాలిక తన తల్లిదండ్రులతో కలసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు వచ్చింది. జరిగిన విషయం చెప్పి న్యాయం చేయాలని పోలీసులను కోరింది. పోలీసులు సాయి శంకర్‌తో పాటు తల్లిదండ్రులను, గ్రామ పెద్దలను స్టేషన్‌కు రప్పించి చర్చించారు. అయినా సాయి శంకర్ నిరాకరించాడు.

కేసులు వద్దు : తనకు సాయి శంకర్‌తో పెళ్లి చేయాలని, కేసులు వద్దని బాలిక పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగింది. స్పందించిన పోలీసులు ఫిర్యాదు ఇస్తే కేసు నమోదు చేస్తామని చెప్పినా బాలిక ఫిర్యాదు చేసేందుకు నిరాకరించింది. దీంతో చేసేది లేక పోలీసులు మిన్నకుండి పోయారు. ఈ క్రమంలో శనివారం ఉదయం బాలిక తన తల్లితో పోలీస్ స్టేషన్‌కు వచ్చి మరో సారి పోలీసులకు విన్నవించింది. దీంతో ఎస్ఐ, ఏఎస్ఐ నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఇంతలోనే పోలీస్ స్టేషన్ వెలుపలికి వచ్చి ఇంటి నుంచి తెచ్చుకున్న పురుగుల మందును ఒక్కసారిగా తాగేశారు. దీనిని గమనించిన స్థానికులు పోలీసులకు విషయం చెప్పారు. తల్లీకూతుళ్లను ఆటోలో స్థానిక పీహెచ్‌సీకి తరలించారు. అక్కడ నుంచి ఎస్. కోట సీహెచ్‌సీకి తరలించారు. మెరుగైన వైద్యం కోసం విజయనగరం కేంద్ర ఆసుపత్రికి తరలించినట్టు చెప్పారు. తల్లీ కూతుళ్ల ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు.



మేనిఫెస్టో కోసం ప్రజల వద్దకు...



న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మేనిఫెస్టో తయారీ ప్రక్రియపై భారతీయ జనతా పార్టీ దృష్టి సారించింది. అందులో భాగంగా ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, సీనియర్ నేత కేంద్ర హోమ్ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆదివారం 'భారత్ కే మన్ కీ బాత్–మోడీ కే సాథ్' అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. మేనిఫెస్టోలో పొందుపరచవలసిన అంశాలను ప్రజల ద్వారా తెలుసుకునేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. నెల రోజుల పాటు సాగే ఈ ప్రక్రియలో దాదాపు పది కోట్ల మంది అభిప్రాయాలను సేకరించనున్నారు. దీని ద్వారా ప్రజాస్వామ్యం మరింత బలోపేతమవుతుందని అమిత్ షా అభిప్రాయపడ్డారు. 'ప్రజలు ఎలాంటి దేశాన్ని కోరుకుంటున్నారు. వారి ఆశలను చేరుకోవడానికి ఎలాంటి సూచనలు ఇస్తారు. ఇలాంటి అంశాల్లో ప్రజల మనోభావాలను తెలుసుకుంటాం' అని అమిత్ షా తెలిపారు. దీంతో సరికొత్త భారత్‌ను ఆవిష్కరించే అవకాశం లభిస్తుందన్నారు. ప్రజల వద్దకు చేరే క్రమంలో దాదాపు 300 వాహనాలు, 7700 బాక్సులతో 4000 అసెంబ్లీ నియోజకవర్గాలను చుట్టనున్నారు. అవసరమైతే అభిప్రాయ సేకరణలో సామాజిక మాధ్యమాలు, ఫోన్లను కూడా వినియోగించనున్నారు. దీనిపై రాజ్‌నాథ్ సింగ్ స్పందిస్తూ, దేశంలో ఇప్పటి వరకు మేనిఫెస్టో తయారీ కోసం ఇటువంటి కార్యక్రమం జరగలేదని చెప్పారు. ఇప్పటికే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని భారతీయ జనతా పార్టీ పలు కమిటీలను నియమించిన విషయం తెలిసిందే. 20 మంది సభ్యులు ఉన్న ఎన్నికల మేనిఫెస్టో కమిటీకి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహిస్తున్నారు.

ఐదేళ్లకు పైబడి ప్రభుత్వం కొనసాగితేనే అభివృద్ధి సాధ్యం

- 'భారత్ మన్ కీ బాత్..' పేరిట ఎన్నికల ప్రచారం
- పని చేసే వారి పైనే ప్రజలు నమ్మకం ఉంచుతారు
- ప్రజల ఆశలను దృష్టిలో పెట్టుకుని మేనిఫెస్టో ఉంటుంది

న్యూఢిల్లీ : ఐదు సంవత్సరాలకు పైబడి ప్రభుత్వం కొనసాగితేనే అభివృద్ధి సాధ్యమని భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా అన్నారు. ఢిల్లీలో బీజేపీ సంకల్ప్ పత్ర కార్యక్రమాన్ని ఆదివారం అమిత్ షా ప్రారంభించారు. 'భారత్ మన్ కీ బాత్... మోడీ కే సాథ్' పేరిట లోక్ సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. పని చేసే వారి పైనే ప్రజలు నమ్మకం ఉంచుతారు అనే నినాదంతో ఈ ప్రచారంలో తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ, తమ కార్యకర్తలకు సంబంధించి ఈ ఎన్నికలు ప్రజాస్వామ్య వేడుక అని అన్నారు. ప్రజలను కలిసేందుకు కార్యకర్తలకు లభించిన ఓ మంచి అవకాశం ఇది అని, మన ఆలోచనలను ప్రజలకు తెలియజెప్పాలని సూచించారు. దేశ ప్రజల ఆశలను దృష్టిలో పెట్టుకుని తమ పార్టీ మేనిఫెస్టో ఉంటుందని, మేనిఫెస్టో రూపొందించే నిమిత్తం ప్రతి రాష్ట్రంలో ప్రజల అభిప్రాయాలను సేకరిస్తామని వెల్లడించారు. ప్రజలు తమ సలహాలను ఓ పేపర్‌పై రాసి తెలియజేయాలని, ఇందు కోసం, ఏర్పాటు చేసే బాక్సుల్లో వాటిని వేయాలని సూచించారు. అలాగే, ఈ–మెయిల్, కాల్ సెంటర్ల ద్వారా కూడా ప్రజల సలహాలను సేకరిస్తామని అమిత్ షా తెలియజేశారు.



సమస్యలపై పోరాడే శక్తి నాకు ఉంది: అన్నా హజారే

- నిరాహార దీక్షలు నాకు కొత్త కాదు
- నాకేదెనా అయితే ప్రధానే సమాధానం చెప్పకోవాల్సి వస్తుంది
- 'జన ఆందోళన్ సత్యాగ్రహ' పేరుతో హజారే నిరాహార దీక్ష



అహ్మద్‌నగర్ : సమస్యలపై పోరాడే శక్తి తనకు ఉందని, ఉద్యమంలో భాగంగా తనకు ఏమైనా జరిగితే ప్రధాని నరేంద్ర మోడీయే ప్రజలకు సమాధానం చెప్పుకోవాల్సి ఉంటుందని అవినీతి వ్యతిరేక పోరాట యోధుడు అన్నా హజారే అన్నారు. లోక్‌పాల్ చట్టం అమలు జరిగేలా వెంటనే లోక్‌పాల్, లోకాయుక్తలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ హజారే జన ఆందోళన్ సత్యాగ్రహ్ పేరుతో జనవరి 30 నుంచి తన స్వగ్రామం మహారాష్ట్రలోని రాలెగావ్ సిద్ధిలో నిరాహార దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా 81 ఏళ్ల హజారే మీడియాతో మాట్లాడారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడేందుకు ఎంతో ఉపయుక్తమైన లోక్‌పాల్ బిల్లును అమలు లోకి తేవడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని హజారే ఆరోపించారు. రాష్ట్రంలో లోకాయుక్త యంత్రాంగాలను ఏర్పాటు చేయడంలోనూ విఫలమయ్యారని ఆరోపించారు. లోక్‌పాల్ అమలులోకి వస్తే ప్రధాని స్థాయి వ్యక్తులు కూడా విచారణ నుంచి తప్పించుకోలేరన్నారు. తగిన ఆధారాలు ఉంటే ఎలాంటి వారైనా చట్టం పరిధిలోకి వస్తారని, దీని వల్ల అవినీతి అంటే భయపడే పరిస్థితి వస్తుందని అన్నారు.

గవర్నర్ రాజీనామా చేయాలి : కాంగ్రెస్



భోపాల్ : మధ్య ప్రదేశ్ గవర్నర్ ఆనంది బెన్ పటేల్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. గవర్నర్ భారతీయ జనతా పార్టీ ఏజెంట్‌గా వ్యవహరిస్తున్నారని ఆరోపించింది. ఆనంది బెన్ శనివారం రేవా జిల్లాలోని గఢ్‌లో పర్యటించిన సందర్భంగా చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఈ డిమాండ్ చేసింది. మోడీని చూడాలని గ్రామస్థులకు ఆనంది బెన్ చెప్పినట్లు కాంగ్రెస్ ఆరోపించింది. మధ్య ప్రదేశ్ శాసన సభకు గత నవంబర్ 28న ఎన్నికలు జరిగాయి, డిసెంబర్ 11న ఫలితాలు వెలువడ్డాయి. ఈ ఎన్నికల్లో బీజేపీని ఓడించి కాంగ్రెస్ విజయం సాధించింది. ముఖ్యమంత్రి పదవి కోసం యువ నేత జ్యోతిరాదిత్య సింధియా, సీనియర్ నేత కమల్‌నాథ్ పోటీ పడ్డారు. సీనియారిటీకి కాంగ్రెస్ అధిష్ఠానం ప్రాధాన్యం ఇవ్వడంతో కమల్‌నాథ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

పిచ్ ఏదైనా భారత్ రెచ్చిపోతుంది : సచిన్



కోల్కతా : ఐసీసీ వన్డే ప్రపంచకప్లో టీమిండియా ఫేవరెట్ అనడంలో తనకు సందేహమేమీ లేదని దిగ్గజ క్రికెటర్ సచిన్ తెందుల్కర్ అన్నారు. కోహ్లీసేనకు ప్రపంచంలోని ఏ దేశంలోనైనా, ఏ పిచ్పై అయినా పోటీపడే సామర్థ్యం ఉందన్నారు. దక్షిణాఫ్రికా (5-1), ఆస్ట్రేలియా (2-1), న్యూజిలాండ్ (4-1)పై భారత్ ద్వైపాక్షిక వన్డే సిరీసులను కైవసం చేసుకున్న విషయాన్ని సచిన్ గుర్తుచేశారు. క్రీడల్లో మహిళలు దేశానికి పేరు తీసుకొస్తున్నారని కొనియాడారు. స్వప్న బర్మన్, ద్యుతి చంద్, హిమ దాస్ మహిళల సాధికారతకు నిలువుటద్దాలని సచిన్ పేర్కొన్నారు. టీమిండియాలో చక్కని సమతూకం ఉంది. ఈ జట్టు ప్రపంచంలోని ఏ దేశంలోనైనా ఎక్కడైనా పోటీ పడగలదు. ప్రదర్శనలు చూస్తుంటే భారత్ ఫేవరెట్ అనడంలో సందేహం లేదు. ఇంగ్లాండ్ గడ్డపై త్వరగా జోరందుకోవడం ముఖ్యం. ప్రపంచకప్లో ఇంగ్లాండ్ కఠిన పోటీదారు. న్యూజిలాండ్ సైతం అలాగే కనిపిస్తోంది. ప్రస్తుత సిరీస్లో కివీస్ ఇబ్బంది పడ్డా సరే ఆ జట్టు చాలా బాగుంది. ఎవరో ఒకరు నిలబడితే చాలు. స్టీవ్స్మిత్, డేవిడ్ వార్నర్ జట్టులోకి వస్తే ఆసీస్ బలపడుతుంది. కానీ వన్డేల్లో కొన్ని ఓవర్లలో మ్యాచ్లు మలుపు తిరుగుతాయి. అందుకే ఆ జట్టుకు 50 శాతం అవకాశమే ఉంది అని సచిన్ అన్నారు.

మళ్లీ మైదానంలోకి సానియా

ముహూర్తం ఖరారైనట్లు వార్తలు




న్యూఢిల్లీ : భారత టెన్నిస్ క్రీడాకారిణి సానియా మీర్జా తిరిగి టెన్నిస్ కోర్టులోకి అడుగు పెట్టనుంది. 2019 సంవత్సరం చివరినాటికి టెన్నిస్ పోటీల్లో పాల్గొనేలా ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నట్లు సానియా పేర్కొంది. సానియా మీర్జా ఓ బేబీకి జన్మనివ్వడంతో గత సంవత్సరం నుంచి విశ్రాంతి తీసుకుంటున్నారు. తమ కుమారుడితో ఎంతో సంతోషంగా ఉన్నట్లు 32 ఏళ్ల సానియా మీర్జా తెలిపింది. ఈ మధ్యకాలంలో కొడుకుతో దిగిన ఫోటోలను సోషల్ మీడియాలో పోస్టు చేసి ఆకట్టుకుంది. ఇకపై టెన్నిస్ ఆటకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టం చేసింది.

తమను తాము పరీక్షించుకోవాలనుకున్నాం : రోహిత్ శర్మ



వెల్లింగ్టన్ : న్యూజిలాండ్తో చివరి వన్డేలో సత్తా చూపిన ఆటగాళ్లను టీమిండియా తాత్కాలిక సారథి రోహిత్ శర్మ ప్రశంసించాడు. కఠిన పరిస్థితుల్లో తమను తాము పరీక్షించుకోవాలని భావించామని వెల్లడించాడు. నాలుగో వన్డేలో భారత్ 92 పరుగులకే కుప్పకూలి ఘోర పరాజయం పాలైన సంగతి తెలిసిందే. ఐదో మ్యాచ్లో 18 పరుగులకే నాలుగు వికెట్లు చేజార్చుకున్న జట్టును అంబటి రాయుడు (90), విజయ్ శంకర్ (45), హార్దిక్ పాండ్య (22 బంతుల్లో 45), కేదార్ జాదవ్ (35) ఆదుకున్నారు. నాలుగు వికెట్లు చేజార్చుకున్న తర్వాత ఎవరో ఒక్కరైనా రాణించాలని కోరుకున్నాం. రాయుడు, విజయ్ శంకర్ ఆ పని చేశారు. వారిద్దరి భాగస్వామ్యం మ్యాచ్ను మలుపు తిప్పింది. చివర్లో హార్దిక్, కేదార్ మెరుపులు మెరిపించారు. మేమెంతో పట్టుదల ప్రదర్శించాం. మ్యాచ్ జరుగుతున్న కొద్దీ వికెట్ ఫ్లాట్గా మారింది. ఒకానొక దశలో ఛేదన సులభమవుతుందని భావించాం. కానీ బౌలింగ్ విభాగం సమష్టిగా రాణించింది. కీలక సమయాల్లో బ్యాట్స్మెన్ను ఔట్ చేశారు. ఇంతకన్నా నేను వారి నుంచి ఇంకేం ఆశిస్తాను. మ్యాచ్ గెలవాలంటే జట్టు కూర్పు బాగుండాలి. ఏదేమైనప్పటికీ న్యూజిలాండ్ వచ్చి ఆతిథ్య జట్టును 4-1తో ఓడించడం గొప్ప గుర్తింపు అని రోహిత్ అన్నాడు.

ఒత్తిడి కారణంగానే ఓటములు : కేన్



వెల్లింగ్టన్ : ఛేదనలో ఒత్తిడి తమను చిత్తుచేసిందని న్యూజిలాండ్ సారథి కేన్ విలియమ్సన్ అన్నాడు. టీమిండియాతో ఐదో వన్డేలో ఓటమి తర్వాత మీడియాతో మాట్లాడాడు. కష్టమైన లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో తమ జట్టు నిరంతరం ఒత్తిడికి గురైందని పేర్కొన్నాడు. తొలుత బ్యాటింగ్కు దిగిన టీమిండియా 252 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో ఒడుదొడుకులకు గురైన కివీస్ విజయానికి 35 దూరంలో నిలిచిపోయింది. పిచ్ చాలా భిన్నంగా ఉంది. భారత్ గెలువునకు అవసరమైన స్కోరు చేసింది. నిజం చెప్పాలంటే కొన్ని ఎక్కువ పరుగులే చేసింది. ఛేదించడం కష్టమని తెలుసు. అనవసర సమయాల్లో వికెట్లు చేజార్చుకున్నాం. టీమిండియా మాత్రం అలా చేయలేదు. రాయుడు అద్భుతంగా ఆడి 90 పరుగులు చేశాడు. ఆ తర్వాత మాపై ఒత్తిడి పెంచారు. ఇది మాకో పాఠం. టామ్ లేథమ్, నేను మ్యాచ్ను ఛేదనను ముందుకు తీసుకుపోవాల్సింది. టీమిండియా మాకు పాఠం నేర్పింది. సిరీస్ విజయానికి వారు అర్హులు. సిరీస్లో ఒత్తిడికి తలొగ్గకుండా ముందుకు పోవాలనుకున్న ప్రతిసారీ భారత్ మరింత ఒత్తిడి పెంచింది అని కేన్ విలియమ్సన్ అన్నాడు.

పాండ్యా... బంతి కరణ్లా కనిపించిందా?

వెల్లింగ్టన్ : న్యూజిలాండ్తో జరిగిన చివరి వన్డేలో టీమిండియా ఆల్రౌండర్ హార్దిక్ పాండ్యా తన విశ్వరూపాన్ని ప్రదర్శించాడు. ముఖ్యంగా కివీస్ బౌలర్ టాడ్ అస్లే వేసిన 47 ఓవర్లో హ్యాట్రిక్ సిక్స్లతో రెచ్చిపోయాడు. క్రీజులో ఉన్నంత సేపు వచ్చిన బంతిని వచ్చినట్లు బౌండరీకి తరలిస్తూ రన్రేట్ను పరుగెత్తించాడు. మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలతో ఆటకు దూరమైన ఈ ఆల్రౌండర్.. ఆడుతున్నంత సేపు ఆ కసిని బంతి మీద చూపించినట్లు కనిపించింది. తన సత్తా ఏంటో నిరూపించి జట్టుకు తన అవసరం ఏంటో గుర్తు చేశాడు. కేవలం 22 బంతుల్లో 2 ఫోర్లు 5 భారీ సిక్సర్లతో 45 పరుగులు చేసి భారత్ స్కోర్ 250 పరుగులు దాటడంలో ముఖ్య భూమిక పోషించాడు. అయితే ఈ ఇన్నింగ్స్పై క్రికెట్ అభిమానులు సోషల్ మీడియా వేదికగా ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. పాండ్యా తన పవరేంటో చూపించాడని, తన కసిని బంతిపై చూపించాడని కామెంట్ చేస్తున్నారు. మరికొందరైతే.. హే పాండ్యా.. ఆ బంతిని కరణ్ జోహార్ అనుకున్నావా ఏందీ? అంత కసిగా బాదావ్ బ్రో అంటూ సెటైర్లు వేస్తున్నారు. బాలీవుడ్ దర్శకుడైన కరణ్ జోహార్ కాఫీ విత్ కరణ్షో లో పాండ్యా, రాహుల్లు ఒళ్లు మరిచి మాట్లాడి నిషేధానికి గురైన విషయం తెలిసిందే. అయితే ఈ వివాదానికి మూల కారణం కరణ్ జోహారేనని ఈ యువ క్రికెటర్ల అభిమానులు దుమ్మెత్తిపోస్తున్నారు. తన పిచ్చి ప్రశ్నల వల్లనే పాండ్యా, రాహుల్లు నోరుజారారని వారికి మద్దతు తెలుపుతున్నారు.


కివీస్తో ఆఖరు వన్డేలోనూ...

భారత్ ఘన విజయం

- రెచ్చిపోయిన రోహిత్ సేన
- కివీస్ గడ్డపై భారత్ నవశకం
- 4-1తో వన్డే సీరీస్ కైవసం
- పాండ్యా ఆల్రౌండ్ షో
- బంతితో చెలరేగిన చహల్, షమీ
- బ్యాటింగ్లో మెరిసిన రాయుడు, శంకర్



ఐదు వన్డేలు, మూడు టీ20ల సిరీస్ కోసం న్యూజిలాండ్లో పర్యటిస్తున్న భారత క్రికెట్ జట్టు ఆదివారంతో ముగిసిన వన్డే సిరీస్లో రికార్డు సృష్టించింది. వెల్లింగ్టన్లోని వెస్ట్ప్యాక్ స్టేడియంలో ఆదివారం జరిగిన చివరిదైన ఐదో వన్డే మ్యాచ్లో 35 పరుగుల తేడాతో విజయం సాధించిన భారత్ కివీస్ గడ్డపై సరికొత్త రికార్డును తన ఖాతాలో వేసుకుంది. ఈ గెలుపుతో ఐదు మ్యాచ్ల వన్డే సిరీస్ను 4-1తో భారత్ సొంతం చేసుకుంది. కివీస్ గడ్డపై భారత్ ఓ సిరీస్లో నాలుగు మ్యాచ్లు గెలవడం ఇదే తొలిసారి. 2009లో జరిగిన ఐదు మ్యాచ్ల సిరీస్లో టీమిండియా మూడు మ్యాచ్ల్లో విజయం సాధించింది. ఇప్పటి వరకు భారత్కు అదే అత్యుత్తమ రికార్డు. ఇప్పుడా రికార్డును మళ్లీ తానే బ్రేక్ చేసింది. సొంతగడ్డపై ఓ ద్వైపాక్షిక సిరీస్ ఓడిపోవడం న్యూజిలాండ్కు ఇది నాలుగోసారి. 1999-2000లో ఆస్ట్రేలియా చేతిలో 1-4 తేడాతో పరాజయం పాలవ్వగా... 2000-01లో శ్రీలంక చేతిలో 1-4 తేడాతో ఓటమి పాలైంది. ఆ తర్వాత మళ్లీ ఆస్ట్రేలియా చేతిలోనే 2004-05లో 0-5 తేడాతో ఘోరంగా ఓటమిచెందింది. అదే తరహాలో ఇప్పుడు భారత్ చేతిలో 1-4తో పరాజయం పాలైంది.



వెల్లింగ్టన్ : న్యూజిలాండ్ సిరీస్ను 4-1తో ముగించింది టీమిండియా. వరుసగా మూడు వన్డేలు గెలిచిన భారత్ నాలుగో వన్డేలో ఘోర పరాజయం పాలైంది. ఇక చివరి పోరులోనూ దాదావు అదే పరిస్థితి. తొలుత బ్యాటింగ్ చేస్తూ 18/4తో నిలిచింది. చూస్తుంటే 50 పరుగుల్లోపే కథ ముగిసేలా కనిపించింది. ఈ క్రమంలో అంబటి రాయుడు, విజయ్ శంకర్ చిరస్మరణీయ పోరాటం చేశారు. చివర్లో హార్దిక్ పాండ్య సిక్సర్ల వర్షంతో టీమిండియా కాపాడుకోగల లక్ష్యాన్ని ప్రత్యర్థి ముందు ఉంచింది. ఛేదనలో వికెట్లు పడుతున్నా కివీస్ గెలిచేలాగే కనిపించింది. ఆఖర్లో బ్యాట్స్మెన్ మెరుపులు మెరిపించడంతో ఉత్కంఠ రేగింది. చాహల్ (3), షమి (2), పాండ్య (2) మెరవడంతో టీమిండియా సిరీస్ను ఘనంగా ముగించింది.

అంబటి విజయం

తొలుత బ్యాటింగ్కు దిగిన టీమిండియాకు శుభారంభం దక్కలేదు. మ్యాట్ హెన్రీ, ట్రెంట్ బౌల్ట్ బౌలింగ్ ధాటికి రోహిత్ (2), ధావన్ (6), శుభ్మన్ గిల్ (7), ధోనీ (1) 10 ఓవర్లలోపే 18 పరుగులకు పెవిలియన్ చేరారు. మ్యాచ్పై దాదావు ఆశలు పోయాయి. అలాంటి సమయంలో అంబటి రాయుడు (90; 113 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సులు), విజయ్ శంకర్ (45; 64 బంతుల్లో 5 ఫోర్లు) స్థిరంగా ఆడారు. చక్కని బంతుల్ని గౌరవించారు. ఒకటీ రెండు పరుగులు తీస్తూ క్రీజులో నిలదొక్కుకున్నారు. మరో వికెట్ పడకుండా అడ్డుకున్నారు. విజయ్ శంకర్ సీనియర్ తరహాలో దృఢచిత్తం చూపించాడు. వీరిద్దరూ ఐదో వికెట్కు 98 పరుగుల భాగస్వామ్యం అందించారు. అర్ధశతకానికి చేరువైన శంకర్.. రాయుడి సమన్వయ లోపంతో జట్టు స్కోరు 116 వద్ద రనౌట్ అయ్యాడు. ఆ తర్వాత వచ్చిన కేదార్ జాదవ్ (34; 45 బంతుల్లో 3 ఫోర్లు)తో కలిసి అంబటి రాయుడు ఆరో వికెట్కు 74 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. శతకానికి చేరువైన అతడిని హెన్రీ ఔట్ చేశాడు. 13 పరుగుల వ్యవధిలో జాదవ్ వెనుదిరిగాడు. అప్పటికి స్కోరు 203. ఈ క్రమంలో యువ ఆల్రౌండర్ హార్దిక్ పాండ్య (45; 22 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్సులు) జూలు విదిల్చిన సింహంలా రెచ్చిపోయాడు. హ్యాట్రిక్ సిక్సులు బాదేశాడు. 250 స్కోరుకు బాటలు వేశాడు. రెచ్చిపోయి ఆడుతున్న అతడిని నీషమ్ ఔట్ చేశాడు. రోహిత్ సేన 252తో నిలిచింది.

బౌలర్ల సమష్టి దెబ్బ)

ఛేదనలో కివీస్ ఎప్పటిలాగానే తడబడింది. 18 పరుగుల వద్దే ఓపెనర్ హెన్రీ నికోల్స్ (8) షమి బౌలింగ్ ఔటయ్యాడు. మరో ఓపెనర్ కొలిన్ మన్రో (24; 19 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్)ను సైతం అతడే పెవిలియన్ పంపించాడు. ఈ క్రమంలో సారథి కేన్ విలియమ్సన్ (39; 73 బంతుల్లో 3 ఫోర్లు), టామ్ లేథమ్ (37; 73 బంతుల్లో 3 ఫోర్లు) నాలుగో వికెట్కు 67 పరుగులు జోడించారు. క్రీజులో పాతుకు పోతున్న విలియమ్సన్ను జాదవ్ కీలక సమయంలో ఔట్ చేశాడు. రాస్ టేలర్ (1) విఫలమయ్యాడు. దీంతో ఆ జట్టు 135/6తో నిలిచింది. ఈ క్రమంలో జేమ్స్ నీషమ్ (44; 32 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సులు) రాణించాడు. తన బ్యాటింగ్తో భయపెట్టాడు. క్రీజు బయట నిలబడిని అతడిని ధోనీ సమయోచితంగా రనౌట్ చేయడంతో కివీస్ పని ముగిసింది. చివర్లో మిచెల్ శాంట్నర్ (22; 37 బంతుల్లో), మ్యాట్ హెన్రీ (17; 9 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్సులు) కాస్త మెరిసినా చాహల్ వారిని అడ్డుకున్నాడు. దీంతో కివీస్ కథ 217 వద్దే ముగిసింది. టీమిండియా 35 పరుగుల తేడాతో విజయం సాధించింది. షమికి మ్యాన్ ఆఫ్ ది సిరీస్ దక్కింది.

రాయుడు-శంకర్ జోడీ అదుర్స్..

టాప్ ఆర్డర్ కుప్పకూలడంతో భారం అంతా మిడిలార్డర్ పై పడింది. బ్యాటింగ్కు దిగిన మొదట్లో నిదానం ఆడిన రాయుడు తర్వాత దూకుడు పెంచాడు. దాదావు 20 బంతుల వరకు రాయుడు కేవలం ఒక్క పరుగే చేశాడు. 20 ఓవర్లో బౌండరీ బాదడంతో రాయుడు దూకుడు మొదలైంది. ఇదే జోరులో అర్ధ శతకం బాది, శతకం వైపు పరుగులు చేశాడు. అయితే 32వ ఓవర్లో మన్రో శంకర్-రాయుడు జోడీని మన్రో విడదీశాడు. అర్ధ శతకానికి చేరువగా వచ్చిన విజయ్ శంకర్(45).. అనూహ్య రీతిలో రనౌట్ అయ్యాడు.దీంతో 98 పరుగుల వీరిద్దరి భాగస్వామ్యానికి తెరపడింది.



మిడిలార్డర్ భళా

విజయ్ పెవిలియన్ చేరడంతో జాదవ్ బరిలోకి దిగాడు. జాదవ్-రాయుడు జోడీ కలిసి ఆరో వికెట్కు 74 పరుగుల భాగస్వామ్యాన్ని అందించింది. అయితే ఈలోపు శతకానికి చేరువైన రాయుడు(90)ను మాట్ హెన్రీ పెవిలియన్ చేర్చాడు. తర్వాత స్వల్ప ఓవర్ల వ్యవధిలోనే జాదవ్(34) ఔటయ్యాడు. అప్పటికే క్రీజులో ఉన్న పాండ్య సిక్సుల మోత మోగించాడు. బ్యాటింగ్కు దిగిన కాసేపటికే 45 పరుగులు చేసి అర్ధశతకానికి చేరువగా వచ్చాడు. దీంతో టీమిండియా స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. అయితే 49 ఓవర్లో పాండ్య భారీ షాట్కు ప్రయత్నించి బౌల్ట్కు చిక్కాడు. దీంతో టీమిండియా స్కోరుకు బ్రేక్ పడింది. అనంతరం భువనేశ్వర్(6)ను బౌల్ట్ ఔట్ చేయగా, షమీ(1) రనౌట్ అయ్యాడు. దీంతో టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో ఒక బంతి మిగిలి ఉండగానే 252 పరుగులు చేసి ఆలౌట్ అయింది. టీమిండియా మిడిలార్డర్ బేషుగ్గా ఉందన్న టీమిండియా బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగార్ మాటను రోహిత్ సేన నిలబెట్టుకుంది.

స్కోరు వివరాలు - భారత్ : రోహిత్శర్మ బి మాట్ హెన్రీ 2, శిఖర్ ధావన్ సి మాట్ హెన్రీ బి బౌల్ట్ 6, శుభమన్ గిల్ సి సాంటనర్ బి హెన్రీ 7, అంబటి రాయుడు సి మున్రో బి హెన్రీ 90, మహేంద్రసింగ్ ధోనీ బి బౌల్ట్ 1, విజయ్ శంకర్ రనౌట్ (నీషమ్/మున్రో) 45, కేదార్ జాదవ్ బి హెన్రీ 34, హార్దిక్ పాండ్యా సి బౌల్ట్ బి నీశమ్ 45, భువనేశ్వర్ కుమార్ సి రాస్ టేలర్ బి బౌల్ట్ 6, శమీ రనౌట్ (బౌల్ట్) 1, యజ్వేంద్ర ఛాహల్ నాటౌట్ 0. ***అదనం-15. మొత్తం : (49.5 ఓవర్లలో ఆలౌట్) 252.***
బౌలింగ్ : హెన్రీ 10-1-35-4, ట్రెంట్ బౌల్ట్ 9.5-2-39-3, జేమ్స్ నీశమ్ 5-0-33-1, గ్రాండోమీ 7-0-33-0, కొలిన్ మున్రో 10-0-47-0, మిచ్చెల్ శాంటర్ 3-0-18-0, టోడ్ అస్టలే 5-0-35-0.
న్యూజిలాండ్ : కొలిన్ మున్రో బి శమీ 24, హెన్రీ నిఖోల్స్ సి కేదార్ జాదవ్ బి శమీ 8, కానే విలియమ్సన్ సి ధావన్ బి కేదార్ జాదవ్ 39, రాస్ టేలర్ ఎల్బీడబ్ల్యు బి హార్దిక్ పాండ్యా 1, టామ్ లాథమ్ ఎల్బీడబ్ల్యు బి ఛాహల్ 37, జేమ్స్ నీశమ్ రనౌట్ (ధోనీ) 44, కొలిన్ డే గ్రాండోమ్ ఎల్బీడబ్ల్యు బి చాహల్ 11, మిచ్చెల్ శాంటనర్ సి శమీ బి హార్దిక్ పాండ్యా 22, అస్టలే ఎల్బీడబ్ల్యు బి చాహల్ 10, మాట్ హెన్రీ నాటౌట్ 17, ట్రెంట్ బౌల్ట్ సి శమీ బి భువనేశ్వర్ కుమార్ 1. ***అదనం - 3. మొత్తం : (44.1 ఓవర్లలో ఆలౌట్) 217.***
బౌలింగ్ : భువనేశ్వర్కుమార్ 7.1-0-38-1, మహ్మద్ శమీ 8-0-35-2, హార్దిక్ పాండ్యా 8-1-50-2, విజయ్ శంకర్ 4-0-19-0, యజువేందర్ చాహల్ 10-0-41-3, కేదార్ జాదవ్ 7-0-34-1.

బ్యాట్స్మెన్ వైఫల్యానికి కారణాలవే..



వెల్లింగ్టన్ : వరుస మూడు వన్డేల్లో ఘన విజయం సాధించి న్యూజిలాండ్ గడ్డపై చరిత్ర సృష్టించిన టీమిండియా.. అనూహ్యంగా నాలుగో వన్డేలో ఘోరపరాభావాన్ని చవిచూసింది. బ్యాట్స్మెన్ ఘోర వైఫల్యంతో 92 పరుగులకే కుప్పకూలి దారుణ పరాభావాన్ని మూటగట్టుకున్న విషయం తెలిసిందే. ఇక చివరి వన్డేలో సైతం టాప్-4 బ్యాట్స్మెన్ దారుణంగా విఫలమయ్యారు. ఈ దశలో భారత్కు మరో ఓటమి తప్పదా? అని అందరూ భావించారు. కానీ అంబటి రాయుడు, విజయ్ శంకర్ల అద్భుత భాగస్వామ్యం, చివర్లో పాండ్యా మెరుపులు.. జాదవ్ బాధ్యతాయుత ఇన్నింగ్స్తో ఆతిథ్య జట్టుకు గౌరవప్రదమైన లక్ష్యాన్ని నిర్దేశించింది. అయితే బ్యాట్స్మెన్ దారుణ వైఫల్యానికి కారణం స్వింగ్ను ఎదుర్కోకపోవడమేనని భారత మాజీ పేసర్, స్వింగ్ స్పెషలిస్ట్ ప్రవీణ్ కుమార్ అభిప్రాయపడ్డారు. ఉపఖండ ఫ్లాట్ పిచ్లపై ఆడిన భారత ఆటగాళ్లకు స్వింగ్ పిచ్లపై ఆడటం కష్టంగా మారిందని చెప్పుకొచ్చాడు. ఇండియా టుడే చానెల్తో మాట్లాడుతూ.. బ్యాట్స్మెన్ వైఫల్యానికి ప్రధాన కారణం.. మన ఆటగాళ్లు ఎక్కువగా రెగ్యూలర్ ఫ్లాట్ పిచ్లపై ఆడటం. దీంతో బ్యాట్స్మెన్ బంతి స్వింగ్ అయినప్పుడు అంతేవేగంతో వారి ఫుట్వర్క్ను మార్చుకోలేకపోతున్నారు. ఇంగ్లండ్, న్యూజిలాండ్ల్లో మన బ్యాట్స్మెన్ స్వింగ్ ఎదుర్కోకపోవడానికి ఇదే ప్రధాన కారణమని నేను ఫీలవుతున్నాను. స్వింగ్తో బ్యాట్స్మెన్ భయాందోళనకు గురవుతున్నారు అని చెప్పుకొచ్చాడు. ఇక న్యూజిలాండ్ పేస్ ద్వయం ట్రెంట్ బౌల్ట్, హెన్రీలు భారత బ్యాట్స్మెన్ను స్వింగ్తో ఇబ్బంది పెట్టిన సంగతి తెలిసిందే. నాలుగో వన్డేలో ట్రెంట్ బౌల్ట్ ఏకంగా 5 వికెట్లతో చెలరేగగా... చివరి వన్డేలో హెన్రీ 4 వికెట్లతో ఆధిపత్యాన్ని ప్రదర్శించాడు. వీరి స్వింగ్ దాటికి పటిష్టమైన భారత బ్యాటింగ్ ఆర్డర్ కుదేలైంది. ప్రపంచకప్ ముందు బ్యాటింగ్లోని లొసుగులు తేటతెల్లమయ్యాయి. స్వింగ్ పిచ్లపై కసరత్తు చేయాలన్న విషయం తెలిసొచ్చింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·